18-7Pg1exHMNWJQE.qxd:18-7Pg1exHMNWJQE.qxd 01/01/01 7:41 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
: fb.com/vaartha
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
18-7-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 169 పేజీలు: 12 వెల: 6.50

యేడాదికి రెండుసార్లు సిబిఎస్‌ఇ పరీక్షలు

పూరీలో నేడు తెరచుకోనున్న రహస్యగది 9లో

## మహిళలకు త్వరలోనే 'ఉచిత బస్సు'

### -మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**విజయవాడ,జులై17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు త్వరలోనే ఉచిత బస్సు ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు.ప్రభుత్వ సూపర్ సిక్స్‌లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తుందన్నారు.మంత్రి మీడియాతో మాట్లాడుతూ 'ఉచిత బస్సు ప్రయాణంపై ప్రభుత్వం ఏర్పాటుచేసిన అధ్యయన కమిటీ కొన్ని సిఫార్సులు చేసింది. వాటి ఆధారంగా త్వరలోనే ఉచిత ప్రయాణాన్ని అందుబాటులోకి తెస్తాం.

తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల కంటే మెరుగైన విధానంతో ఉచిత బస్సు ప్రయాణాన్ని అమల్లోకి తెస్తాం' అని స్పష్టం చేశారు. ఈ పథకాన్ని అమలు చేసే అంశానికి సంబంధించిన విధి,విధానాలను,తేదిని త్వరలోనే వెల్లడిస్తామన్నారు. విపక్షాలు ఉచిత బస్సు విషయంలో చేస్తున్న విమర్శలన్ని ఓర్వలేక చేస్తున్నవని వ్యాఖ్యానించారు. అన్న క్యాంటీన్లు వచ్చే నెలలో ప్రారంభిస్తామన్నారు.ఇందుకు సంబంధించి ఇప్పటికే అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. దగ్గరదగ్గర 250 క్యాంటీన్లు ప్రారంభించాలన్నది లక్ష్యమన్నారు.

పేదవాడి కడుపు నింపే అన్నక్యాంటీన్లల్లో 100ను ఆగస్టు 15న ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రజలకు సంబంధించిన అన్ని అంశాలను ప్రభుత్వం అధ్యయనం చేసి పరిష్కరిస్తాం దన్నారు. అధికారంలోకి వస్తునే సామాజిక పెన్షన్లను రూ.4000లకు పెంచడంతో పాటుగా, ఏప్రిల్ నుంచి అమలు చేసామన్నారు.బకాయిలతో కలిపి ఈ నెల 1వ తేదిన రూ.7000లు పెన్షన్‌దారులకు చెల్లించామన్నారు.

# కేంద్రం సాయంతో ముమ్ముందుకు

- ఢిల్లీలోని కొత్త నివాసంలో ఎంపీలు, కేంద్ర మంత్రులతో సిఎం చంద్రబాబు భేటీ
- విడుదల చేసిన 4 శ్వేతపత్రాల గురించి అమిత్‌షాతో మాట్లాడినట్లు చెప్పిన సిఎం
- కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధులు పెంచాలని అడిగా..
- కొత్త జాతీయ రహదారులు, రైలు మార్గాలు మంజూరు చేయాలని కోరా: ముఖ్యమంత్రి



బుధవారం ఢిల్లీలోని కొత్త నివాసంలో కేంద్రమంత్రులు, అధికారులతో సిఎం చంద్రబాబు

**విజయవాడ, జులై17,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రం సహకారంతో రాష్ట్రప్రభుత్వాన్ని ప్రగతిపథంలో నడిపిస్తామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఢిల్లీలోని 1- జన్‌పథ్‌లోని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అధికార నివాసంలో బుధవారం చంద్రబాబు పూజలు చేసారు. ఇప్పటి వరకు ఢిల్లీ వచ్చినప్పుడు 50-అశోకారోడ్డులో బస చేసిన ఆయన ఇకపై 1-జన్‌పథ్‌లోకి మారింది. అనంతరం ఆయన ఢిల్లీ నుంచి బయలుదేరి రాష్ట్రానికి చేరుకున్నారు.నిన్న సాయంత్రం ఢిల్లీ చేరుకున్న సిఎం చంద్రబాబు రాత్రే కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలుసుకున్నారు. ఈ ఉదయం ఆయన తన కొత్త కార్యాలయంలో ప్రవేశించిన తరువాత టిడిపి పార్లమెంటు సభ్యులు,కేంద్రమంత్రులతో కొద్దిసేపు పలు అంశాలపై మాట్లాడారు. మనపై నమ్మకం పెట్టుకున్న రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను తీరుస్తామన్నారు.వారితో కేంద్రమంత్రి అమిత్‌షాతో చర్చించిన అంశాలను వివరించారు.ఈ నెలాఖరులో కేంద్ర ఆర్థిక బడ్జెట్ పార్లమెంటులో ప్రవేశపెట్టనుండగా తాను మన రాష్ట్రానికి అవసరమైన నిధుల గురించి అమిత్‌షాకు వివరించినట్లు తెలిపారు.'గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ దెబ్బతిన్న వైనంపై సవివరంగా తెలిపానన్నారు.

రాష్ట్రంలో తలెత్తిన విధ్వంసక పరిస్థితుల గురించి తెలియజేయడానికి హోం మంత్రి అమిత్‌షాను కలిశాను. ఇప్పటి వరకు విడుదల చేసిన నాలుగు శ్వేతపత్రాల్లోని అంశాల గురించి చర్చించాం. 2019-24 మధ్య కాలంలో విపరీతంగా పెరిగిపోయిన అప్పుల భారం, దానివల్ల రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులు చేయి దాటిపోయిన విషయాన్ని వివరించా. గత ప్రభుత్వ చేతగానితనం, దుష్పరిపాలన, విపరీతమైన అవినీతి కారణంగా రాష్ట్రానికి సరిదిద్దలేనంత నష్టం జరిగింది. ఎన్డీయే కూటమికి రాష్ట్ర ప్రజలు కట్టబెట్టిన విజయాన్ని గౌరవిస్తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందిస్తాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను తిరిగి పట్టాలెక్కిస్తాం. కలిసి కట్టుగా రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను >>2

# ఇది ప్రజల పాలన



బుధవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి సవిత

### పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజా దర్బార్‌లో పాల్గొన్న మంత్రి సవిత

### అర్జీలు పరిశీలించి తక్షణమే అధికారులకు ఆదేశాలు

### ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం: మంత్రి

**అమరావతి, జులై 17, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు, సిఎం చంద్రబాబునాయుడు ఆదేశానుసారం పార్టీ కేంద్ర కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర మంత్రులు అందుబాటులో ఉంటున్నారు. అందులో భాగంగా బుధవారం బిసి సంక్షేమం, జౌళి, వస్త్ర పరిశ్రమల శాఖ మంత్రి సంజీవరెడ్డి సవిత ప్రజాదర్బార్‌ను ఇక్కడి పార్టీ కేంద్ర కార్యాలయంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున అర్జీదారులు పోటెత్తి తమ సమస్యలను మంత్రి సవిత వద్ద విన్నవించారు. వారినుంచి మంత్రి స్వయంగా అర్జీలను స్వీకరించి, వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్‌చేసి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం మంత్రి సవిత మీడియాతో మాట్లాడారు. రాష్ట్రం బాగుండాలన్నదే సిఎం చంద్రబాబు ఆకాంక్ష అని అన్నారు. 'కూటమి' ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే సంపద సృష్టించి రాష్ట్రాన్ని ఒక గాడిలో పెట్టగలరని ప్రజలు నమ్మి అఖండ విజయాన్ని అందించారని అన్నారు. ఇది ప్రజల పాలన అని, మా నాయకుడు మాకు సూచించింది ఒక్కటే .. కక్ష సాధింపువద్దు, ప్రజల వద్దకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని, ఒక్కొక్కటిగా వాటిని పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలన్నారని చెప్పారని తెలిపారు. అందులో భాగంగా నేడు పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజాదర్బార్‌ను నిర్వహించామని మంత్రి తెలిపారు. వచ్చిన ఫిర్యాదుల్లో అధికంగా వైఎస్సార్సీ నేతల భూకబ్జాలు, గంజాయి, అమ్మాయిల మిస్సింగ్‌తోపాటు అనేకం ఉన్నాయని తెలిపారు. తన పరిధిలో ఉన్నవి తాను వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్‌చేసి పరిష్కరించానని తెలిపారు. లీగల్ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని మంత్రి వెల్లడించారు. రాజు బాగుంటే రాజ్యం బాగుంటుందని, రాజే బాగాలేకుంటే రాజ్యం ఎలా బాగుంటుందని అన్నారు.

గత ఐదేళ్లు జగన్‌రెడ్డి ఏం చేశారో, ఆయన 150 మంది ఎమ్మెల్యేలు అదే చేశారని అన్నారు. నేడు రాజుబాగున్నాడు.. ఆయన దశ,దిశ మాకు నిర్దేశిస్తున్నారని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం మేం ముందుకెళ్తున్నామని, 'కూటమి' నేతలు చెప్పిన విధంగానే, ఎన్నికల్లో >>2



## మూడు చోట్ల కొత్త ఎయిర్‌పోర్టులు

### - రాష్ట్ర బిజెపి చీఫ్ పురందేశ్వరి

**విజయవాడ,జూలై17,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలోను,రాష్ట్రంలో ఎన్డీఏ అధికారంలో ఉండటంతో ఎపిలో అభివృద్ధి కార్యక్రమాలు ఊపందుకున్నాయని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు, లోక్‌సభ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. ఈ మేరకు ఆమె ఎక్స్ (ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. చిత్తూరు జిల్లా కుప్పం, శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా దగదర్తి, శ్రీకాకుళం జిల్లా మూలపేటలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు చేయగలుగుతున్నామన్నారు. అభివృద్ధి, కనెక్టివిటీ పెంపుతో పాటు ఆర్థిక పురోగతికికూడా ప్రోత్సాహం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో భోగాపురం విమానాశ్రయ పనుల్లో వేగం పెరిగింది. ఎన్నికల ప్రణాళికలో కూటమి పొందుపరిచిన ప్రతి >>2

## జాగ్రత్త.. లాగౌట్ చేయండి

# నేను చేస్తున్నా..

### సైబర్ భద్రతకు ఇది ముఖ్యమని సూచించిన ప్రధాని మోడీ

### డీప్‌ఫేక్, ఎఐల విషయంలో మరిన్ని జాగ్రత్తలు అవసరమన్న పిఎం



**న్యూఢిల్లీ, జులై 17:** దేశవ్యాప్తంగా రోజురోజుకి సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి. ఈ తరహా నేరాలపై ఎంత అవగాహన కల్పించాలని ప్రయత్నించినా.. మారుమూల గ్రామాల్లో చాలా మంది ఇప్పటికీ మోసపోతున్నారు. ఒటిపి చెప్పడం, లింకులు క్లిక్ చేస్తూ లక్షలు పోగోట్టుకున్న ఎంతోమంది బాధితులు ఉన్నారు. ఈ నేపథ్యంలో దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ కీలక సూచనలు చేశారు. ఎలక్ట్రానిక్ పరికరాలపై పని పూర్తయిన వెంటనే సిస్టమ్స్ లాగౌట్ చేయాలని చెప్పారు. రోజూ పని పూర్తయిన వెంటనే మీ సిస్టమ్స్ లాగౌట్ చేస్తారా, నేను చేస్తాను. సైబర్ భద్రత విషయంలో ఇది చాలా ముఖ్యం. రోజు చివర్లో అన్ని సిస్టమ్స్ లాగౌట్ అయ్యాయా, లేదా అని చూసుకొని పనిని ప్రతి ఆఫీసులో ఒక వ్యక్తికి బాధ్యత అప్పగించాలి. ఇంటికి వెళ్లేటప్పుడు నా ఎలక్ట్రానిక్ పరికరాలను నేను లాగౌట్ చేస్తాను. వాటిని తెరిచి ఉంచితే సైబర్ దాడుల ప్రమాదం పెరిగిపోతుంద్ని అని మోడీ హెచ్చరించారు. సీనియర్ బ్యూరోక్రాట్లతో జరిగిన సమావేశంలో ప్రధాని ఈ హెచ్చరికలు చేశరు. ఈ మార్చిలో ప్రధాని మోడీతో మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్ 'చాయ్ పే చర్చ'లో పాల్గొన్న సంగతి తెలిసిందే. ఆ సందర్భంగా తాను బిల్‌గేట్స్‌తో >>2



నిండుకుండలా తుంగభద్ర జలాశయం

## తుంగభద్రకు పోటెత్తిన వరద 2లో

## జాతీయ ఆరోగ్య మిషన్ కింద రాష్ట్రానికి

# వెయ్యికోట్లు ఇవ్వండి

- కేంద్రాన్ని కోరిన రాష్ట్ర ఆరోగ్య మంత్రి సత్యకుమార్
- ఢిల్లీలో పలువురు కేంద్రమంత్రులతో భేటీ



**విజయవాడ,జులై17,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ ఆరోగ్యమిషన్(ఎన్‌హెచ్‌ఎం) కింద రాష్ట్రానికి ప్రత్యేకంగా రూ.1000కోట్లు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు ఏపీ వైద్యారోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.ఢిల్లీలో బుధవారం పలువురు కేంద్రమంత్రులను కలిసారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరోగ్య మందిర్ భవనాల నిర్మాణానికి నిధులు అందించాలని కోరినట్లు వివరించారు.

రాష్ట్రంలో వైద్యారోగ్య వ్యవస్థను క్షేత్రస్థాయి నుంచి పటిష్టంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరారు.నూతన వైద్యకళాశాలల ఏర్పాటు, ఆస్పత్రుల ఆధునీకరణ, ఎయిమ్స్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలు ఇతరంశాలపై కేంద్ర మంత్రులతో చర్చించినట్లు తెలిపారు.రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ అంశాలపై కువా చర్చించామన్నారు.40రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై కేంద్రమంత్రులు తనను అడిగి తెలుసుకున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థికభారంఉన్నప్పటికి సామాజిక ఫించన్లు పెంపు, ఉచిత ఇసుక విధానం, అన్న క్యాంటీన్లు,స్కిల్ సెన్సస్ తదితరంశాలపై వివరించామన్నారు. అన్న క్యాంటీన్లు,స్కిల్ సెన్సస్ తదితరంశాలపై వివరించామన్నారు.గత ప్రభుత్వంలో నాడు,నేడు ,ఆరోగ్యశ్రీలో జరిగినఅక్రమాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వైద్యకళాశాలలు ఏర్పాటులో అప్పటి ప్రభుత్వం నిబంధనలు పాటించలేదని ఆరోపించారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులన్ని >>2



గేట్-2 తెరపించిన చిత్రం

## ఇది ప్రజల అసెంబ్లీ గేట్లు వేయకండి..

### -స్పీకర్ అయ్యన్నపాత్రుడు

### అసెంబ్లీ గేట్-2 పునరుద్ధరణ

**అమరావతి, జులై 17, ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి రైతులు తమకు జరిగిన అన్యాయానికి ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు, ఆందోళనలు చేస్తున్న సమయంలో అప్పటి సిఎం వైఎస్సార్సీ సిఎం జగన్‌రెడ్డి గేట్-2ను మూసివేయించి గోడను కట్టించారు. కాగా, ఇపుడు అసెంబ్లీ నూతన స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆ గేటును బుధవారం తిరిగి తెలిపించారు.

ప్రజలు తమ సమస్యలు చెప్పుకునే అవకాశం కల్పించటం ప్రభుత్వ కనీస బాధ్యత అని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాస్వామ్య నిలయమైన శాసన సభ గేట్లు తెరిచే ఉంచాలన్నారు. రాష్ట్రంలో ఇపుడున్నది ప్రజాస్వామ్య ప్రభుత్వమని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రభుత్వం అని అన్నారు. ఇది ప్రజా అసెంబ్లీఅని స్పీకర్ అయ్యన్న పాత్రుడు పేర్కొన్నారు.

# భారీ ఎన్‌కౌంటర్

## గడ్జిరోలిలో 12 మంది మావోయిస్టులు మృతి



చికిత్సకోసం ఎస్సై, జవాన్‌ను తరలిస్తున్న దృశ్యం

### ఆటోమేటిక్ ఆయుధాలు స్వాధీనం

### ఎస్సై మరో ఇద్దరు జవాన్లకు గాయాలు

### ఘురవండి పోలీసు స్టేషన్ పరిధిలో ఘటన

**చర్ల, ప్రభాతవార్త :** మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులోని గడ్చిరోలి జిల్లా ఝురవండి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టిన భద్రతా బలగాలకు మావోయిస్టులు తారస పడడంతో ఇరువురి మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. 12-15మంది నక్సల్స్ క్యాంపింగ్‌లో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న బలగాలు ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు సమీపంలో డై ఎస్‌పీ ఆప్స్ నేతృత్వంలో 7 సీ60 పార్టీలలు శోధన ఆపరేషన్ చేపట్టారు. మధ్యాహ్నం ప్రారంభమైన కాల్పులు, >>2



ప్రమాదంజరిగినప్రాంతంలో ఎగిసిపడుతున్న మంటలు

# కెమికల్ పరిశ్రమలో ప్రమాదం: ఒకరి మృతి

### మృతుని కుటుంబానికి రూ. 35 లక్షలు ఎక్స్‌గ్రేషియా

**ఎలమంచిలి, జులై 17, ప్రభాతవార్త:** అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి ఎస్ ఈ జెడ్ లోని ఓ కెమికల్ పరిశ్రమలో బుధవారం జరిగిన ప్రమాదంలో ఒక కార్మికుడు మృతిచెందాడు. పరిశ్రమలో ఉదయం 8.30గంటల సమయంలో జరిగిన ఈ ప్రమాదంలో ఒడిశా రాష్ట్రానికి చెందిన కార్మికుడు మాత్రమే మృతి చెందడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లుఅయింది. సెజ్‌లోని వసంత కెమి >>2



బుధవారం న్యూఢిల్లీలోని అధికారిక నివాసంలో సిఎం చంద్రబాబును ఆశీర్వదిస్తున్న పండితులు

## ఢిల్లీలోని సిఎం అధికారిక నివాసంలో

# చంద్రబాబు పూజలు

**అమరావతి, జులై 17, ప్రభాతవార్త ప్రతినిధి:** న్యూఢిల్లీలోని 1 జన్‌పథ్‌లో రాష్ట్ర సిఎం చంద్రబాబునాయుడు అధికారిక నివాసంలో బుధవారం పూజలు చేశారు.
ఈసందర్భంగా అర్చకులు వేద మంత్రోచ్ఛారణలతో సిఎంను ఆశీర్వదించారు. అనంతరం నివాసంలోని తన ఛాంబర్‌లో సిఎం చంద్రబాబు ఆశీనులయ్యారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు, పలువురుపార్టీ నేతలు, ప్రముఖులు పాల్గొన్నారు. ఈసందర్భంగా చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

# సాయంతో ముందుకు

>> నెరవేరుస్తాం' అని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర విభజన, గత ఐదేళ్ల వైఎస్సార్సీ పాలన కారణంగా పూర్తిగా దెబ్బతిన్న ఆంధ్రప్రదేశ్‌ను గట్టెక్కించేందుకు ఈ నెల 23న పార్లమెంటులో ప్రవేశపెట్టే బడ్జెట్‌లో ప్రత్యేక సాయం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను కోరారు. ఈ అంశంపై చర్చించడానికి మంగళవారం రాత్రి ఢిల్లీ చేరుకున్న ఆయన రాత్రి 9 గంటలకు కృష్ణమీనన్‌మార్గ్‌లోని హోం మంత్రి నివాసంలో అమిత్‌షాతో సమావేశమయ్యారు. ఈ భేటీలో చంద్రబాబుతోపాటు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టిడిపి పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు. సుమారు గంటకుపైగా సాగిన సమావేశంలో చంద్రబాబు ప్రస్తుత ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కడానికి రాష్ట్రానికి కేంద్రం ప్రత్యేక సాయం చేయాలని కోరారు. విభజన చట్టంలో పేర్కొన్న అంశాలను వేగంగా పరిష్కరించడంతోపాటు, అమరావతి, పోలవరం ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రం ప్రత్యేక శ్రద్ధ చూపి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ధ్వంసమైన రహదారులను బాగు చేసేందుకు చేయూతనివ్వాలని కోరారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అనుసంధానించేందుకు కొత్త జాతీయ రహదారులు, రైలు మార్గాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. విశాఖ రైల్వేజోన్ ఏర్పాటు వెంటనే పూర్తి చేయాలని, పారిశ్రామిక కారిడార్ల వేగవంతంగా ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు.
దక్షిణాదిలో తలసరి ఆదాయం అత్యల్పంగా ఉన్నది ఆంధ్రప్రదేశ్‌లోనేనన్న విషయాన్ని గమనంలోకి తీసుకొని రాష్ట్రంలో ఉద్యోగ ,ఉపాధి కల్పనకు అనువైన పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు అందించాలని విన్నవించారు. ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రజలు ఎన్డీయే కూటమికి ఘన విజయం చేకూర్చినందున వారి ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్‌లో కేటాయింపులు జరపాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర లక్ష్యాలను సాధించుకోవాలన్నారు.ఢిల్లీ పర్యటన ముగించుకుని విజయవాడ(గన్నవరం) విమానాశ్రయానికి అక్కడ నుంచి ఉండవల్లిలోని తన నివాస గృహానికి చేరుకున్నారు.



బుధవారం తిరుమలకు చేరుకున్న కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీకి స్వాగతం పలుకుతున్న దృశ్యం

# తిరుమలలో కేంద్రమంత్రి గడ్కరీ

**తిరుమల,జులై 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవారి ఆశీస్సులకోసం కేంద్రరోడ్లు,హైవేస్ శాఖమంత్రి నితిన్‌గడ్కరీ బుధవారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. పద్మావతి విశ్రాంతి భవనాల సముదాయంలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు, జెఇఒ వీరబ్రహ్మం, వసతికల్పన ఓఎస్‌డి సత్రానాయక్ పుష్ప గుచ్ఛాలతో స్వాగతం పలికారు. రాత్రికి బసచేసి గురువారం ఉదయం శ్రీవారిని దర్శించుకోనున్నారు.

# వెయ్యికోట్లు ఇవ్వండి

>> సరిచేస్తామన్నారు.వైద్యంలో రాష్ట్రాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతాం,క్యాన్సర్ ముందస్తుగా గుర్తించి చికిత్స, నివారణకు చర్యలు తీసుకుంటాం, వైద్యారోగ్య శాఖ సిబ్బంది సంక్షేమ,ఆసుపత్రుల్లోల సౌకర్యాల కల్పనకు కృషి చేస్తాం ఎయిమ్స్ తరహాలో ప్రభుత్వాస్పత్రుల్లో వైద్యానికి చర్యలు తీసుకుంటామని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేసారు.ప్రతి ఒక్కరికి వైద్యం అందించాలన్నదే తమ లక్ష్యమన్నారు.గత ప్రభుత్వం వైద్యంపై ఆర్భాటం ఆరాటం తప్ప పేదలకు చేసిందేమీ లేదన్నారు. వైద్యం కోసం కేంద్రం నుంచి వచ్చిన రూ.వేల కోట్ల నిధులను గత ప్రభుత్వం దారి మళ్ళించిందన్నారు. వైద్యరంగానికి రాష్ట్రం తన వంతు వాటా ఇవ్వకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఆస్పత్రులకు రూ.1500 కోట్లు నిధులు ఇవ్వకుండా బకాయి పెట్టారన్నారు. గత ప్రభుత్వం ఆరోగ్యశాఖకే అనారోగ్యం తెచ్చిందన్నారు.రాష్ట్రంలో సగటున ఏడాదికి 40వేల మంది చనిపోతున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రూ.600కోట్లు వ్యయం చేస్తున్నట్లు రికార్డులు చెబుతున్నాయన్నారు.రాష్ట్రంలో 5.30కోట్ల మందికి క్యాన్సర్ స్క్రినింగ్ టెస్టులు చేయిస్తామన్నారు.విలేజీ క్లినిక్‌లు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు,సామాజిక ఆరోగ్యకేంద్రాలకు మౌలిక వసతులు కల్పిస్తామన్నారు.

## ఏపికి ఉత్తరప్రదేశ్ ఐఎఎస్ క్యాడరు

# రాజమౌళి డిప్యుటేషన్‌కు కేంద్రం ఆమోదం

**విజయవాడ,జులై17,ప్రభాతవార్తప్రతినిధి:** ఉత్తరప్రదేశ్ క్యాడర్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి ఏవీ రాజమౌళిని ఇంటర్ క్యాడర్ డిప్యుటేషన్‌పై ఆంధ్రప్రదేశ్‌కు పంపించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. తొలుత మూడేళ్లపాటు ఆయన ఏపీలో డిప్యుటేషన్‌పై కొనసాగేందుకు అనుమతిచ్చింది. ఈ మేరకు కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ (డిఓపీటీ) డైరెక్టర్ సాక్షి మిత్తల్ ఈ నెల 6న జారీచేసిన ఉత్తర్వులు మంగళవారం వెలుగుచూశాయి.
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజమౌళిని ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ)లోకి తీసుకోనుంది. ఆయన ఏపీలో రిపోర్టు చేయగానే ఉత్తర్వులు వెలవడనున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రాజమౌళి 2003 బ్యాచ్ ఉత్తర్‌ప్రదేశ్ క్యాడర్ ఐఏఎస్ అధికారి. టిడిపి ప్రభుత్వంలో 2015-19 మధ్య ముఖ్యమంత్రి కార్యదర్శిగా సీఎంఓలో పనిచేశారు. ప్రస్తుతం ఉత్తర్‌ప్రదేశ్ హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# నేను చేస్తున్నా..

>> సైబర్ భద్రత గురించి చర్చించినట్లు చెప్పారు. మరో వైపు డీప్ ఫేక్‌ల దుర్వినియోగంపై ప్రదాని మోడీ ఆందోళన వ్యక్తం చేశారు. దాని ప్రతికూల ప్రభావాలను తగ్గించడానికి చర్యలను ఇప్పటికే ప్రారంభించినట్లు తెలిపారు.ఎవరూ తప్పుదోవ పట్టకుండా ఉండటానికి మనం ఎఐ కంటెంట్‌ను వాటర్ మార్కింగ్ చేస్తూ ఉపయోగించాలని ప్రధాని మోడీ వెల్లడించారు. మోడీ,బిల్ గేట్స్ భారతదేశ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ,టీకా, సాంకేతిక, మహిళాశక్తి, వాతావరణ మార్పుల గురించి మాట్లాడారు. 2023 జి20 సమ్మిట్ సందర్భంగ ఎఐ ఎలా ఉపయోగించారో ప్రధాని మోడీ చెప్పారు. కాశీ తమిళ సంగమం కార్యక్రమంలో ఎఐ తన హిందీ ప్రసంగాన్ని తమిళంలో ఎలా అనువదించిదనే విషయాలను ప్రధాని ప్రస్తావించారు.

# ఎన్‌కౌంటర్

>> సాయంత్రం 6 గంటలకు పైగా అడపాదడపా కొనసాగాయి. ఈ ప్రాంతంలో సోదాల్లో ఇప్పటి వరకు 12 మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. 3 ఏకే47, 2 ఐఎన్ఎస్ఏఎస్, 1 కార్బైన్, 1 ఎస్ఎల్ఆర్ సహా 7 ఆటోమెటిక్ ఆయుధాలు ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్నారు. చనిపోయిన మావోయిస్టుల్లో తిప్పగడ్డ దళం ఇంచార్జి డివిసిఎం లక్ష్మణ్ అత్రం అలియాస్ విశాల్ అత్రం ఒకరిగా గుర్తించారు. ఈ ఎదురుకాల్పుల్లో సీ -60 పార్టీకు చెందిన ఒక ఎస్సై, మరో ఇద్దరు జవాన్‌లకు గాయాలయ్యాయి.

# తెరచుకున్న ఆల్మట్టి గేట్లు

## సమ్మక్క బ్యారేజిలో పెరుగుతున్న గోదావరి నీటిమట్టం



**హైదరాబాద్, జులై 17,ప్రభాతవార్త:** లాల్ బహదూర్ శాస్త్రీ ఆలమట్టి డ్యామ్ గేట్లు బుధవారం సాయంత్రం ఎత్తి 65వేల క్యూసెక్కుల నీటిని దిగువకు కృష్ణానదిలో వదులుతున్నారు. ఆలమట్టి జలాశయంలోకి గత పది గంటలల్లో సగటున 81,333క్యూసెక్‌ల నీరు వచ్చి చేరింది. ప్రస్తుతం ఆలమట్టిలో1,04,050 క్యూసెక్కుల వరద నీరు వస్తున్నది. ఆలమట్టి నీటిమట్టం 100 టిఎంసిలకు చేరుకొంది. పశ్చిమకనుమల్లో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో వరధ ఉధృతి బుధవారం మధ్యాహ్నం వరకు పెరిగింది. డ్యామ్ బ్యాక్‌వాటర్‌కారణంగా మహారాష్ట్రాలో ముంపు సమస్య తలేత్తే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తమైనారు. ఆలమట్టిలో గరిష్టంగా 129.72 టిఎంసిల నీరు నిల్వచేసే అవకాశం ఉంది. నారాయణపూర్ రిజర్వాయర్‌కు జలకళ వచ్చింది ప్రస్తుతం అందులో 30.48టిఎంసిల నీరు ఉంది. గరిష్టంగా 33.313టిఎంసిల నీరు అందులో నిల్వచేసే సామర్థ్యం ఉంది. ప్రస్తుతం నారాయణపూర్ జలాశయంకు 55వేల కూసెక్కుల నీరు వచ్చి చేరుతోన్నది. దిగువకు 20,040 క్యూసెక్కులు వదులు తున్నారు. పశ్చిమ కనుమల్లో వర్షాలు తగ్గడంతో నీటి ప్రవాహం కూడా తగ్గుముఖం పట్టే దారిలో ఉంది. గత ఏడాది కంటే 10రోజుల మందే ఆలమట్టి డ్యామ్ గేట్లు ఎత్తడం జరిగింది. గత ఏడాది జూలై 27న ఆలమట్టి గేట్లు ఎత్తారు. తుంగభద్రలో 24గంటలో సగటున 49522 క్యూసెక్కుల వరద వచ్చిచేరుతున్నది. ఇక్కడ గరిష్టంగా 105టిఎంసిలు నిలుపుకొనే సామర్థ్యం కలిగిన రిజర్వాయర్‌లో 39.72 టిఎంసిలనీరు వచ్చి చేరింది. గోదావరి నదిలో ప్రాణహితకు ఎగువన నీటి వరద అతి తక్కువగా ఉంది. ప్రాణహిత గోదావరిలో విలీనమైన తరువాత కాళేశ్వరం నుంచి నీటి ప్రవాహం పెరుగుతున్నది. ములుగుజిల్లా కన్నాయి గూడెం మండలంలోని తుపాకులగూడెం సమ్మక్క బారేజ్ వద్ద గోదావరి నీటి మట్టం క్రమంగా పెరుగుతోన్నది, బుధవారం ఎగువనుంచి 86,630 క్యూసెక్కులవరద వస్తుండటంతో నీటి మట్టం 74.50మీటర్లకు పెరిగింది.

# ఎయిర్‌పోర్టులు

హామీని అమలు చేస్తోందన్నారు.ఎక్కడా అవినీతికి తావులేకుండా కేంద్రంలోను,రాష్ట్రంలోను ఎన్డీఏ ప్రభుత్వ పాలన ప్రజాసంక్షేమ దిశలో సాగుతుందన్నారు.ప్రధాని మాత్రమే దేశాన్ని ప్రపంచంలో అగ్రదేశంగా నిలపగలరన్నారు.భారత్ ఇప్పటికే అగ్రరాజ్యాలు సరసన భారత్ నిలిచిందన్నారు.

# తుంగభద్రకు పోటెత్తిన వరద

**రాయదుర్గం, జులై 17 ప్రభాతవార్త:** ఆంధ్ర, కర్ణటక రాష్ట్రాలకు వరప్రదాయిని అయిన కర్ణాటక రాష్ట్రంలోని హోస్‌పేట వద్ద ఉన్న తుంగభద్ర జలాధయానికి వరద నీరు పోటెత్తుతోంది. కర్ణాటకలోని ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు తుంగభద్ర జలాశయానికి వరదనీరు అధిక సంఖ్యలో చేరుతోంది. బుధవారం డ్యాంలోకి 63,320క్యూసెక్కులు ఇన్‌ఫ్లో ఉండగా, అవుట్‌ఫ్లో 212క్యూసెక్కులు నమోదైంది. తుంగ భద్ర డ్యాం గరిష్ట నీటి నిలువ 105.788 సామర్థ్యానికి గానూ ప్రస్తుతం 39.718టిఎంసీలు నీరు నిలువ ఉందని డ్యాం సెక్షన్ అధికారి రాఘవేంద్ర తెలిపారు. దీంతో నియోజకవర్గంలోని డి.హీరేహాళ్, బొమ్మనహాళ్, కణేకల్లు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 18-07-2024, గురువారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
ద్వాదశి రా.8.45
జ్యేష్ఠ రా.3.25
వర్జ్యం ఉ.8.51-10.28
దు.ఉ.10.11-11.03
2) మ.3.24-4.16
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** నూతన పరిచయాలు పెరుగును. సంతానానికి కార్యజయం జరుగుతుంది.

**వృషభం :** మిత్రులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు పొందుతారు.

**మిథునం:** ఇంటా బయటా అనుకూలంగా వుండును. కొత్తకార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కర్కాటకం :** పనులలో జాప్యం జరిగిన చివరికి పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి కొంత మెరుగుపడుతుంది.

**సింహం:** ముఖ్యమైన నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు.

**కన్య :** పనులు నెమ్మదిగా సాగుతాయి. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**తుల :** కుటుంబ సభ్యులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. పనులు నిదానంగా సాగుతాయి.

**వృశ్చికం:** నూతన మిత్రులు పరిచయమై సాయం అందిస్తారు. కాంట్రాక్టులు పొందుతారు.

**ధనుస్సు:** ముఖ్యమైన వ్యవహారాలలో అవరోధాలు ఏర్పడిన అధిగమించి ముందుకు సాగుతారు.

**మకరం:** మిత్రుల నుండి శుభవార్తలు అందుకొంటారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కుంభం:** పనులు చకచక సాగుతాయి. ఆర్థిక ఇబ్బందుల నుండి బయట పడతారు.

**మీనం :** ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు నిర్ణయాలు వద్దు. ఆరోగ్యం వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఇది ప్రజల పాలన

>> ఇచ్చిన హామీలను అమలు చేసుకుంటూ వెళ్తున్నామని అన్నారు. దానికి నిదర్శనం చంద్రబాబు అధికారం చేపట్టిన వెంటనే పెట్టిన ఐదు సంతకాలు, పెంచిఇచ్చిన పెన్షన్, ఉచిత ఇసుక,ధాన్యం బకాయిల చెల్లిం పులు ఈ మాదిరిగానే అన్నా క్యాంటీన్లను కూడా త్వరలోనే ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. అభివృద్ధే ధ్యేయంగా పనిచేయబోతున్నామని అన్నారు.
అనంతపురం జిల్లా నుంచి కూడా భూ సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయని, వాటి పరిష్కారానికి కృషిచేస్తానని మంత్రి తెలిపారు. ఈ ఐదు సంవత్సరాల్లో ల్యాండ్, వైన్, శ్యాండ్, గంజాయితో వారు దోచుకోవటం, దాచుకోవటం తప్ప ఈ రాష్ట్రానికి వైఎస్సార్సీ నేతలు చేసిన మేలు ఒక్కటీ లేదన్నారు. ఎక్కడా చూసినా భూదందాలు, గంజాయి కన్పిస్తుందన్నారు. వచ్చిన ఫిర్యాదులు అన్నీ అవేనని తెలిపారు. రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిన వైఎస్సార్సీ నేతలు మాట్లాడటానికి కూడా అనర్హులు అని వ్యాఖ్యానించారు. వారి గురించి మేం మాట్లా డాల్సిన అవసరం లేదన్నారు. ప్రజలు ఎన్డీయే కూటమిని నమ్మి సంపూర్ణమైన మెజార్టీ ఇచ్చారన్నారు. ప్రజలు ఏం ఆశిస్తున్నారో మాకు అర్థమైందని తెలిపారు. ప్రజల ఆశలను నిలబెడతామన్న నమ్మకం మాకుందని మంత్రిసవిత అన్నారు.

# కెమికల్ పరిశ్రమలో ప్రమాదం

>> కల్ ్ర పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదంపై ఆరా తీశారు. వసంత కెమికల్ ప్రొడక్షన్ బ్లాక్ సిక్స్‌లో కెమికల్స్‌లో రియాక్టర్‌కు చెందిన సేఫ్టీ రిలీఫ్ వాల్ వైఫల్యం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు గుర్తించారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే పెద్ద ఎత్తున పరిశ్రమ నుంచి మంటలు వ్యాపించడంతో సమీపంలోని కార్మికులు పరుగులు తీశారు. ప్రమాదంలో గాయపడిన కార్మికుడిని హుటాహుటిన అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనలో ఒడిశాకు చెందిన 43ఏళ్ల ప్రదీప్ గౌడ్ తీవ్ర గాయాలపాలై అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన పరిశ్రమ ఘటన స్థలాన్ని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ సందర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాద సంఘటనపై పూర్తి వివరాలు తెలియజేయాలని ఆదేశించారు. భద్రతకు ప్రాధాన్యమిచ్చి విధివిధానాలు పాటించాలని యాజమాన్యాన్ని హెచ్చరించారు పరిశ్రమలో భద్రభద్రతా చర్యలు పక్కాగా చేపటా ్టలన్నారు. మృతుని కుటుంబానికి 35 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఘటనా స్థలాన్ని టిడిపి నియోజకవర్గం ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు సందర్శించి పరిశీలించారు. పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై తమ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించడంతో ఘటనా స్థలాన్ని సందర్శించి బాధితులను ఓదార్చడం జరిగిందన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు.
ప్రమాదం జరిగిన పరిశ్రమ ఆస్థలాన్ని డీఎస్పీ సత్యనారాయణ ఆర్డీవో చిన్నికృష్ణ రెవెన్యూపోలీసు అధికారుల బృందం పరిశీలన చేశారు. ప్రమాదానికి గలకారణాలపై పర్యవేక్షణచేశారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన బాధితుని మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో భద్రపరచడం జరిగిందని బంధువులకు సమాచారం ఇవ్వడం జరిగిందని అనంతరం పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప ్పగించడం జరుగుతుందని స్థానిక పోలీసు అధికారులు తెలిపారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 17/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 199261
2nd Prize Rs.7000/- 18684
3rd Prize Rs.3500/-
07844 15548 23410 27874 44246
69273 70635 85868 93291 96955
4th Prize Rs.200/-
0432 0579 0843 1080 1923
2071 2129 4673 8447 9213
5th Prize Rs.100/-
0777 2078 2577 3300 4731
4771 5847 6446 7044 9696
6th Prize Rs.50/-
0069 1747 3928 5546 6589 8716
0226 1774 4099 5575 6610 8745
0233 1890 4307 5745 6623 9051
0358 1945 4444 5912 6988 9085
0508 2318 4576 5954 7147 9111
0726 2360 4600 5990 7216 9309
0828 2540 4876 6052 7465 9358
0882 2799 4922 6140 7503 9362
1007 2844 4982 6188 7575 9418
1034 2975 5075 6273 7634 9774
1207 3081 5089 6358 7663 9792
1383 3186 5198 6384 7880 9808
1504 3351 5199 6402 7902 9875
1587 3589 5377 6442 8054 9929
1641 3637 5398 6475 8162 9959
1720 3839 5476 6479 8265
1735 3844 5485 6496 8512

KUIL SERIES Dr No:3
1st Prize Rs.100000/- 622734
2nd Prize Rs.7000/- 21682
3rd Prize Rs.3500/-
09328 14525 14733 29601 33821
44313 48575 59263 60674 61673
4th Prize Rs.200/-
0277 0725 1172 1237 1740
2971 4160 4534 5132 7121
5th Prize Rs.100/-
0618 0763 2486 2807 2818
3202 5236 7315 7729 8149
6th Prize Rs.50/-
0097 2657 3588 5583 7260 8704
0120 2766 3625 5589 7276 8720
0177 2781 3630 5663 7292 8871
0181 2812 3681 5694 7515 9296
0428 2834 3691 5766 7752 9336
0872 2972 3754 5831 7785 9353
0936 3012 3758 5873 7830 9373
1372 3051 3954 6132 7895 9508
1510 3086 4068 6253 8047 9582
1565 3095 4280 6264 8106 9681
1605 3187 4542 6493 8239 9694
1668 3229 4669 6520 8240 9799
1736 3311 4843 6580 8262 9874
1768 3370 5084 6653 8358 9889
2207 3374 5165 6679 8549 9995
2385 3487 5405 6855 8574
2427 3558 5524 6893 8616

THE GOVERNMENT OF BODOLAND
Results of 17/07/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:3
1st Prize Rs.100000/- 726322
2nd Prize Rs.7000/- 56594
3rd Prize Rs.3500/-
05465 09457 11608 24114 24347
26906 48080 50392 87192 90680
4th Prize Rs.200/-
0898 1348 1364 1394 1444
2647 4121 7025 8928 9897
5th Prize Rs.100/-
0661 1043 1725 5085 5786
6736 8394 8448 8846 8869
6th Prize Rs.50/-
0248 1765 3004 4475 6510 8231
0256 1772 3008 4521 6563 8387
0329 1928 3067 4536 6658 8524
0362 1966 3137 4663 6660 8538
0569 1973 3234 4772 6705 8574
0586 2018 3325 4853 6783 8682
0774 2062 3389 4976 6901 8786
0782 2371 3516 4979 6943 8791
0952 2396 3522 5084 6992 9212
1076 2405 3709 5312 7319 9228
1121 2544 3777 5378 7366 9651
1223 2547 3961 5408 7420 9766
1253 2594 3969 5446 7585 9882
1467 2786 4064 5845 7644 9971
1510 2817 4372 5892 7739 9996
1550 2861 4405 5910 7891
1745 2961 4416 5979 7975

VISHNU SERIES Dr No:3
1st Prize Rs.100000/- 845444
2nd Prize Rs.7000/- 75715
3rd Prize Rs.3500/-
04707 25155 41896 42436 49583
55546 67215 78312 91824 99285
4th Prize Rs.200/-
0236 0874 1136 2716 4728
4754 5043 5909 9427 9622
5th Prize Rs.100/-
0815 2118 2562 3326 4300
4399 5181 6962 7654 8658
6th Prize Rs.50/-
0103 1693 3296 4983 5925 8345
0146 1717 3370 4984 6217 8346
0278 1783 3445 5026 6362 8455
0383 1813 3682 5142 6563 8700
0384 2011 3791 5164 6571 8768
0530 2017 3953 5290 6636 8914
0594 2319 4183 5310 6747 8953
0595 2387 4269 5322 6779 9011
0749 2423 4375 5471 6950 9017
0762 2432 4384 5514 7038 9053
0882 2613 4419 5611 7094 9061
1012 2636 4480 5633 7241 9432
1150 2779 4530 5634 7315 9465
1171 2870 4563 5648 7451 9491
1264 2901 4602 5657 7465 9847
1273 2994 4669 5663 7879
1636 3131 4981 5828 8007

ROSA SERIES Dr No:3
1st Prize Rs.100000/- 927748
2nd Prize Rs.7000/- 93508
3rd Prize Rs.3500/-
06437 12018 20863 21290 32299
34525 35037 42105 53644 59527
4th Prize Rs.200/-
0726 1336 2449 2512 3253
5014 8017 8494 8598 8873
5th Prize Rs.100/-
2385 3064 3206 3441 3964
5583 7350 8578 8602 9124
6th Prize Rs.50/-
0063 1632 2971 4808 6432 8182
0069 1713 3044 4917 6498 8399
0098 1815 3077 4959 6586 8478
0315 2006 3219 5068 6636 8563
0391 2053 3221 5081 6653 8570
0784 2060 3405 5183 6658 8624
0881 2181 3463 5206 6834 8693
0972 2326 3466 5412 6929 8867
0995 2391 3514 5451 7114 9244
1026 2458 3589 5567 7202 9364
1035 2549 3765 5816 7310 9677
1117 2590 3769 5984 7327 9747
1219 2592 3848 6028 7568 9821
1255 2618 4126 6033 7624 9884
1360 2705 4590 6102 7729 9893
1402 2812 4608 6216 7730
1430 2931 4794 6386 8148

DEAR SERIES Dr No:3
1st Prize Rs.100000/- 561431
2nd Prize Rs.7000/- 50602
3rd Prize Rs.3500/-
07991 22921 24677 41082 51657
66218 82174 83501 88153 95526
4th Prize Rs.200/-
0368 0420 0553 0729 0873
2453 2627 5591 7348 9805
5th Prize Rs.100/-
0549 1001 1265 1866 2688
3423 3439 3708 5405 8501
6th Prize Rs.50/-
0085 1805 3773 4891 6745 8459
0260 1873 3835 4963 6758 8469
0296 2152 3893 4989 6826 8589
0412 2156 3924 5045 7093 8850
0627 2186 3955 5093 7140 8907
0698 2417 3974 5605 7254 9030
0705 2420 3981 5698 7291 9316
0715 2555 3984 5866 7380 9331
0858 2753 4265 5874 7433 9436
0882 2755 4469 6082 7709 9453
1228 2836 4675 6121 7914 9523
1252 3004 4722 6233 7947 9543
1382 3050 4743 6320 8000 9676
1454 3247 4748 6328 8077 9880
1676 3490 4777 6431 8113 9930
1698 3529 4792 6547 8117
1773 3544 4835 6663 8213

SWARNALAXMI SERIES Dr No:3
1st Prize Rs.100000/- 952801
2nd Prize Rs.7000/- 74315
3rd Prize Rs.3500/-
17833 39417 39987 41518 52139
63226 63537 74934 85543 96106
4th Prize Rs.200/-
0955 1129 2231 3581 4998
7090 7153 7227 9133 9268
5th Prize Rs.100/-
0051 0328 0719 0773 1160
2822 3246 5459 8015 8758
6th Prize Rs.50/-
0102 1420 2770 5004 7106 8734
0247 1476 2776 5038 7254 8751
0316 1511 2832 5099 7374 8793
0413 1567 2915 5343 7427 8806
0550 1589 3022 5399 7447 8809
0697 1632 3590 5424 7525 8841
0791 1707 3773 5506 7602 9054
0859 1912 3774 5624 7703 9094
0965 1961 3900 5941 7763 9427
0974 2003 3906 5967 7835 9584
1031 2026 3938 6380 8297 9597
1115 2188 3973 6559 8339 9748
1180 2335 4006 6642 8412 9804
1187 2361 4229 6650 8425 9823
1225 2489 4496 6691 8648 9888
1311 2636 4602 6710 8680
1404 2683 4905 6943 8700

LION SERIES Dr No:3
1st Prize Rs.100000/- 449176
2nd Prize Rs.7000/- 51958
3rd Prize Rs.3500/-
16900 27715 38527 49948 51469
62297 73687 84687 95335 95845
4th Prize Rs.200/-
0274 1759 4566 5135 5211
6385 7143 7169 7361 9985
5th Prize Rs.100/-
1152 1641 2184 2298 4278
6717 7511 8312 9213 9971
6th Prize Rs.50/-
0048 1428 3376 5268 6995 8828
0161 1507 3537 5271 7104 8878
0246 1823 3539 5424 7266 8905
0332 1864 3550 5427 7306 8946
0410 2054 3565 5555 7370 9000
0413 2100 3708 5682 7490 9085
0487 2185 3753 5756 7914 9319
0500 2200 3941 5892 8025 9330
0581 2353 4019 5905 8041 9445
0601 2370 4066 6121 8090 9447
0696 2426 4185 6123 8163 9536
0771 2690 4216 6210 8297 9724
0959 2759 4279 6339 8513 9784
0972 3150 4283 6368 8562 9788
1151 3195 4626 6397 8605 9858
1153 3207 4659 6923 8760
1166 3303 4991 6931 8783

THANGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 658150
2nd Prize Rs.7000/- 26749
3rd Prize Rs.3500/-
03317 19532 26364 32008 35574
37196 38679 39051 52794 91258
4th Prize Rs.200/-
0755 0762 1787 1996 3318
4813 5086 8275 9206 9917
5th Prize Rs.100/-
0514 1275 1515 2779 3162
4537 5375 7749 8574 9826
6th Prize Rs.50/-
0063 1397 3347 5221 7121 8640
0223 1566 3360 5267 7356 8701
0313 1576 3380 5281 7357 8894
0362 1820 3429 5719 7444 8936
0426 1858 3697 5827 7480 9138
0596 1953 3728 5865 7715 9299
0621 2027 3841 5896 7738 9349
0774 2077 4079 6006 7804 9430
0833 2150 4297 6092 8005 9527
0837 2438 4314 6273 8080 9531
0998 2482 4463 6548 8081 9642
1015 2677 4597 6574 8180 9780
1130 2748 4651 6610 8264 9858
1167 2774 4811 6677 8314 9878
1178 2807 4821 6782 8384 9983
1215 2854 4857 6838 8468
1220 2914 5067 6892 8522

NALLANERAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 875701
2nd Prize Rs.7000/- 06715
3rd Prize Rs.3500/-
03314 04233 10531 26548 30073
56103 78933 83726 93841 97413
4th Prize Rs.200/-
0254 2317 5108 5193 6800
7134 7256 7984 8351 9524
5th Prize Rs.100/-
0536 3691 3758 4032 4448
4923 5007 5170 8364 9602
6th Prize Rs.50/-
0024 1974 3425 5839 6901 8373
0070 1986 3432 5894 6920 8908
0209 2010 3438 5931 6967 8972
0472 2069 3564 6310 7211 8982
0498 2128 3746 6316 7597 9073
0553 2256 3788 6361 7661 9082
0762 2261 4013 6421 7696 9140
0881 2265 4040 6425 7782 9216
0920 2443 4196 6461 7820 9469
0960 2695 4338 6463 7862 9569
1040 2714 4391 6525 7912 9678
1414 2722 4658 6613 7940 9739
1546 2731 5187 6631 7996 9757
1793 2770 5538 6701 8029 9807
1896 2973 5647 6754 8229 9918
1940 3046 5678 6816 8327
1945 3058 5736 6893 8370

THE GOVERNMENT OF BODOLAND
Results of 17/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:17/07/24

NAGARAJA SERIES Dr No:3
1st Prize Rs.5000/- N 575969
2nd Prize Rs.1000000/- 754174
3rd Prize Rs.7000/- 95944
4th Prize Rs.3500/-
09337 20069 31952 38813 43399
52316 52641 66952 72294 73698
5th Prize Rs.200/-
2011 2418 2499 2778 4013
6682 6957 7332 8438 8569
6th Prize Rs.100/-
1237 2096 3040 5357 5611
5888 6289 9681 9780 9960
7th Prize Rs.50/-
020 157 236 343 486
538 619 710 857 958
8st Prize Rs.100000/- 575969
9st Prize Rs. 50000/- 75969
10st Prize Rs. 30000/- 5969
11st Prize Rs. 1000/- 969
12st Prize Rs. 100/- 69
13st Prize Rs. 10/- 9

FUTURE SERIES Dr No:3
1st Prize Rs.5000/- F 717379
2nd Prize Rs.1000000/- 314435
3rd Prize Rs.7000/- 53097
4th Prize Rs.3500/-
16670 21395 31389 35173 40131
40993 48476 49384 66191 75277
5th Prize Rs.200/-
0378 0404 2552 5285 5442
6279 6649 6992 7142 9214
6th Prize Rs.100/-
0084 0164 3865 4742 5658
5848 6598 7384 7996 9381
7th Prize Rs.50/-
061 119 234 338 480
593 632 714 825 908
8st Prize Rs.100000/- 717379
9st Prize Rs. 50000/- 17379
10st Prize Rs. 30000/- 7379
11st Prize Rs. 1000/- 379
12st Prize Rs. 100/- 79
13st Prize Rs. 10/- 9

18-7Pg3exHMNWJQE.qxd:18-7Pg3exHMNWJQE.qxd 01/01/01 6:32 AM Page 1



# రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

## కేంద్ర మంత్రికి రాష్ట్రమంత్రి మండిపల్లె రామప్రసాద్‌రెడ్డి వినతి



కేంద్రమంత్రికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

**మదనపల్లె, జులై 17 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర రోడ్లు, రవాణా శాఖామంత్రి నితిన్‌గడ్గరికి రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖామంత్రి మండిపల్లె రామ ప్రసాద్‌రెడ్డి విన్నవించారు. బుధవారం కేంద్ర మంత్రి అన్నమయ్య జిల్లా మదనపల్లె పర్య టనకు విచ్చేశారు. ఇందులో భాగంగా కేంద్ర మంత్రికి స్వాగతం పలికి రోడ్ల అభివృద్ధికి సంబంధించి వినతిపత్రం అందజేశారు. రాజంపేట-రాయచోటి-కదిరి రహదారి-రాష్ట్ర రహదారినుంచి జాతీయ రహదారి వరకు 135కిలోమీటర్లు అప్‌గ్రేడషన్ చేయాలని విన్నవించారు. అదే విధంగా రాజంపేట-రాయచోటి-కదిరి రాష్ట్ర హైవే ఈ రహదారి మూడు జాతీయ రహదారులతో అనుసంధానం అవుతోందని, రాజంపేట వద్ద ఎన్‌హెచ్ 716 (రేణిగుంట-కడపరోడ్డు) రాయచోటి వద్ద ఎన్‌హెచ్ 40 (కర్నూల్-చిత్తూరు- రాణిపేట రోడ్డు),

కదిరి వద్ద ఎన్‌హెచ్ 42(ఉరవ కొండ-అనంతపురం- కదిరి- మదనపల్లె-క్రిష్ణగిరిరోడ్డు), ఎన్‌హెచ్ 40కి సంబంధించి కడప-రాయచోటిరోడ్డు రెండు లైన్లు చదును చేయబడిన వైపు నుండి నాలుగు లైన్ల వరకు విస్తరించడం చేయాలన్నారు. సిఆర్‌ఎఫ్ పథకం కింద 72,180కిలోమీటర్లు ఆరు రోడ్ల విస్తరణ రూ.109.70కోట్లు మంజూరు చేయాలన్నారు. అన్నమయ్య జిల్లాలో మౌలిక రంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్రమంత్రిని విన్నవించారు. మంత్రితో పాటు మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మదనపల్లె నియోజకవర్గలోని రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. గత ప్రభుత్వం హయాంలో రోడ్లు మరమ్మత్తు పనులు చేపట్టక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లె ఇన్‌చార్జ్ దాసరిపల్లె జయచంద్రారెడ్డి, రాష్ట్ర తెలుగుయువత శ్రీరామ్‌చినబాబు నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగులపై తప్పుడు కేసులు ఎత్తివేయాలి

## ఎన్జీవో అధ్యక్షుడు శివారెడ్డి

**విజయవాడ.జూలై 17,ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఉద్యోగులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని ఎన్జీవో అధ్యక్షుడు శివారెడ్డి కోరారు. జీపీఎస్ రద్దుపై పోరాడిన 1500 మంది ఉద్యోగులపై తప్పుడు కేసులు పెట్టి అనేక ఇబ్బందులకు గురి చేసారన్నారు. ఈ కేసులన్నింటిని ఎన్డీయే ప్రభుత్వం రద్దు చేయాలన్నారు.ఆ మేరకు ఏపీఎన్జీవోస్ ఒక ప్రకటన విడుదల చేసింది. గత ప్రభుత్వం ఉద్యోగులను అనేక విధాలుగా ఇబ్బందుల పాలు చేసినట్లు అభియోగించారు. మాజీ సీఎం జగన్ పాలనలో ఉద్యోగులకు జరిగిన అన్యాయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్డీయే ప్రభుత్వం చక్కదిద్దాలని విజ్ఞప్తి చేశారు. వైకాంగ్రెస్ పార్టీ సర్కారు ఉద్యోగులు పొదుపు చేసుకున్న జీపీఎస్ సొమ్ము లను వాడేసుకుంది. రూ.25 వేల కోట్లకకు పైగా బకాయిలి చెల్లించాల్సి ఉంది. హెల్త్‌కార్డులు పనిచేయక తీవ్ర ఇబ్బందులు పడ్డాం. మా హక్కులపై మాట్లాడనివ్వకుండా అడుగడుగునా నిర్బంధాలు విధించింది. కొందరికి అడ్డగోలుగా అధికారాలు కట్టబెట్టింది. అందుకే ఎన్నికల్లో ఉద్యోగ సంఘాలు వైకాపాకు బుద్ధి చెప్పి ఎన్డీయేకు మద్దతుగా నిలిచియా'ని పేర్కొన్నారు. ఓపీఎస్‌ను అమలు చేయాలన్న ఉద్యోగుల ఆకాంక్షను ఈ ప్రభుత్వం నెరవేరు స్తుందని శివారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వపాలనలో ఉద్యోగులకు జరిగిన అన్యా యంపై శ్వేతపత్రం విడుదల చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సీఎంను కోరారు.

# 15రోజుల హుండి ఆదాయం రెట్టింపు! -రూ.64.49కోట్లు రాబడి

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగవైకుంఠ వాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి జులైనెలలో 16రోజులు హుండీ ఆదాయం రోజువారీగా దాదాపు 4కోట్లు రూపాయలు పైమాటగానే చేకూరింది. గత రెండువారాలు భక్తుల రద్దీతో బాటు మొక్కుబడుల రూపంలో కానుకలు హుండీకి 64.49కోట్లు రూపాయలు వసూలైంది. ప్రతిరోజూ సరాసరి 4కోట్లురూపా యలు వరకు హుండీ ఆదాయం లభించింది. జులైలో వరుసగా 1వతేదీ సోమవారం 4.91కోట్లు రూపాయలు, 2వతేదీ 4.09కోట్లు, 4న 4.23కోట్లు, 9వతేదీ 4.51కోట్లు, 11న 4.23కోట్లు, 12న 4.69కోట్లు, 15న 4.72కోట్లు రూపాయలు అలాగే 16వతేదీ ఆణివార ఆస్థానం రోజున 4.15కోట్లు రూపాయలు వరుసగా హుండీకి రాబడి చేకూరింది. ఇక మిగిలిన రోజుల్లో సరాసరి 3.50కోట్ల రూపాయలు వరకు ఆదాయం రావడం విశేషం. స హజంగా వేసవిసెలవులు ఏప్రిల్, మే నెలలో, ఆ తరువాత సెప్టెంబర్, అక్టోబర్‌నెలల్లో హుండీ ఆదాయం 130కోట్లురూపాయలవరకు చేకూరు తుంది. జులైలో 16రోజులు ఆదాయం 64.49కోట్లు చేకూరడంతో నెలాఖరుకు 130కోట్ల రూపాయల వరకు హుండీ కానుకలు రావచ్చని టిటిడి అంచనా వేస్తోంది. ఇక భక్తుల విషయానికి వస్తే గత 16రోజులు సరాసరి 13లక్షలపైగానే భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. 14న 84,797మందికి అనూహ్యంగా పెద్దసంఖ్యలో దర్శనం చేయించారు. మిగిలిన రోజుల్లో సరాసరి 65వేలనుండి 70వేలమంది వరకు భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. ప్రపంచం లోనే అత్యంత సంపన్నవంతమైన దేవుడుగా, ఏటా వార్షిక ఆదాయం ఐదువేల కోట్లరూపా యలు చేకూరుతున్న ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి కోటీశ్వరుడుగానే గణాం కాలు చెబుతున్నాయి. గత ఏడాది జులైలో హుండీ ద్వారా 139.45కోట్లు రూపాయలు ఆదాయం చేకూరినట్లు రికార్డుల ద్వారా తెలుస్తోంది.



గుంతకల్లులో తనిఖీలు నిర్వహిస్తున్న డీఆర్ఎం విజయకుమార్

# గుంతకల్లులో విస్తృత తనిఖీలు నిర్వహించిన నూతన డిఆర్ఎం

**గుంతకల్లు రైల్వే, జూలై 17 ప్రభాతవార్త** ప్రయాణీకుల, వినియోగదారుల, రైల్వే సిబ్బంది అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి విభాగానికి చెందిన సిబ్బంది నిబద్ధతతో కష్టించి పనిచేయాలని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డీఆర్ఎం యం.విజయకుమార్ హితవు పలికారు. ఇటీవల డీఆర్ఎంగా గుంతకల్లుకు విచ్చేసిన ఆయన డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులు, మౌళిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు, భద్రత, విద్యుదీకరణ, డబ్లింగ్ రైలు మార్గాలకు సంబంధించిన పనులపై దృష్టి సారించి సెక్షన్ల వారిగా సంబంధిత అధికారులతో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం గుంతకల్లు జంక్షన్‌లోని ప్రతి కార్యాలయంను సందర్శించి పనితీరును అడిగి తెలుసుకుంటూ పలు సలహా, సూచనలు చేశారు. కార్యక్రమంలో రైల్వే ఉన్నతాధికారులు సూదర్శన్‌రెడ్డి, వీరయ్య, ఎల్లయ్య, చంద్రశేఖర్, మనోజ్, శ్రావణ్‌కుమార్, స్టేషన్ మేనేజర్ యం.ఎల్.మీనా, చీఫ్ క్రూ కంట్రోలర్ జి.ఎన్.స్వామి, చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ జాఫర్‌ఖాన్, ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు, సీనియర్ సబార్డినేట్లు తదితరులు పాల్గొన్నారు.

# తన పుట్టిన రోజే చావు రోజంటూ ఎంపిడిఓ మెసేజ్

**ప్రభాతవార్త జూలై17: నరసాపురం.** నరసాపురం ఎంపిడిఓ వెంకటరమణ ఆచూకీ గత 48 గంటలగా తెలియలేదు. పైగా ఆయన తన భార్యకు పంపిన మెసేజులో తన పుట్టిన రోజే తన చావు రోజు అని పంపడం అందుకు తగ్గట్టుగా ఆయన ఫోను విజయవాడ మధురానగర్ ఏలూరు కాలువ వద్ద ఆఖరిగా సిగ్నల్ కట్ అవ్వడం పలు అనుమానాలకు తావు ఇచ్చింది. బుధవారం సాయింత్రం వరకు ఆయన ఆచూకీ తెలియలేదు. సూసైడ్ నోట్‌తో పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. నరసాపురం సఖినేటిపల్లి రేవు మధ్య గల పంటు రేవుకు సంబంధించి వైసిపికి చెందిన చక్రవధానుల చిన దవేజి రూ.55 లక్షల వరకు బకాయి పడ్డారు. ఎన్నికల ఫలితాలు వచ్చేవరకు ఇవాళ రేపు అంటూ వాయిదాలు వేసారు దీంతో పై అధికారుల నుంచి ఎంపిడిఓపై ఒత్తిడి పెరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రావడంతో ఎంపిడిఓ చుట్టూ ఉచ్చుబిగిసింది. రేవు పాటకు సంబంధించి నరసాపురం మండలం,సఖినేటిపల్లి మండలం నుండి కమిటీ కూడా వుంది. ఈ కమిటీ తాజాగా సమావేశమై రేవు బకాయిలకు సంబంధించి నిర్ణయం తీసుకొంది. పాటదారునిని తొలగించి రేవును గత కొన్ని రోజులుగా నరసాపురం మండల పరిషత్ నిర్వహిస్తోంది.ఇందులో భాగంగా

## బాధ్యులను వదలం: ఎమ్మెల్యే నాయకర్



ఆచూకీ తెలియని ఎంపిడిఓ వెంకటరమణ

రూ.55 లక్షల బకాయిల వసూలుకు సంబంధించి సరైన సాల్వెన్సీలు,మౌకిక హామీలు లేకపోవడంతో పరిస్థితి మరింత జటిలమైంది. ఈ నేపధ్యంలో ఎంపిడిఓ 10వ తేదిన విధులకు సెలవుపెట్టి 20వ తేది వరకు సెలవు మంజూరు చేయమని కోరారు. ఆయన విజయవాడ సమీపంలోని కానూరు మహదేవపురం కాలనీలో కాపురం ఉంటున్నారు.ఈ నెల 15న మచిలీపట్నంలో పని వుంది అని చెప్పి ఇంటి నుండి వెళ్ళారు.16వ తేది అర్ధరాత్రి భార్యకు మెసేజ్ పెట్టడంతో ఆమె తీవ్ర మనస్థాపానికి గురై పెనమలూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు.దీంతో పోలీసులు గాలించగా ఆయన వాహనం మచిలీపట్నం రైల్వేస్టేషన్‌లో వుంది. పాటదారు దవేజి నుండి బకాయిలు వసూలు చేసే అవకాశం కనపడకపోవడంతో తాను ఈ ఉచ్చులో బలైపోయినట్లు భావించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్‌కు లేఖ కూడా వ్రాసినట్లు వెళ్ళడైంది. వెంకటరమణ సహజంగా నిజాయితీపరుడని మాట పడదని చెబుతున్నారు. ఆయన కూడా తన లేఖలో తన పని చేస్తున్నంతకాలం ఎంతో నిజాయితీగా పని చేసానని రేవు వ్యవహారంలో మాత్రం చిక్కుకుపోయానని ఆవేదన వ్యక్తం చేస్తూ పెన్షన్ విషయంలో భార్యకు న్యాయం చేయాలని కోరినట్లు తెలిసింది.

వీటన్నిటిబట్టి ఎంపిడిఓ వెంకటరమణ ఏదో అఘాయిత్యానికి పాల్పడి వుంటారని వ్యవహారం సూసైడ్ లెటర్ వరకు వచ్చి ఉంటుందని భావిస్తున్నారు.నరసాపురం రేవు విషయంలో గతంలో కూడా ఒక ఎంపి డిఎం ఇలాగే బలైపోయిన చరిత్ర లేకపోలేదు.

# రాహుకేతుపూజలు చేసిన కేంద్ర మంత్రి



శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న కేంద్ర మంత్రి సింగ్ భగేల్

**శ్రీకాళహస్తి,జూలై 17 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వ రాలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన వస్తుంది. రాజకీయ నాయకులు, జ్యూడిషియల్, సినీ ప్రముఖులు పూజలు జరిపించుకుంటున్నారు.ఈ నేపధ్యంలో బుధవారం కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ మంత్రి ఎస్‌పి సింగ్ భగేల్ కుటుంబసభ్యులతో వచ్చారు. వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.ఆయన ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. ఆలయ ఎసి మల్లికార్జున్ ప్రసాద్ ఏర్పాట్లను చేపట్టారు.ఆలయంలోని సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వేదపండితులు నారాయణన్ కాలసర్ప దోష నివారణ పూజలను జరిపించారు. తరువాత వారికి ఆలయంలోని స్వామి అమ్మవార్ల గర్భాలయంలో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. ఆలయ నిర్మాణం గురించి ఇక్కడి పూజలకు సంబంధించి మంత్రి అడిగి తెలుసుకున్నారు. అంతేకాక ఆలయ నిర్మాణం ఎవరి కాలంలో జరిగిందో కూడా మంత్రి తెలుసుకున్నారు. తరువాత ఆయనకు మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు ఏర్పాటు చేసారు. ఆలయం తరఫున వారికి తీర్థ ప్రసాదాలను ఎసి మల్లికార్జున్ ప్రసాద్ అందించారు.

# రేపట్నుంచి ఇంజనీరింగ్ మొదటిసంవత్సరం తరగతులు

**విజయవాడ, జులై 17, ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రవేశాలు పొందిన విద్యార్దినీవిద్యార్దులు రేపట్నుంచి(శు క్రవారం) తరగతులు ప్రారంభిస్తున్నట్లు సాంకేతిక విద్యాశాఖసంచాలకులు, ఇంజనీరింగ్ ప్రవేశాల కన్వినర్ డాక్టర్ నవ్య తెలిపారు. ఇంజనీరింగ్ ప్రవేలాకు నిర్వహించిన ఏపిఈఏపిసెట్-24 కౌన్సిలింగ్ ప్రక్రియలో భాగంగా బుధవారం తొలివిడతలో సీట్లకేటాయింపును పూర్తిచేసినట్లు బుధవారం ఆమె ఒప్రకటనలో తెలిపారు. సీట్లు పొందిన విద్యార్దులు ఈనెల 24వతేదీలోపు తమకు నిర్దేశించిన కళాశాలలో అన్‌లైన్ రిపోర్టింగ్‌తోపాటు, వ్యక్తిగతంగా కళాశాలలో నమోదును పూర్తిచేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రవేశపరీక్షలో అర్హత పొందిన 1,86,031 మందిలో తొలివిడత కౌన్సిలింగ్ కోసం 1,28, 619మంది విద్యార్దులు నమోదు చేసుకోగా ధృవీ కరణ పత్రాల తనిఖీ అనంతరం 1,28, 065మంది అర్హత సాధించారని చెప్పారు.

# అక్రమ మైనింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

## - కలెక్టర్ మోహన్ సగిలి



మైనింగ్ జరుగుతున్న ప్రాంతంలో కలెక్టర్

**తూర్పుగోదావరి గోదావరి జిల్లా బ్యూరో జూలై 17 ప్రభాతవార్త:** అనుమతులు లేకుండా అక్రమ మైనింగ్ కార్యకలాపాలను నిర్వహించేవారిపై ఖఠిన చర్యలు తీసుకోవటం జరుగుతాందని షాన్ మోహన్ సగిలి హెచ్చరించారు. బుదవారం గండేపల్లి మండలం సూరంపాలెం వద్ద ఉన్న రామేశంపేట గుండ్లమెట్ట ప్రాంతాలను జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి రెవిన్యూ, గనులు, విజిలెన్సు పోలీస్ శాఖల అదికారులతో కలిసి పరిశీలించారు. గుండ్లమెట్ట ప్రాంతంలో తవ్వకాలు జరిగిన ప్రాంతంలోనూ, జిరాయితీ భూముల వివరాలు, గతంలో ప్రభుత్వ అనుమతులు అక్రమంగా తరలిస్తూన్న మైనింగ్ అంశాలను కలెక్టర్ అదికారుల నుంచీ వివరాలు తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లా డుతూ అక్రమంగా పలు క్వారీలలో అనుమ తులు లేకుండా మైనింగ్ జరుగూన్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఇందుకు సంబందించి ఇప్ప టికే పలు వాహనాలు సీజ్ చేసామన్నారు.

# శ్రీకాళహస్తిలో మొహర్రం వేడుకలు, ముగిసిన నిమజ్జనం

**శ్రీకాళహస్తి,జూలై 17 ప్రభాతవార్త** శ్రీకాళహస్తిలో పది రోజుల పాటు జరిగిన పీర్లపండగ బుధవారం రాత్రి నిమజ్జనంతో ముగిసింది. బుధవారం పట్టణానికి చెందిన ముస్లింలు ముత్యాలమ్మగుడివీధిలోని బారాఇమాం మకాన్‌లో ఇస్తార్ విందులు జరుపుకున్నారు. గతంలో శ్రీకాళహస్తిలోని వీధి వీధిలో పీర్ల పండగను జరిపే వారు. ఇవి సంతాప దినాలు అయిన్పటికి అవగాహనా రాహిత్యంతో సంబరాలు జరుపుకునే వారు.ఏడవ రోజు ఏడు ప్రాంతాల్లోని పీర్లను ఊరేగింపులు జరిపే వారు. అన్ని ప్రాంతాలకు చెందిన పీర్ల మకాన్‌ల నిర్వాహకులు ముత్యాలమ్మగుడి వీధిలోని మకాన్ వద్దకు చేరుకొని అక్కడ నుంచి మేళ తాళాలు,మంగళవాయిద్యాలతో ఆట పాటలతో పూసల వీధి వరకు సాగించే వారు. పట్టణంలోని జయరామారావువీధిలోని పూసల వీధిలో రెండు చోట్ల,ముత్యాలమ్మగుడి వీధిలో మూడు చోట్ల,కుమారస్వామి తిప్పలో మూడు చోట్ల గాంధీవీధి, బహాదూరుపేటలో ఒక్కొక్క చోట,దర్గా మిట్టలో ఒక చోట ప్రతిష్టించి సంబరాలు జరుపుకునే వారు. ఏడవ రోజు ఊరేగింపులు, ఎనిమిది, తొమ్మిదవ రోజు అగ్నిగుండ ప్రవేశం కార్యక్రమాలను నిర్వహించే వారు. పదవ రోజు నిమజ్జనం జరిపే వారు. ఇస్లాం మతం విధానాలకు సంబంధించి అవగాహన లేనపుడు కొన్ని కార్యక్ర మాలు నిర్వహించే వారు. చేయకూడని వ్ న్ ం ల ం , ఆ చా ం వ్యవహారాలను అచరించే వారు. అయితే ఇస్లాం మతం, ఆ మత వ్యాప్తి కోసం మహమ్మద్ ప్రవక్త ఆచరించిన విధానాలపై అవగాహన కల్పించటంతో పరిస్థితుల్లో మార్పు వస్తుంది. వాస్తవంగా మొహరం అంటే ఇస్లాం మతం కోసం ఆశువులు బాసిన హసన్, హుసేన్‌ల సంస్మర్ణార్ధం జరిపే ప్రార్థనలు. అయితే దానిని అవగాహన లేని రోజుల్లో సంబరాలు జరిపే వారు. కానీ నేడు యువకుల్లో అవగాహన పెరిగింది. ఇస్లాం మతం ఏం చెబుతుంది? ఈ మత వ్యాప్తి కోసం మహమ్మద్ ప్రవక్త కృషి పట్ల అవగాహన కల్గుతుంది. మత పెద్దలు కల్పిస్తున్నారు. దాంతో మార్పు వస్తుంది. అయితే ఇంకా పాత నెల్లూరు బస్టాండు, పూజల వీధి, దర్గా మిట్ట ప్రాంతాల్లో పీర్లపండను ఘనంగా నిర్వహిస్తున్నారు.



శ్రీకాళహస్తిలో పీర్లను ప్రతిష్టించిన దృశ్యం: ఉపవాసదీక్ష ముగింపు సందర్భంగా ఇఫ్తార్ చేస్తున్న ముస్లింలు

# తిరుమల సమాచారం

## 24న తిరుమలలో పల్లవోత్సవం



**తిరుమల,జులై 17ప్రభాతవార్తప్రతినిధి:** మైసూరు మహారాజు జన్మించిన ఉత్తరాభాద్ర నక్షత్రం పురస్కరించుకుని ఈనెల 24వతేదీ పల్లవో త్సవం తిరుమలలో జరగనుంది. ఆరోజు సాయంత్రం సహస్రదీపాలంకారసేవ అనం తరం శ్రీదేవిభూదేవిసమేత మలయప్ప స్వామి ఊరేగింపుగా కర్నాటక సత్రానికి వేంచేపు చేస్తారు. అక్కడ కర్నాటక రాష్ట్రప్రభుత్వ ప్రతినిధులు, మైసూరు సంస్థానం ప్రతినిధులు స్వామిఅమ్మవార్లకు ఆహ్వానం పలికి ప్రత్యేక హారతి సమర్పిస్తారు. మైసూరు మహారాజు జ్ఞాపకార్థం దాదాపు 300 సంవత్సరాల నుండి తిరుమలలో పల్లవోత్సవం జరుగు తోంది. స్వామి అమ్మవార్లలకు పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి భక్తులకు పంపిణీ చేస్తారు.

## మొగలిచెర్ల దత్తక్షేత్రంలో 21న గురుపౌర్ణమి మహోత్సవం

**తిరుపతి,జులై 17ప్రభాతవార్తప్రతినిధి:** గురు పౌర్ణమి మహోత్సవం సందర్భంగా ఈనెల 21వతేదీ ఆదివారం నెల్లూరుజిల్లా లింగసము ద్రం మండలం మొగలిచెర్లగ్రామం లోని అవ ధూత దత్తాత్రేయస్వామి మందిరంలో విశేష పూజలు జరుగుతాయి. ఆరోజు ఉదయం 5 గంటల నుండి 7గంటల వరకు దత్తాత్రేయ స్వామి విశేష సుప్రభాతసేవ, ఉదయం 7గంటల ఉండి రాత్రి 8గంటల వరకు దత్తాత్రేయస్వామి అంతరాలయ ప్రత్యక్ష దర్శనం ఉంటాయి. అంతేగాక గురుపౌర్ణమి సందర్భంగా ఆ రోజు ఉదయం 9.30గంటల నుండి మధ్యాహ్నం 1.30గంటల వరకు దత్తహోమం ,ఉత్సవమూర్తికి అభిషేకాలు జరుగుతాయి.

ఈహోమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొనదలచిన భక్తులు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ 9908973699 ,9948742865నంబర్లకు సంప్రదించాలని కోరారు. 21వతేదీ మధ్యాహ్నం, రాత్రికి మందిరం వద్ద భక్తులకు అన్నప్రసాద వితరణ జరుగుతుంది.

## ప్రధాని మోడీ పాలనలో ప్రజలు సంతోషం

### - కేంద్రమంత్రి ఎస్‌పి సింగ్‌బాగల్



**తిరుమల,జులై 17ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రం లోని ఎన్‌డిఎ ప్రభుత్వం, ప్రధాని మోదీ పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలు మరింతగాచేరువవుతున్నాయని, అన్ని వర్గాల ప్రజలు సంతోషంగాఉన్నారని కేంద్రమంత్రి ఎస్‌పి సింగ్‌బాగల్ తెలిపారు. శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## టిడిపి కూటమి ప్రభుత్వంతో రాష్ట్రానికి మంచిరోజులు:మంత్రి కొల్లురవీంద్ర



**తిరుమల,జులై 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో టిడిపి కూటమి ప్రభుత్వంలో మంచి రోజులు వచ్చాయని, రాష్ట్రం మరింత అభివృద్ధిదిశగా అడుగులు వేస్తోందని రాష్ట్రగనులు,ఎక్సైజ్‌శాఖమంత్రి కొల్లురవీంద్ర తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్రానికి మంచిరోజులు వచ్చాయని అన్నారు. బుధవారం ఉదయం తిరుమలకు చేరుకున్న మంత్రి కొల్లు రవీంద్ర ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. మంత్రి వెంట తిరుపతి ఇన్‌ఛార్జి సుగుణమ్మ ఉన్నారు.

## వెంకన్న ఆశీస్సులతో తెలుగుప్రజలకు మంచిజరగాలి



**తిరుమల,జులై 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు ఆనందంగా ఉండాలని, అందరికీ మంచిజరగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలంగాణా ప్రముఖులు తెలిపారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్‌లో తెలంగాణా బిఆర్‌ఎస్ మాజీమంత్రి గంగుల ప్రభాకర్,బిసి సంఘం నాయకుడు,ఎంఎల్‌సి కృష్ణయ్య వేర్వేరుగా శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వేదపండితులువేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దళారులపై ఉక్కుపాదం - భక్తుల భద్రతకు ప్రాధాన్యతనివ్వండి

### - టిటిడి విజిలెన్స్‌తో సమన్వయం: నూతన ఎస్పీ సుబ్బరాయుడు

**తిరుమల,జులై 17ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తులను మోసగించే దళారులపై ఉక్కుపాదం మోపాలని, భక్తులకు దర్శనం, వసతి కల్పన పారదర్శకంగా అందుకునేలా పోలీసులు కూడా తగిన సహకారం ఇవ్వాలని తిరుపతి జిల్లా నూతన ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు సూచించారు. భక్తుల భద్రతతోబాటు నేరాలనియంత్రణ, ఆలయ రక్షణపై టిటిడి విజిలెన్స్‌తో సమన్వయం చేసుకుని పనిచేయాలని నిర్దేశించారు. దేశం నలుమూలల నుండి తిరుమలకు భక్తులు వస్తుంటారని, వారితో పోలీసులు గౌరవంగా మాట్లాడి, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. పిక్‌ప్యాకెట్ నేరగాళ్ళు, సెల్‌ఫోన్ దొంగలు,తల్లిదండ్రులను ఏమార్చి పిల్లలను అపహరించే వారిపై గట్టి నిఘా పెట్టి కట్టడి చేయాలన్నారు. తిరుపతి జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎల్.సుబ్బరాయుడు ఆకస్మికంగా తిరుమలలోని పోలీసు కాంప్లెక్స్‌లో ఉన్న 1టౌన్, 2టౌన్, క్రైమ్ పోలీసుస్టేషన్‌లను, కమాండ్ కంట్రోల్ రూమ్ పనితీరును తనిఖీ చేశారు. తిరుమల ఆలయం పరిసరాల్లో దళారులు, హాకర్లు ,అనధికారికంగా ఉండకుండా చూడాలని ఆదేశించారు.

పోలీసు సిబ్బంది పనితీరును సమీక్షించి, భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మరింద కట్టుదిట్టంగా విధులు నిర్వహించేలా చూడాలని సిఐలు విజయకుమార్, సత్యనారాయణకు ఎస్పీ ప్రత్యేకంగా సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో తిరుమల అదనపు ఎస్పీ విమలకుమారి, డిఎస్పీ శ్రీనివాసాచారి ఉన్నారు.

వార్త

విశ్వవిద్యాలయాల్లో చదివినవారు, పట్టాలు పుచ్చుకున్నవారు మాత్రమే విద్యావంతులు కారు. గడ్డుకాలంలో తొణకనివారు, ఏకాంతంలో సైతం ఆనందంగా ఉండేవారు, సామాజిక వ్యవహారాల్లో తెలివిగా ఉండేవారు కూడా విద్యావంతులే.

-లావోసు

# సంక్షేమం పేరుతో సంక్షోభం వద్దు!


దొరతనంబునందు, దొంగతనంబునందు భాగ్యవంతుడికి ఏదైనా బాధ లేదు అన్నారు వెనుకటికి ఎవరో. ఏ సందర్భంలో ఎంతకాలంక్రితం చెప్పారో కానీ ఇందులో చాలా అర్థంఉంది. అంతకు పూర్వం కూడా శ్రీనాథ కవి సిరిగలవానికి ఎందరు భార్యలున్నా పర్వాలేదు కానీ బిచ్చమెత్తుకునేవాడు నీకెందుకు ఇద్దరు భార్యలని ఏకంగా పరమశివుడినే ప్రశ్నించాడు. అప్పుడే కాదు నేడు కూడా లక్ష్మీ కటాక్షం లేకపోతే జీవనం సాగించడం ఎంత దుర్భరంగా ఉంటుందో వేరే చెప్పాల్సిన పనిలేదు. వ్యక్తికానీ, కుటుంబం కానీ ప్రభుత్వం కానీ ఆదాయం లేకుండా నడపడం, నడవడం సాధ్యం కాదనేది జగమెరిగిన సత్యం.అందులోనూ ప్రజా సంక్షేమమే ధ్యేయమని చెప్పుకుంటూ నిరుపేద బలహీన, బడుగు వర్గాల అభ్యున్నతికి వేలాది కోట్ల రూపాయలు పలు పథకాల ద్వారా వెచ్చిస్తున్న ఈ రోజుల్లో నిధులు ఎంత అవసరమో ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు. అందుకోసం ప్రజల మీద భారం వేయక తప్పదు. ఇందులో మరో అభిప్రాయానికి తావులేదు. నిధుల సమీకరణ లేక పన్నులు తప్ప మరోమార్గం లేదని అందరికి తెలిసిందే. అధికారంలో ఎవరున్నా ఏదోఒక రూపంలో ప్రజల వద్ద నుంచి డబ్బులు వసూలు చేయాల్సిందే. అది సరిపోనప్పుడు అప్పుల బాట ఉండనే ఉన్నది. మరికొన్ని సందర్భాల్లో కేంద్రం ఇచ్చే గ్రాంట్లపై కూడా ఆధారపడవచ్చు. ఇందులో ప్రధానంగా పన్నుల రాబడే ముఖ్యమని చెప్పొచ్చు. అయితే పన్నులు వేసేందుకు ఒక పద్ధతి ఉండాలి. విధానం ఉండాలి. ఎన్ని పన్నులు వేసినా, మరే రూపంలో నిధులు సేకరించే ప్రయత్నం చేసినా ప్రజలకు అందువల్ల కష్టనష్టాలు ఉండకూడదు. మోయలేని భారం కాకూడదు. అందుకే చెప్తారు పిల్లి తన పిల్లలను తీసుకువెళ్లినట్లుగా ప్రజల పట్ల పాలకుల వ్యవహారం ఉండాలంటారు. కిందపడకుండా నోటితో పట్టుకొని ఒక చోట నుంచి మరొక చోటకు పరుగెడుతూ తన పిల్లలను తీసుకువెళుతుంది పిల్లి. ఆ పిల్లలు ఏ పరిస్థితిల్లోనూ పిల్లి నోట్లో నుంచి కిందపడవు. అలాని పిల్లల శరీరంపై గాట్లు కూడా కన్పించవు. ప్రభుత్వం ప్రజలపై వేసే భారం అలా ఉండాలి. కానీ ప్రస్తుత పరిస్థితి అలాలేదు. పన్నులు వేసేకొద్దీ ధరలు పెరుగుతాయి. జిఎస్టీ అన్నా, మరే రూపంలో ఏ వస్తువులపై పన్నులు వేసినా ఎన్ని వంకలు తిరిగినా కావడి ఇంటికి చేరుతుందన్నట్లే ఈ భారమంతా చివరకు ప్రజలపైనే పడుతుంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశ వ్యాప్తంగా పన్నులు ఏ మేరకు వేశారో, ఫలితంగా ధరలు ఏ స్థాయిలో పెరిగాయో చెప్పాల్సిన పనిలేదు. అదుపు లేకుండా పెరిగిన ఈ ధరలతో ముఖ్యంగా నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలు విలవిల్లాడిపోతున్నారు. రాబడులు ఎంత పెంచినా, ఖర్చులకు సరిపోవడం లేదు. ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకోకుండా ఇష్టానుసారంగా వ్యయం చేస్తుండడంతో అప్పుల బాట పట్టక తప్పడం లేదు. ఓట్ల కోసం సీట్ల కోసం అధికారం కోసం జనాకర్షణ పథకాలు కోకొల్లలుగా ప్రకటిస్తున్నారు. అవన్నీ పూర్తి చేయాలంటే ఎన్ని లక్షల కోట్లు అవసరమవుతాయో ఆలోచించడం లేదు. ఎక్కడెక్కడ పన్నులు పెంచి ఆదాయాన్ని పెంచుకోవాలనే ఆరాటమే తప్ప ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి ఆలోచించడం లేదు. ఈ ఆదాయాన్ని పెంచుకునేందుకు అన్ని మార్గాలను పాలకులు నిత్యం అన్వేషిస్తున్నారు. ముఖ్యంగా ఎక్సైజ్ ఆదాయమే తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ ఖజానాకు ప్రధాన ఆర్థిక వనరుగా మారిపోయింది. యేడాదియేడాదికి ఈ ఆదాయాన్ని పెంచుకుంటూ పోతున్నారు. ప్రభుత్వం రూపొందించే మద్యం విధానాలతో ఆదాయం పెరుగుతుండవచ్చు. కానీ అంతిమంగా సమాజంపై పడుతున్న దుష్ప్రభావం అంతాఇంతా కాదు. తాగుడు మూలంగా రహదారి ప్రమాదాలు, మహిళలపై అఘాయిత్యాలు, గృహ హింస,లైంగిక వేధింపులు హత్యలు లాంటి నేరాలు అంతులేకుండా పెరిగిపోతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో రోడ్డు ప్రమాదాలనే తీసుకున్నా యేడాదికి పదిహేనువేల మందికిపైగా అసువులు బాస్తున్నారు. మరో యాభైవేల మందికిపైగా క్షతగాత్రులవుతున్నారు. అందులో కొందరు వికలాంగులుగా మారుతున్నారు. మహిళలపై అత్యాచారాలు, వేధింపులు తదితర నేరాలు అదుపు లేకుండా పెరిగిపోతున్నాయి. చట్టాలు ఎన్ని తెచ్చినా, మరెంత మంది అధికారులను నియమించినా ఇవి ఆగడం లేదు. ఈ ప్రమాదాల్లో కానీ, అటు నేరాల్లో కానీ నిందితులైనవారిలో అధికశాతం మద్యం మత్తులో ఉండి చేసినవారేననేది అధికారరికార్డులే వెల్లడిస్తున్నాయి. మరొక పక్క ఎన్నో లక్షల కుటుంబాలు ఈ మద్యానికి బానిసై రోగపీడితులై మంచానికే పరిమితమై కృంగికృశించి అసువులు బాస్తున్నారు. ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యాన్ని పాలకులు పెంచి పోషించడం ఆదాయం కోసం ప్రజలతో తాగించడం ఎంతవరకు సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి.మద్యనిషేధం ఎన్నికల నినాదంగానే మిగిలిపోతున్నది. మరొకపక్క నాటుసారా తెలుగు రాష్ట్రాల్లో విజృంభిస్తున్నది. అన్నింటికంటే ముఖ్యంగా ఈ నాటుసారాయే ప్రజారోగ్యానికి తీవ్ర హాని కల్పిస్తున్న విషయం డాక్టర్లు కూడా ధృవీకరిస్తున్నారు. ఇక ఖర్చులు తగ్గించుకునేందుకు ఏమాత్రం పొదుపు పాటించడం లేదు. ప్రభుత్వ పరంగాకూడా ఖర్చులు పెరుగుతూనే ఉన్నాయి. మరొక పక్క ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది కోట్లు అప్పులు తెచ్చారు. వడ్డీకే వేలాది కోట్ల రూపాయలు చెల్లిస్తున్నారు. అప్పులు తీర్చే ఆలోచనలో ఉన్నట్లు కన్పించదు. ఏదిఏమైనా ఒకపక్క ప్రజాసంక్షేమం అంటూ మరొక పక్క ప్రజలను ఆర్థికంగా, ఆరోగ్యపరంగా సంక్షోభంలోకి నెట్టడం ఏమాత్రం సమంజసం కాదు.

బుర్రలో ఎన్నో విషయాల్ని నింపి గందరగోళం చేసేది విద్యకాదు. వ్యక్తిలో శీలాన్ని పెంపొందించి, జీవితాన్ని తీర్చిదిద్దుకునే అవగాహన కలిగించేదే నిజమైన విద్య.



సిసిరో

మనిషి పరిపూర్ణత అతని ఆస్తులలో ఉండదు. అతని స్వభావంలో ఉంటుంది.



ప్లినీ

# అవరోధాలు దాటుకొని 'అమరావతి' వైపు..

**లక్ష్య దృష్టిని మరల్చే ఎత్తుగడలో చిక్కుకోకుండా ఉండటమే నాయకుడి లక్షణం. అధినేతకు సహకరించడం పార్టీ నాయకుల కార్యకర్తల బాధ్యత. నిజంగానే 1995 చంద్రబాబు 2024లో వేగంగా అన్నిరంగాలలోనూ పరిగెత్తుతున్నారు. ఆయన వేగానికి అవరోధాలు కల్పించకుండా అడ్డుపడకుండా ఉంటేచాలు అమరావతి, పోలవరం ప్రాజెక్టులే కాదు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భారతదేశంలో అభివృద్ధి సాధిస్తున్న మొదటి రాష్ట్రాల వరుసలో ముమ్ముందు నిలపగలరు. సహకరించడం అందరివంతు. ఫలితం బంగారు పళ్లెంలో ఎపి ప్రజలకు అందించడం ముఖ్యమంత్రి చంద్రబాబు వంతు.**



రావులపాటి సీతారాంరావు

పోలవరం ప్రాజెక్టు నిర్మాణమే గాకుండా అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా తీర్చిదిద్దే ప్రధాన బాధ్యత కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు భుజస్కంధాల మీద ఉంది. 2014 సంవత్సరంలో ముఖ్యమంత్రి కాగానే క్రిష్ణానది పక్కనే అందమైన రాజధానిని నిర్మించేందుకు దాదాపు 30వేల ఎకరాలను స్వచ్ఛందంగా రైతులు ఇవ్వడం వల్ల సమీకరించగలగటం ఒక ఎత్తయితే, సింగపూర్ ప్రభుత్వంతోపాటు కొన్ని సంస్థల సహకారంతో పర్యావరణంతోపాటు,ఆర్థిక, సంపద, సౌకర్యవంతమైన జీవన విధానాన్ని సమకూర్చాలనే దృఢసంకల్పంతో అప్పుడు పదవిలోకి రాగానే అన్ని ప్రయత్నాలు చేశారు. రాష్ట్ర శాసనసభ ఆమోదం కూడా అమరావతే రాజధాని నగరంగా పొందటమే కాకుండా దాదాపు 220 స్క్వేర్ కి.మీ.లలో ఆర్థిక నగరం, నాలెడ్జి నగరం, ఆరోగ్య నగరం, స్పోర్ట్స్ నగరం, సాంస్కృతిక నగరం, ఎలక్ట్రానిక్స్ నగరం, టూరిజం నగరం లాంటివి నిర్మించటానికి బృహత్తర ప్రణాళికలతో అన్నీసిద్ధం చేసుకొని, సెక్రెటేరియట్, అసెంబ్లీ, హైకోర్టు, ఆల్ఇండియా సర్వీసు ఆఫీసర్లు నివాసాలు, గవర్నమెంటు ఉద్యోగుల భవనాలు, సి.ఆర్.డి.యే లాంటి వ్యవస్థలను కూడా నెలకొల్పగలిగారు. సరైన ప్రణాళికలతో విజన్ డాక్యుమెంట్‌ను కూడా సిద్ధపర్చారు. రైతుల దగ్గర తీసుకున్న భూములకు బదులుగా, వారికి కొంత ఏన్యుయిటీ పేమెంట్, నివాసాల కమర్షియల్ ప్లాట్లు, మరికొన్ని సదుపాయాలు కూడా ఇస్తామని అప్పటి చంద్రబాబు ప్రభుత్వం హామీ ఇచ్చింది. అన్ని విధాల రైతులకు భూమిని ఇచ్చిన వారికి లాభం చేకూర్చడానికి రాజధాని నిర్మాణానికి నడుం కట్టి కొంత మేరకు పనులు చేస్తున్నదశలో,2019లో అప్పటి ప్రభుత్వం ఓడిపోవడం వల్ల దిగిపోవల్సివచ్చింది. కొత్త ప్రభుత్వం అమరావతిని రాజధాని కాకుండా మూడు రాజధానుల పథకం అమలు చేయడానికి తలపెట్టడంతో అంతకు మునుపు జరిగిన నిర్మాణాలు ఆగిపోయాయి. కేంద్రవ్యవస్థలు, కార్పొరేట్ సంస్థలు అన్నీ వెనక్కిపోయాయి. రైతులు బజారున పడి అనేక రకాల ఉద్యమాలు చేపట్టారు. ప్రతిపక్షాలు అమరావతిని రాజధానిగా సపోర్టు చేసినా వైయస్ఆర్‌సిపి ప్రభుత్వం మూడు రాజధానులకే కట్టుబడి ఉండటమే కాకుండా కోర్టులలో ఈ సందర్భంగా వ్యాజ్యాలను కూడా ఎదుర్కోవలసి వచ్చింది. దానితో రాజధాని వ్యవహారం ముందుకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. 2024 కొత్త ప్రభుత్వం కూటమి ఆధ్వర్యంలో చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కావడంతో రాజధాని అమరావతి అనే తేల్చిచెప్పి నిర్మాణాన్ని త్వరితగతిన సాగించడానికి పూనుకున్నారు. అయితే అప్పటి ప్రభుత్వం జరుగుతున్న నిర్మాణాలు ఆపేయడంతో నిర్మాణ దశలో ఉన్న పనులు ఖర్చు మరింతగా పెరిగింది. చాలావరకు డ్యామేజీ అయిన నిర్మాణాల ఖర్చు సహజంగానే ఇబ్బడి ముబ్బడి అయింది. ప్రస్తుతం చంద్రబాబు ఎంత వేగంగా రాజధాని నిర్మాణం పూర్తి చేయాలనుకున్నా వనరులను తిరిగి సమకూర్చుకోవడంతోపాటు పెట్టుబడిదారుల నమ్మకాన్ని తిరిగి పొందటం అత్యవసరంగా మారింది. అయిదు సంవత్సరాలలో అతి ముఖ్యమైన నిర్మాణాలు ఛాలెంజీగా మారిపోయాయి. వివిధ మార్గాలలో పనులను చేయసాగుతేనే ఫలితాలు వస్తాయి. జరగాల్సిన పనులు ఏవిధంగా ముందుకు తీసుకెళ్లాలనే స్పష్టమైన ప్రణాళిక మొదటి అవ



సరంగా మారింది. అధికార యంత్రాంగానికి స్పష్టమైన విధుల ఆదేశంతో పాటు ఆర్థిక వనరులు కూడా సమకూర్చాలి. కేంద్రం గ్రాంట్స్ అప్పులు, ఇన్వెస్టర్స్, సహకారం అన్నిట్లోనూ స్పష్టత వచ్చి అమలు చేయగలిగినప్పుడే ప్రభుత్వం రూపకల్పన చేసే రాజధాని నిజరూపంలో,అయిదుసంవత్సరాలలోపు సాక్షాత్కరించే అవకాశం ఉంది.ప్రస్తుతం అర్జెంట్‌గా అమరావతి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు ఒక రూపంఇవ్వాలి. గవర్నమెంటు కట్టడాలు, నివాస గృహాలు, బిజినెస్ నిర్మాణాలు అందుబాటులోకి తేవాలి. పట్టణం అభివృద్ధిని చూపించే విధంగా త్వరితగతిన ఒక రూపు తేగలిగితే పరిశ్రమలు, వాటంతట అవే వస్తాయి. ఇన్వెస్టర్లకు విశ్వాసం కుదిరితే అమరావతిని వారు తప్పక అభివృద్ధి చేయడానికి నడుం బిగిస్తారు. అయితే కేపిటల్ సిటీ నివాస యోగ్యంగా ఉండటానికి గృహ సౌకర్యం, విద్యా సౌకర్యం, పార్కులు ఆహ్లాదకరమైన వాతావరణం ఒకటేమిటీ అన్నీ ఉండక తప్పదు. ముఖ్యంగా ఉపాధి అవకాశాలు మెండుగా రాజధాని ఇవ్వగలుగుతేనే అమరావతి ప్రయోజనకారిగా ప్రజలందరినీ ఆకర్షిస్తుంది. బహుళ సంఖ్యలో ప్రజలందరూ ఆమోదించినప్పుడు ఆర్థికంగా రాజధాని స్వయం ప్రతిపత్తిని ఏర్పరుచుకోగలుగుతుంది. అనుభవజ్ఞుడైన చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఇవ్వన్నీ రెట్టించిన ఉత్సాహంతో సాధించగలరు. కానీ అధికారుల తోడ్పాటు, ఆర్థిక వసతులు, కేంద్ర ప్రోత్సాహం, న్యాయపరంగా లిటిగేషన్లు ఉత్పన్నం కాకుండా ఉండే అదృష్టం, వేగవంతమైన నిర్మాణాలకు న్యాయనిపుణుల సలహాలు ఉండటం ఒక ఎత్తు. ప్రజలు ఇతోధికంగా ముందుకొచ్చి ఈసారి అమరావతి నిర్మాణం చేజారిపోనివ్వకూడదనే దృఢ సంకల్పంతో చంద్రబాబు ప్రభుత్వానికి అరమరికలు లేకుండా అన్ని విధాలా సహకరించడం మరో ఎత్తుగా భావించాలి. ఈసారి పార్టీ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యకర్తలకు ఆమోదయోగ్యంగా ఉండే కొన్ని ఆచరణాత్మక ఆదేశాలు పార్టీకార్యకర్తల సమావేశంలలో నిజాయితీతోపాటు క్లారిటీతో ఇవ్వగలుగుతున్నారు.కూటమి స్నేహం దృఢతరంగా ఉండేందుకు అందరికృషి అవసరం అని నొక్కి చెప్పడంతోపాటు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కూ, ఆ పార్టీ కార్యకర్తలకు తనతో, పార్టీతో మంచి అవినాభావ సంబంధం ఏర్పరచడంలో కృతకృత్యులయ్యారు. బిజెపి విషయంలో కేంద్రంలోని ముఖ్యనాయకులను తరచూ కలుస్తూ స్నేహ బంధాన్ని దృఢపరుస్తున్నారు.ప్రభుత్వం ఒక గాడిలో పడాలంటే ఏమేమీ కావాల్నో అభ్యర్థించడంతోపాటు ఆ విషయాలను మీడియాపరంగా ప్రజల దృష్టికి తెస్తున్నారు. విభిన్నమైన విషయాల మీద శ్వేతపత్రాలు గణాంకాలతో ప్రజల ముందుకు తేవటం వల్ల, కేవలం మాటలనే విమర్శలుగా మల్చుకోవటం లేదు. అప్పటి అధికార పక్షం చేతల వల్లనే పెక్కు అవరోధాలు అభివృద్ధి పరంగా ఏర్పడ్డాయని సాక్ష్యాధారాలతో ప్రజలకు విషయాలను తేటతెల్లం చేస్తున్నారు. ప్రజల్లో కొన్ని రోజుల తర్వాత సహజంగా రాబోయే ద్వైదీభావాలు ఈ ప్రయత్నాలకు అడ్డుకట్టవేయడానికిఆస్కారం ఉంది. అమరావతి నిర్మాణం పూర్తి కావడానికి కూటమిలోని పార్టీలతోపాటు ప్రతిపక్షం సహజంగానే ఏర్పరిచే అనుమానాలను ఎప్పటికప్పుడు తొలగించుకుంటూ ముందుకు వెళ్తేనే రాజధాని అనుకున్న విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తుంది.కార్యకర్తలు,అధికారంలోకి వచ్చాం గదా అని ప్రత్యర్థుల మీద దాడులు ఎట్టి పరిస్థితులలోనూ తలపెట్టకూడదని హెచ్చరించడం ఒక గొప్ప నాయకుడి లక్షణంగా ఉదహరించక తప్పదు. చట్టప్రకారమే ఏది చేసినా అన్న విధానం స్పష్టపరచటం వల్ల పథ నిర్దేశం చేసినట్లయింది. ఏదో సామెత మాదిరి అసలుపోయి కొసరు మిగలకూడదు. లక్ష్య దృష్టిని మరల్చే ఎత్తుగడలో చిక్కుకోకుండా ఉండటమే నాయకుడి లక్షణం. అధినేతకు సహ కరించడం పార్టీనాయకుల కార్యకర్తల బాధ్యత.నిజంగానే 1995 చంద్రబాబు 2024లో వేగంగా అన్నిరంగాలలోనూ పరిగెత్తుతున్నారు. ఆయన వేగానికి అవరోధాలు కల్పించకుండా అడ్డుపడకుండా ఉంటేచాలు అమరావతి, పోలవరం ప్రాజెక్టులే కాదు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భారతదేశంలో అభివృద్ధి సాధిస్తున్న మొదటి రాష్ట్రాల వరుసలో ముమ్ముందు నిలపగలరు. సహకరించడం అందరివంతు.ఫలితం బంగారు పళ్లెంలోఎపి ప్రజలకు అందించడం ముఖ్యమంత్రి చంద్రబాబు వంతు. ●

# విద్యాహక్కు పరిరక్షణ అందరి బాధ్యత

సంగన భట్ల రామ కిష్టయ్య

విద్యను పొందడం మాత్రమే హక్కు కాదు. సరైన ఉపాధ్యాయుడి వద్దవిద్యను అభ్యసించడం కూడాహక్కే. కాలం ఎంతగా మారినా మన సమాజం ఉత్తమ ఉపాధ్యాయులను అధికంగా తయారు చేయలేకపోతుందనేది సత్యం. సాధారణ ఉపాధ్యాయుడు పాఠాల్నిబోధిస్తాడు. మంచి ఉపాధ్యాయుడు వాటిని వివరిస్తాడు. ఉత్తమ ఉపాధ్యాయుడు విశదీకరిస్తాడు. గొప్ప ఉపాధ్యాయుడు స్ఫూర్తిని అందిస్తాడు. గురువులలో బోధనతోనే విద్యార్థులు ప్రపంచాన్ని తెలుసుకుంటారు. ఉన్నత వ్యక్తులుగా ఎదుగుతారు. ప్రపంచంలో సుమారు 80కోట్ల మంది నిరక్షరాస్యులు ఉండగా అందులో 23.8 కోట్ల మంది మనదేశంలోనే ఉన్నట్లు వెల్లడైంది. ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది ప్రసిద్ధ గురువులు ఉన్నారు. న్యూటన్, పైథాగరస్, సర్వేపల్లి రాధాకృష్ణన్ మొదలైన వారు ఆదర్శంగా నిలిచారు. విశ్వామిత్రుడు, సాందీపుడు, పరశురాముడు, ఆది శంకరాచార్యులు, ద్రోణాచార్యులు, పరమహంస మొదలైన వారంతా పేరొందిన గురువులు. విద్యఅనే ఆస్తిని సమానంగా పంచగలశక్తి ఒక ఉపాధ్యాయుడికే ఉంది. ప్రజాదరణ, అపారమైన గౌరవం ఉన్న కారణంగానే ఎంతో మంది ఉపాధ్యాయులు నాయకులయ్యారు. వీరిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సిన వారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. ఒక అధ్యాపకుడు భారతదేశానికి రాష్ట్రపతిగా పనిచేసిన ఘనత ఆయనకే చెల్లింది. ఆయన పుట్టిన రోజును మనదేశంలో ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటాం. ప్రఖ్యాత శాస్త్రవేత్త అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా పదవీకాలం ముగియగానే చెన్నైలోని అన్నా విశ్వవిద్యాలయంలో అధ్యాపకుడిగా చేరారు. బోధన చేస్తూనే ఆయన తుదిశ్వాస విడిచారు. యావత్ ప్రపంచానికి ఆయన గొప్ప సందేశాన్ని అందించారు. జ్ఞానసముపార్జన గురువు బోధన వలనే సంపూర్ణంగా సిద్ధిస్తుంది. 'గు' శబ్దంధకారే స్యాత్, 'రు' శబ్దంతి నిరోధతః' అంధకార నిరోధితం గురురిత్య బిదీయతే. అనే ఆర్యుల మాటలను పరికించి చూస్తే 'అజ్ఞానమనే అంధకారాన్ని పారద్రోలి జ్ఞానమనే కాంతులను వెలిగించే వారినే నిజమైన గురువులుగా భావించవచ్చు. నీతివంతమైన జీవనానికి అలవాటుపడే విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్దగలగాలి. సమాజాలు మారొచ్చు. సిద్ధాంతాలు మారొచ్చు. కానీ విద్యార్థి ఉపాధ్యాయుల మధ్య సంబంధం శాశ్వతమైనది.ఈవిషయాన్ని యువ ఉపాధ్యాయులు గుర్తుంచుకోవాలి. విద్యార్థుల భవిష్యత్‌పైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది.సమాచారం అందివ్వడంతోనే ఉపాధ్యాయుడి పాత్ర ముగియదని నిజానికి ఉపాధ్యాయుడు రకరకాల నైపుణ్యాల్ని విద్యార్థులకు అందించవలసి ఉంటుందని కొఠారి కమిషన్ పేర్కొంది. జాతి నిర్మాణంలో తల్లిదండ్రుల తర్వాత కీలకపాత్ర పోషించేది గురువే అవుతాడు. అనేక మంది గురువులు విద్యార్థుల మదిలో ప్రముఖస్థానాన్ని ఏర్పరుచుకున్నారు.తల్లిదండ్రుల తరువాతి స్థానం గురువుదే అని స్పష్టం చేశారు.ఉపాధ్యాయవృత్తిలో అడుగు పెట్టేవారు తమ వృత్తిని ప్రేమించే లక్షణం కలిగిఉండాలి. తాము భావి పౌరులను తీర్చిదిద్దుతున్నామనే భావన ఉండాలి. విద్యార్థి ఎగిరే గాలిపటమయితే దానికి ఆధారమైన దారం గురువు. ఉపాధ్యాయులు తమ మేధోసంపత్తిని పెంపొందించుకోవాలి. తమ జీవిత కాలంలో కనీసం నాలుగు తరాల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గమనించాలి. వృత్తి నైపుణ్యాల పెంపు, కంప్యూటర్ వినియోగం, డిజిటల్ లిటరసీ కార్యక్రమాలను నిర్వహించాలి.బాలబాలికల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కృషిచేయాలి. ఉపాధ్యాయుడు తన బోధనా పద్ధతుల్ని పునఃసమీక్షించుకొని తదనుగుణంగా విద్యార్థులను నవసమాజానికి అందించాలి. ఒకప్పుడు గుమస్తాలను తయారు చేసే విధంగా విద్యాలక్ష్యం ఉండేది. నేడు సామాజిక ప్రాధాన్యతలు మారిపోయాయి. దేశానికి పరిశోధకులు కావాలి.వ్యక్తుల స్వభావాన్ని, సామర్థ్యాన్ని,వారి భవిష్యత్తును తీర్చిదిద్దే పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని ప్రవచించిన అబ్దుల్‌కాలం పలుకులకు సార్థకత చేకూర్చాలి. నేటి యువ ఉపాధ్యాయులు అందుకు కంకణబద్ధులై వృత్తిని నిబద్ధతతో నిర్వర్తించాలి. ●

# ప్రజావాక్కు



### బదలీలపై పునరాలోచన చేయాలి

సాధారణ బదలీల్లోభాగంగా తెలంగాణ ప్రభుత్వం వివిధ పెద్ద, మధ్యతరగతి దేవాలయాల్లో సేవలు అందిస్తున్న పూజారులను,అర్చకులను ఎక్కువ కాలం పనిచేసిన దేవాలయం నుండి ఇతర దేవాలయాల్లోకి బదలీ చేయాలని నిర్ణయించడం అంత సమంజసం కాదు. ప్రతి దేవాలయ రోజువారీ పూజలకు ప్రత్యేకత ఉంటుంది. బాగా తెలిసి, అనుభవం ఉన్న పూజారులే పూజలు మంచిగా నిర్వహించగలరు. బదలీపై వచ్చిన వారికి దేవాలయానికి సంబంధించి అంత గొప్ప పరిజ్ఞానం ఉండకపోవచ్చు. సరైన పరిజ్ఞానం లేక పూజలు చేస్తే మూల విరాట్టుకు న్యాయం జరగదు. భక్తులు కూడా తృప్తి చెందరు. అందుచేత మిగతా సిబ్బందిని బదలీ చేసి పూజారులను, అర్చకులను బదలీల నుండి మినహాయింపు ఇవ్వాలి. తాజా వార్త ప్రకారం తెలంగాణ హైకోర్టు వారి బదలీలపై స్టే విధించింది. ప్రభుత్వం మరొక్కసారి ఆలోచించాలి.

-డాక్టర్‌జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండజిల్లా

### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో మాలేరియా, డేంగీ, టైఫాడ్‌వంటివ్యాధులు ప్రజలను భయపెడుతున్నాయి. వర్షపు నీరు రోడ్లపై సైడ్ కాలువలలో నిలువ ఉండడంతో ఆ మురుగు నీటిపై దోమలు గుడ్లుపెట్టి ఎక్కువవపునరుత్పత్తి అయ్యేఅవకాశం ఉంది. సంబంధిత మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ డ్రైనేజీని క్లీన్ చేస్తూ బీచింగ్ పౌడర్‌చల్లుతూ దోమల మందు కొట్టాలి. అదే విధంగా మన పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరూ చూసుకోవాలి. ముఖ్యంగా పాతవస్తువులు, మొక్కల కుండీలలో వర్షపు నీరు నిల్వ లేకుండా ఇంటి యజమానులు చూడాలి. ప్రతి ఒక్కరూ కాచ్చివడపోసిన నీటినే తాగాలి.

-మిద్దె సురేష్,నాగర్ కర్నూల్‌జిల్లా

### ముందడుగు వేయాలి

ప్రపంచ ఆహార కార్యక్రమం అంచనా ప్రకారం78.3 కోట్ల మంది తీవ్రస్థాయి క్షుద్బాధను అనుభవిస్తున్నారు. మరో వైపు పెద్దమొత్తంలో ఆహారం వృథాఅవుతుంది. చెత్తకుండీలకు చేరిపోతుంది. మిగిలిపోతున్న ఆహారాన్ని అన్నార్తులకు చేరవేయడం ద్వారా ఆహార వృధాను అరికట్టడంతోపాటు ఆకలి బాధలను గణనీయంగా తగ్గించవచ్చు.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### రాయితీలు కల్పించాలి

మార్చి2020లో కొవిడ్-19కు ముందు,భారతీయ రైల్వే సీనియర్ సిటిజన్‌లు, ప్రభుత్వ గుర్తింపు పొందిన జర్నలిస్టులకు రైలు ఛార్జీలపై యాభై శాతం రాయితీని అందించింది. కోవిడ్ మహమ్మారి సమయంలో అన్ని రకాల రాయితీలను రైల్వేశాఖ తొలగించేసింది. కరోనా నుంచి కోలుకొని సాధారణ పరిస్థితులు నెలకొన్న ఈ రాయితీని మాత్రం కేంద్రప్రభుత్వం ఇంకా కొనసాగించలేదు. ఈరాయితీ అనేది దురంతో, శతాబ్ది, జనశతాబ్ది, రాజధాని మెయిల్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు వర్తించేది. టికెట్ ఛార్జీలో పురుషులకు 60యేళ్లు దాటితే 40 శాతం డిస్కౌంట్, మహిళలకు 58 ఏళ్లు దాటితే 50 శాతం డిస్కౌంట్ లభించేది. కరోనా మహమ్మారిసమయంలో ఈడిస్కౌంట్ తొలగించినప్పటి నుంచి తిరిగి రాయితీ ఇవ్వాలనే వినతులు పెరుగుతూ వస్తున్నాయి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### రోడ్ల ఆక్రమణలను అరికట్టాలి

మున్సిపల్ పట్టణాలలో ప్రధాన రోడ్లకు ఇరుపక్కల పండ్ల వ్యాపారులు, ఇతర చిరుత వ్యాపారులు వ్యాపారాలు నిర్వహిస్తూ తీవ్రమైన ట్రాఫిక్ సమస్యకు కారమణమవుతూ ఉన్నారు. ఇదిలావుంటే గృహాల యజమానులు కొందరు రోడ్ల వెంటనే తాగు నీటి నల్లా గుంటలు, సంపులు నిర్మిస్తున్నారు. మరికొందరు రోడ్ల వెంట కార్లు నిలుపుతుండడంతో రోడ్ల విస్తీర్ణం తగ్గి తీవ్రమైన ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడుతున్నాయి. రోడ్ల విస్తీర్ణం తక్కువగా ఉన్న చోట్ల రోడ్డుపక్కల కార్ల షెడ్లు నిర్మించకుండా చూడాలి. ఇంటి ముందర రోడ్లపై నల్లా నీటి సంపులు నిర్మించకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలి.లేకపోతే తీవ్రమైన ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. కనుక రోడ్ల ఆక్రమణలను జరగకుండా చూడాలి.

-తోట యోగేందర్, మిర్యాలగూడ, నల్గొండజిల్లా

### తారతమ్యాలు తొలగించాలి

ల్యాండ్‌సీలింగ్ యాక్ట్ లాగా సాలరీ సీలింగ్ యాక్ట్ ప్రభుత్వాలు చేయాలి. ఉద్యోగులకు జీతం,పనికికూలి, ఫ్యాక్టరీలో పనిచేసిన వారికి వేతనం ఉంటుంది. రాజకీయ నాయకులకి వేతనాలు, జీతాలు పెన్షన్లుఎందుకు? ప్రజాధనం దుర్వినియోగం అవుతూ ఉన్నది. డబ్బులు ఎక్కువై చాలా మంది రియల్ ఎస్టేట్ కంటే కాంక్రీట్ ఫారెస్ట్ పెంచేస్తూఉన్నారు.పేదవాళ్లకి ఇల్లులు గవర్నమెంట్ కడుతుంది.అసలీ పేదవాళ్లని, పెద్దవాళ్లని పెంచి పోషిస్తున్నది మధ్యతరగతివాళ్లే.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

ఎడిట్ పేజీకి..


ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఆదాయ అసమానతలు తగ్గేదెన్నడు?



డాక్టర్ ఎనుగొండ నాగరాజనాయుడు

నూటనలభైనాలుగు కోట్ల జనాభాలో 11శాతం ప్రజలు అంటే 16 కోట్ల మంది ప్రజలు పేదరికంలో ఉన్నారని ఒక అంచనా.అయితే మన స్థూల జాతీయోత్పత్తి ప్రకారం తలసరి ఆదాయం 2400డాలర్లు. అంటే సుమారు రెండు లక్షల రూపాయలు. ఆ మేరకు అందరూ దేశంలో ఆదాయాలు పొందడం లేదు. అందుకే 80 కోట్ల మందికి ఉచితంగా ఐదు కిలోల బియ్యం ఇస్తున్నారు. పేదలు అయితేనే కదా. పేదరికం గురించి మాట్లాడే వారే లేరు. పేదరికపు లెక్కలు అసలే లేవు. దేశంలో ఉన్నత ఆదాయ వర్గాల వారికి ఒకే ఒక శాతం దగ్గర 40 శాతంపైగా దేశ సంపద ఉందని మరొక అంచనా. ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారమైతే ఉన్న ఆదాయ వర్గాల 10 శాతం జనాభా దగ్గర 77 శాతం జాతీయ సంపద ఉన్నది. ఆదాయాలు అందరికీ సమానంగా అందడం లేదు. పెరుగుతున్న ఆదాయాలను పేదలు పొందలేకపోతున్నారు. ఇలా పేదలు ఆదాయాసమానతలతో పేదరికంతో నిరుద్యోగంతో ఉన్నది ఎవరు? వెనుకబడిన కులాలే కదా. వారి ఆర్థిక పరిస్థితులు తెలుసుకోవాలంటే కులగణన అవసరమే కదా.లేకపోతే ఆదాయ అసమానతలు పేదరికాన్ని ఎలాతొలగించగలవు. అనేక గణాంక వివరాల ప్రకారం కులసంఘాల ప్రకారం దేశంలో 80శాతం జనాభా ప్రభుత్వ రాయితీలతో అభివృద్ధిలోకి రావాలని తాపత్రయపడుతున్నారు. లోపభూయిష్టమైన వృద్ధి ఫలితం ఇది. ప్రభుత్వ ఉద్యోగాలు గణనీయంగా తగ్గి పోయాయి. పేదరికం పెరిగిపోయింది. కులాల గణాంకాలు లేకపోతే పేదరికం నిరుద్యోగాన్ని అంచనా వేయలేం. చక్ర వ్యూహంలో చిక్కుకున్న అభిమాన్యులాగా ప్రభుత్వం గతి ఇటు రాజ్యాంగం అటు ప్రజాస్వామ్యం వైఫల్యంతో దేశంలో 80 శాతం మంది తమను ఆదుకోవాలని అంటున్నారు. ప్రజల్లో ఈ దుస్థితి మార్చాలి. కులం వర్గం ఒకటిగా ఉన్నా మన సమాజాన్ని సమసమజంగా ఎలా మార్చేది? నిలువునా చీలిన సమాజాన్ని సమాంతర పరిచేదెవరు? కులాల సామాజిక ఆర్థికస్థితులు తెలియకుంటే ప్రభుత్వాలు చేపట్టే పథకాలు ఉపాధి అవకాశాలు ఎలా పేదలకు చేరు తాయి. కులగణన ఓబిసి రిజర్వేషన్ పెంపు 2024లోక్‌సభ ఎన్నికల్లో జాతీయ అంశాలుగా మారాయి.కులం అనేది సామాజిక వర్గం.అది వెనుకబడినదైతే ఆర్టికల్ 16(4) ప్రకా రం వెనుకబడిన కులంగా ప్రభుత్వం గుర్తించాలి.ఆర్టికల్ 15(4), 15(5) ప్రకారం సామాజికంగా విద్యాపరంగా వెనుక బడిన వారిని షెడ్యూల్ కులాల,తెగలకన్నా వేరేగా గుర్తించి వారికి ప్రభుత్వాలు సహాయ సహకారాలు అందించి అభివృద్ధి పరచాలి. వెనుకబడిన కులాలను గుర్తించడం లెక్కించడం



రాజ్యాంగ పరిధిలోనిదే అని అనుకొని అభివృద్ధి పథంలో నడిపించాలి. అందుకే కులాల సెన్సెస్ లేదా జనాభా లెక్కలు వారి విద్యాఉద్యోగ ఆదాయ రాజకీయ తదితర అంశాలు పరిశీలనను ఎప్పటికప్పుడు చేయాలి. యాభై శాతం రిజర్వేషన్లకు పరిమితి కావాలా ఎక్కువశాతం జనాభా పేదరికంలో ఉంటే యాభై శాతం రిజర్వేషన్లు పెంచాలి కదా? అందరూ నేడు రాజాజ్యాంగం గురించి మాట్లాడుతున్నారు. భారత రాజ్యాంగంలోని 39వ సూత్రం ప్రకారం పాలకులు పౌరులకు తగిన జీవనాధారం కల్పించాలి.కొందరు మాత్రమే కోటీశ్వరులుగా ఎందుకు మిగిలినారు. నిరుపేదలకు నిరుద్యోగులుగా చాలీచాలని ఆదాయాలతో బతకడమే కష్టంగా ఎందుకు ఉన్నదో తెలుస్తున్నా పాలకులు పట్టించుకోకపోవడం రాజ్యాంగ ఉల్లంఘన కదా? ఆకలి ఎక్కువగా ఉన్న దేశాలలో హంగర్ ఇండెక్స్‌లో 125 దేశాలలో 111వ స్థానం మనది. ప్రభుత్వాలు అన్నివర్గాల వారికి ప్రతినిధులుగా ఉన్నారా? లేదా ధనికులకేనా? అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని భారత రాజ్యాంగంలోని 17వ సూత్రం చెబుతుంది. 23,24 సూత్రాలలో దోపిడీ ఉండకూడదని చెబుతుంటే దేశంలో ఇంత ఆదాయ అసమానతలు ఎందుకు ఉన్నాయి.ఉన్నత ఆదాయ వర్గాలవారి ఒక శాతం జనాభా దగ్గర 40 శాతం పైగా జాతీయ సంపద ఉంటే అల్పాదాయ వర్గాల యాభై శాతం జనాభా దగ్గర 15శాతం జాతీయ ఆదాయం కూడాలేదు. సగం జనాభా పేదరికంలో ఉన్నారు. 47వ సూత్రం ప్రకారం దేశంలో పౌరులందరికీ పౌష్టికాహారం లభించే విధంగా చూసే బాధ్యత ప్రభుత్వానిదే. మనదేశంలో 70 శాతం మంది పౌష్టికాహార లోపంతో ఉన్నారు. పౌష్టిక ఆహార లోపంతో 40 శాతం పిల్లలు బాధపడుతున్నారు. భవిష్యత్తులో వీరు దేనికి ఉపయోగపడతారో తెలియనిస్థితి. దీనికి అంతా కారణం ఆదాయ అసమానతలు. సంపద కొంత మంది చేతుల్లో కేంద్రీకరణ జరగడం, ఆదాయ అసమానతల రీత్యా 146 దేశాలలో మనదేశం 123వది. ప్రజల కనీస అవసరాలని తీర్చే విధంగా పాలన చేసేదే రాజ్యం.కులమతాలకు తావులేని వాదంప్రజలు నిర్ణీత ప్రాంతం ప్రజానాయకులు ప్రభుత్వ యంత్రాంగం పరిపాలన ఇంతేకదా స్టేట్ అంటే. స్టేట్ అంటే నిర్దిష్ట సమాజ రాజకీయ వ్యవస్థ పరిపాలన విధానాలు చట్టాలద్వారా అందరికీ క్షేమం అందించేదే రాజ్యం పరిపాలన ఎలా చేయాలనేదే ముఖ్యం అంటు రాచరిక వ్యవస్థకు ఇటు కమ్యూనిస్టు వ్యవస్థకు మధ్యమార్గమే ఇప్పటిప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థ. ఇదే నేడు మనుగడలో ఉంది.లాభాన్ని ఉద్దేశించి ప్రభుత్వాలు ఎప్పుడూ పెట్టుబడులుపెట్టవు. ఉద్యోగాలు కల్పించేందుకు ఆదాయాలు పెరిగేందుకు ఆర్థిక వృద్ధి సాధించేందుకు సంక్షేమ రాజ్యాన్ని సాధించేందుకు మాత్రమేనని పాలకులు గమనించాలి.ఇలా శతాబ్దాలుగా ప్రభుత్వాలు తమ దిశ దశ మార్చుకుంటూ ప్రజలను కాపాడుకుంటూ సంక్షేమ రాజ్యంగా మారాయని మరువరాదు. పాలకులు ఎప్పుడూ ప్రజల కోసం పనిచేయాలి.బడుగు,బలహీన వర్గాలుగా ఎవరున్నారో అనేది తెలుసుకోవాలంటే కులగణన తక్షణ అవసరం. అప్పుడు పేదలేవరో తెలుస్తుంది. తద్వారా ఉత్పత్తి పద్ధతులు ఎంపిక చేయాలి. ఆ విధంగా పెట్టుబడులు పెట్టాలి. తద్వారా ఆదాయ కల్పనలు జరగాలి. అదే సంక్షేమ రాజ్యం. ●

july 18MN 5 PG-GNT.qxd:july 18MN 5 PG-GNT.qxd 01/01/01 8:31 AM Page 1



# గుంటూరు వార్త

# ఘనంగా తొలి ఏకాదశి పర్వదినం

## - త్రికోటేశ్వరుని చెంతకు తరలివచ్చిన భక్తజనం: ప్రత్యేక పూజలు




నరసరావుపేట, జూలై17 ప్రభాతవార్త : మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండలో ఏకాదశి పర్వదినం భక్తజన రంజకంగా సాగింది. త్రికోటేశ్వరస్వామిని దర్శించుకు నేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు స్వామివారి వద్దకు వచ్చారు. అదే విధంగా రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల నుండి యాత్రికులు కోటప్పకొండకు తరలివచ్చారు. ఏకాదశి పర్వదినం రోజున శెలువు కలిసి రావడంతో పెద్ద





సంఖ్య లో కుటుంబ సమేతంగా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. పవిత్రమైన తొలి ఏకాదశి రోజున స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తే దైవ ఆశీస్సులు అందుతాయనే నమ్మకంతో వేల సంఖ్యలో భక్తులు ఆయా కార్యక్రమాల్లో పాలొ ్నన్నారు. అదే విధంగా కొండ పై భాగంలో ఉన్న పర్యాటక కేంద్రంలో పిల్లల రాజ్యం, కాలిందిమడుగు, జింకల పార్కులు, నెమళ్ళ పార్కులు, అక్వేరియం, కుందేళ్ళ పార్కు, బ్రహ్మ విష్ణు, ముగ్గురు అమ్మల విగ్రహాల వద్ద, గణనాధుని విగ్రహం వద్ద భక్తుల సందడి అధికంగా కనిపించింది. ప్రైవేట్ వాహనాలు, ఆర్టీసీ వాహనాలు ప్రయాణికులను కోటప్పకొండకు తరలించాయి.





బుధవారం న్యూఢిల్లీలోని 1 జన్‌పథ్‌లో సిఎం అధికారిక నివాసంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న సిఎం చంద్రబాబునాయుడు. తన ఛాంబర్‌లో ఆశీన్నులైన సిఎం చంద్రబాబునాయుడు (అమరావతి, ప్రభాతవార్త ప్రతినిధి)


పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
... విశ్వాసానికి మరో పేరు !

CIRCLE SASTRA CENTRE
27-33-40, 1వ ఫ్లోర్, గూడవల్లి వారి వీధి, బీసెంట్ రోడ్డు క్రాస్, గవర్నర్‌పేట, విజయవాడ - 520002.

డిమాండ్ నోటీసు

(ఋణగ్రహీత/హామీదారుకు 60 రోజుల నోటీసు)

టు: తేది. 11-07-2024

**శ్రీ గుర్రం విజయభాస్కర్ రెడ్డి,** ఫ్లాట్ నెం.101, శ్రీవారి ఎన్‌క్లేవ్, ఎఇసిఎస్ లే అవుట్, ఎ-బ్లాక్, కుందనహల్లి, బెంగళూరు - 560037. **శ్రీ గుర్రం రవి శంకర్ రెడ్డి,** పాత డోర్ నెం.13-8-93, 7వ లైన్, కొత్త డోర్ నెం.13-8-96, గుంటూరివారి తోట, గుంటూరు - 522001. **శ్రీమతి గుర్రం శివ పార్వతి,** పాత డోర్ నెం.13-8-93, 7వ లైన్, కొత్త డోర్ నెం.13-8-96, గుంటూరివారి తోట, గుంటూరు - 522001. **శ్రీమతి కొండా శాంతి శ్రీ,** పాత డోర్ నెం.13-8-93, 7వ లైన్, కొత్త డోర్ నెం.13-8-96, గుంటూరివారి తోట, గుంటూరు - 522001. **శ్రీ గుర్రం విజయ భాస్కర్ రెడ్డి,** పాత డోర్ నెం.13-8-93, 7వ లైన్, కొత్త డోర్ నెం.13-8-96, గుంటూరివారి తోట, గుంటూరు - 522001. **శ్రీ గుర్రం విజయ భాస్కర్ రెడ్డి,** కేరాఫ్ : మయూరి లాడ్జి, డి.నెం.13-8-179, 13-8-179బి, పాత వార్డు నెం.8, కొత్త వార్డు నెం.13, బ్లాక్ నెం.1, కొత్తపేట పోస్ట్, ఎపిఎస్ఆర్‌టిసి బస్ స్టేషన్ ఎదురుగా, గుంటూరు - 522001. **శ్రీమతి గుర్రం శివ పార్వతి,** భర్త : లేటు మోహన్ కృష్ణ, ఫ్లాట్ నెం.203, సాయికృప అపార్ట్‌మెంట్, 6వ లేన్, మెయిన్ రోడ్డు, గుంటూరు - 522006. **శ్రీ గుర్రం రవి శంకర్ రెడ్డి,** తండ్రి: జి. మోహన్ కృష్ణారెడ్డి, ఫ్లాట్ నెం.203, సాయికృప అపార్ట్‌మెంట్, మెయిన్ రోడ్డు, దేవాపురం, గుంటూరు - 522002. **శ్రీ గుర్రం విజయభాస్కర్ రెడ్డి,** తండ్రి: గుర్రం మోహన్ కృష్ణారెడ్డి, ఫ్లాట్ నెం.5ఎ, వింటేజ్ ప్రైజ్, 674, సి బ్లాక్, కుందన్‌హల్లి, బెంగళూరు నార్త్, బెంగళూరు, కర్ణాటక - 560037. **శ్రీ గుర్రం రవి శంకర్ రెడ్డి,** కేరాఫ్ : మయూరి లాడ్జి, డి.నెం.13-8-179, 13-8-179బి, పాత వార్డు నెం.8, కొత్త వార్డు నెం.13, బ్లాక్ నెం.1, కొత్తపేట పోస్ట్, ఎపిఎస్ఆర్‌టిసి బస్ స్టేషన్ ఎదురుగా, గుంటూరు - 522001. **శ్రీమతి గుర్రం శివ పార్వతి,** కేరాఫ్ : మయూరి లాడ్జి, డి.నెం.13-8-179, 13-8-179బి, పాత వార్డు నెం.8, కొత్త వార్డు నెం.13, బ్లాక్ నెం.1, కొత్తపేట పోస్ట్, ఎపిఎస్ఆర్‌టిసి బస్ స్టేషన్ ఎదురుగా, గుంటూరు - 522001. **శ్రీమతి కొండా శాంతి శ్రీ,** కేరాఫ్ : మయూరి లాడ్జి, డి.నెం.13-8-179, 13-8-179బి, పాత వార్డు నెం.8, కొత్త వార్డు నెం.13, బ్లాక్ నెం.1, కొత్తపేట పోస్ట్, ఎపిఎస్ఆర్‌టిసి బస్ స్టేషన్ ఎదురుగా, గుంటూరు - 522001. **శ్రీ గుర్రం విజయభాస్కర్ రెడ్డి,** నెం.126, 1వ ఫ్లోర్, 2ఇ క్రాస్, ఫైర్ స్టేషన్ ఎదురుగా, ఓఎమ్‌బిఆర్ లే అవుట్, బాన్సవాడి, బెంగళూరు - 560043.

**డియర్ సర్ / మేడమ్,**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (SARFAESI) యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు.**

విషయం: శ్రీ గుర్రం విజయ భాస్కర్ రెడ్డి, కస్టమర్ ఐడి : **FWS006545**, శ్రీ గుర్రం రవి శంకర్ రెడ్డి, కస్టమర్ ఐడి :**U12816220**, శ్రీమతి గుర్రం శివ పార్వతి, కస్టమర్ ఐడి :**U12816231**, శ్రీమతి కొండా శాంతి శ్రీ, కస్టమర్ ఐడి : **U12816234**, వారు అకౌంట్ నెం. **0514210307481** ద్వారా మా యొక్క గుంటూరు (051420) బ్రాంచ్ నుండి లోన్ పొందియున్నారు.

మా పంజాబ్ నేషనల్ బ్యాంక్, గుంటూరు (051420) బ్రాంచ్ నుండి మీరు దిగువ పేర్కొన్న ఋణసౌకర్యములు పొందియున్నారు.

| వ.నెం | సౌకర్యం | పరిధి (రూ.) | 30-06-2024 నాటికి మొత్తం బకాయి (రూ.) |
|---|---|---|---|
| 1 | 0514210307481- ODMIP - MSME LOANS AGAINST IP | 50,00,000.00 | 50,41,501.25 |
| మొత్తం | | 50,00,000.00 | 50,41,501.25 |

రిజర్వు బ్యాంకు వారి మార్గదర్శకాల ప్రకారం సదరు బకాయి వాయిదాలు/వడ్డీ/అసలు చెల్లించుటలో విఫలమైనందున సదరు ఖాతాను **తేది.18.06.2024**న నిరర్ధక ఖాతాగా వర్గీకరించడమైనది. ఈ కారణం వలన పై ఖాతాలను కొనసాగించలేము. అందుచే మేము సదరు బకాయిలు చెల్లించవలెనని కోరుచున్నాము.

**తేది.30-06-2024** నాటికి బకాయి మొత్తము **రూ.50,41,501.25 పై** (అక్షరాల యాభై లక్షల నలభై ఒక్క వేల ఐదు వందల ఒక్క రూపాయల ఇరవై ఐదు పైసలు మాత్రమే) + **తేది.01.07.2024** నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. పై సౌకర్యాల యొక్క బకాయి సెక్యూర్డ్ అయ్యేందుకు మీరు దిగువ ఆస్తులు/ఎసెట్స్ తనఖా ద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఏర్పరచినారు.

**ఆస్తి వివరములు:**

ప్రైమరీ సెక్యూరిటీ : **రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1637/1990, తేది.06.03.1990 మరియు రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.3431/1994, తేది.31.05.1994 మరియు రిజిష్టర్డు రెక్టిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం.4830/2003, తేది.31.05.2003 ప్రకారం లేటు శ్రీ గుర్రం మోహన్ కృష్ణారెడ్డి, తండ్రి : జి. నాగిరెడ్డి, చట్టరీత్యా వారసులు గుర్రం విజయ భాస్కర్ రెడ్డి, శ్రీ గుర్రం రవి శంకర్ రెడ్డి, శ్రీమతి గుర్రం శివ పార్వతి, శ్రీమతి కొండా శాంతి శ్రీ వారి పేరున గల ఆస్తి :**

సమాన తనఖాలో గల గుంటూరు, కొత్త బస్ స్టాండ్ భవనం ఎదురుగా నిర్మించిన మయూరి లాడ్జి (ప్రస్తుతం మమత గ్రాండ్ గా పిలుస్తున్నారు), గుంటూరు వారి తోట వద్ద వార్డు నెం.13 (కొత్త), బ్లాక్ నెం.1, అసెస్మెంట్ నెం.12994, డోర్ నెం.13-8-179 & 13-8-179-బితో (కమర్షియల్ భవనం గ్రౌండ్ + 4 అప్పర్ ఫ్లోర్స్) కూడిన ఆస్తి.

**ఐటమ్-1:** గుంటూరు - విజయవాడ రోడ్డు పడమర వైపు, కొత్త ఆర్‌టిసి బస్ స్టాండ్ ఎదురుగా, ప్రస్తుతం మమతా గ్రాండ్ (పూర్వపు మయూరి లాడ్జి), గుంటూరు - విజయవాడ ఎన్‌హెచ్ 5 రోడ్డు, గుంటూరి వారి తోట, వార్డు నెం.1 (కొత్త), బ్లాక్ నెం.1, అసెస్మెంట్ నెం.12994, డోర్ నెం.13-8-179 & 13-8-179-బి, పాత వార్డు నెం.8, బ్లాక్ నెం.1, సర్వే నెంబర్ టి.ఎస్.నెం.4లోని పడమర వైపు 166 చ॥గ॥ల స్థల విస్తీర్ణం మరియు కమర్షియల్ భవనంతో గల యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు** : గుంటూరు - విజయవాడ మెయిన్ రోడ్డు ఎన్‌హెచ్-5, **దక్షిణం** : వినయాశ్రమమం యొక్క ఆస్తి మరియు ఈ ఆస్తి యొక్క ప్రహరీ గోడ, **పడమర** : ఉమ్మడి గోడ, **ఉత్తరం** : అబ్దుల్ మునాగ్ గారి మిగిలిన ఆస్తి & ఇతరుల మిగిలిన స్థలం.

**ఐటమ్-2:** గుంటూరు - విజయవాడ రోడ్డు పడమర వైపు, కొత్త ఆర్‌టిసి బస్ స్టాండ్ ఎదురుగా, ప్రస్తుతం మమతా గ్రాండ్ (పూర్వపు మయూరి లాడ్జి), గుంటూరు - విజయవాడ ఎన్‌హెచ్ 5 రోడ్డు, గుంటూరి వారి తోట, వార్డు నెం.1 (కొత్త), బ్లాక్ నెం.1, అసెస్మెంట్ నెం.12994, డోర్ నెం.13-8-179 & 13-8-179-బి, పాత వార్డు నెం.8, బ్లాక్ నెం.1, టి.ఎస్.నెం.4, అసెస్మెంట్ నెం.8682, డోర్ నెం.13-8-179లోని పడమర వైపు 154.50 చ॥గ॥ల స్థల విస్తీర్ణం మరియు కమర్షియల్ భవనంతో గల యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు** : గుంటూరు - విజయవాడ రోడ్డు, **దక్షిణం** : గుర్రం మోహన్ కృష్ణారెడ్డి గారి ఆస్తి, **పడమర** : వినయాశ్రమమం యొక్క ఆస్తి, **ఉత్తరం** : పెద్దన్న మరియు ఇతరుల ఆస్తి.

మేము మీకు **SARFAESI** (యాక్టు 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం ఈ నోటీసు జారీచేయుచూ మిమ్ములను మొత్తం బకాయి **తేది.30.06.2024** నాటికి **రూ.50,41,501.25 పై** (అక్షరాల యాభై లక్షల నలభై ఒక్క వేల ఐదు వందల ఒక్క రూపాయల ఇరవై ఐదు పైసలు మాత్రమే) + **తేది.01.07.2024** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ & ఇతర ఛార్జీలు పూర్తి చెల్లింపు తేదీ వరకు లెక్కించి ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలెనని కోరుచున్నాము. అట్లు చేయక విఫలమేనచో చట్టబద్ధంగా బ్యాంకుకు గల ఇతర అధికారములు ఉపయోగించుటతో పాటు SARFAESI యాక్టులో సెక్షన్ 13(4) లోని ఏదైనా లేదా అన్ని హక్కులు ఉపయోగించుటకు బ్యాంకు వారు నిర్ణయించినారు.

**సెక్యూర్డు బకాయి చెల్లించనట్లయిన బ్యాంకువారు చర్యలు తీసుకొనుటకు నిర్ణయించిన ఆస్తులు వివరములు పైన తెలుపబడినవి.**

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

దయచేసి గమనించవలసినది ఏమనగా సెక్షన్ 13(13) లోని నియమాల ప్రకారం మీరు నోటీసు స్వీకరించిన తదుపరి పై సెక్యూర్డు ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతరములు గా బదిలీచేయరాదు. అట్లు చేయుటకు బ్యాంకు అనుమతి తప్పనిసరి, దీనికి వ్యతిరేకంగా వ్యవహరించినచో సదరు యాక్టు ప్రకారం స్టాట్యూటరీ ఇంజంక్షన్/రిస్ట్రేయింట్ ఉపయోగించబడును.

ఏదైనా కారణంగా సెక్యూర్డు ఆస్తులను సాధారణ వ్యాపారం కాక వేరే విధంగా అమ్మిన / లీజుకి ఇచ్చిన దానివల్ల పొందిన సొమ్మును లేదా ఆదాయాలను బ్యాంకు డిపాజిట్/చెల్లింపులు చేయవలెను. అట్లు రాబట్టే సొమ్ములను ప్రత్యేకంగా ఖాతా నిర్వహించవలెను.

*** మాకు ఇతర సెక్యూర్డు ఆస్తుల పైకూడా చర్య తీసికొను హక్కు కలదు.**

*** దయచేసి ఈ నోటీసులోని డిమాండ్ ప్రకారం అనుసరించి మీకు ఇబ్బందిలేకుండా చూసుకోవలెను.** ఒకవేళ మీరు దీనికి వ్యతిరేకంగా వ్యవహరించినచో, తగిన చర్యలు తీసికొని మీ వద్ద నుండి బకాయి మొత్తం ఖర్చులు అయిన ఛార్జీలు అన్నీ రాబట్టుకొనబడును. దీనికి మీరు బాధ్యులు. ఈ నోటీసును ఎటువంటి పక్షపాతం లేకుండా, బ్యాంకువారు డిఆర్‌టి/కోర్టు వారి ఎదుట చట్టబద్ధంగా చర్యలు తీసుకొనుటకు గల హక్కులకు భంగం లేకుండాను జారీచేయబడినది.

తేది : 15-07-2024
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్


# పల్నాడుకే మణిహారంగా వినుకొండను తీర్చిదిద్దుతాం

వినుకొండ,జులై17,ప్రభాతవార్త: తొలిఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని వినుకొండ కొండపై కొలువుదీరిన గంగాపార్వతీ సమేత శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే భక్తులు కాలినడకన, ఆర్టిసి బస్సుల్లో ఘాట్‌రోడ్డు మార్గం ద్వారా కొండపై ఆలయానికి తరలివచ్చారు. పండగ సందర్భంగా స్వామివారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు,అర్చనలు,అభిషేకాలు నిర్వహించారు. కొండకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది, అసౌకర్యం కలుగకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు,తదితర నేతలు కొండపై స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వామివారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ప్రజలకు తిరునాళ్ళ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయా స్వచ్ఛంద సేవా సంస్థలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన

**కోటప్పకొండకు ధీటుగా అభివృఅభివృద్ధి చేయడమే ధ్యేయం**
**ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని ఎన్నటికీ ఒమ్ము చేయను: ఎమ్మెల్యే జీవి**

అల్పాహార,అన్నదాన స్టాల్స్‌ను ప్రారంభించారు.

**పుణ్యక్షేత్రంగా,పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే జీ.వీ**

తొలిఏకాదశి పండగ సందర్భంగా ప్రతి ఏటా జరిగే వినుకొండ తిరునాళ్ళకు ఎన్నడూ లేనంతగా ఈ ఏడాది జరిగిన తిరునాళ్ళకు జనం పోటెత్తారు. వినుకొండ తొలిఏకాదశి తిరునాళ్ళ విజయవంతం చేయాలని ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు గట్టి పట్టుదలతో భక్తులకు, తిరునాళ్ళకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాగం ద్వారా అన్ని ఏర్పాట్లు చేయడంలో సక్సెస్ అయ్యారు. స్వామివారిని దర్శించుకున ్న సందర్భంగా ఎమ్మెల్యే జీ.వీ మాట్లాడుతూ చారిత్రక ప్రాధాన్యత ఉన్న వినుకొండపై ఉన్న ఆలయాన్ని పుణ్యక్షేత్రంగా,పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్ది కోటప్పకొండకు ధీటుగా అభివృది ్ధ చేయడమే తన ధ్యేయమన్నారు. సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకొని వెళ్లి ఘాట్‌రోడ్డు నిర్మాణం పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు సమీకరిస్తామన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనప్పటికీ రామలింగేశ్వరస్వామి











ఆశీస్సులు,ప్రజల విశ్వాసంతో పూర్తి చేస్తామని మాట ఇచ్చారు. వినుకొండ ప్రాంత ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకం ఎన్నటికీ ఒమ్ముకాదన్నారు. వినుకొండ ప్రాంతాన్ని పల్నాడుకే మణిహారంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.

**అఖండజ్యోతిని దర్శించుకున్న లక్షల మంది భక్తులు:**

శాంతి ఆశ్రమ ట్రస్ట్ పూజ్య శ్రీ హిమాలయ గురుదేవులు ఆధ్వర్యంలో కొండపై నిర్వహించిన అఖండజ్యోతి ప్రజ్వలనంను లక్షల మంది భక్తులు దర్శించుకొని భక్తిపారవశ్యంలో మునిగి తరించారు. నర్సరావుపేట పార్లమెంట్ ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు, ఎమ్మెల్యే జీ.వీ, మాజీ ఎమ్మెల్యే మక్కెనలు అఖండజ్యోతిని వెలిగిం చారు. అఖండజ్యోతిని దర్శించుకోడం ఎంతో ఆనందంగా, అదృష్టంగా భావిస్తున్నామని భక్తజనసందోహం ఆత్మానందభరితులయ్యారు. తిరునాళ్ళలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అదరహో అనేలా అలరించాయి.

**పటిష్ట బందోబస్తు:**

తొలిఏకాదశి, మొహర్రం పండగలు ఒకే రోజు రావడంతో అటు హిందువులకు,ముస్లింలకు ఎటువంటి వివాదాలు, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా పోలీసు ఉన ్నతాధికారుల పర్యవేక్షణలో కొండపై,కొండ కింద, పట్టణంలో పటిష్ట పోలీసు బందోబస్తు నిర్వహించారు. చిన్నపాటి సమస్య కూడా లేకుండా ఎంతో అప్రమత్తంగా వ్యవహరించారు. వాహనాల పార్కింగ్, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకున్నారు.

# సాగర్ కుడి కాలువకు నీటి విడుదల

విజయపురిసౌత్, జులై 17 ప్రభాతవార్త: నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడి కాలువకు తాగునీటి అవసరాల కోసం బుధవారం నీటిని విడుదల చేశారు. ఇరిగేషన్ ఈఈ



శ్రీహరి కుడి కాలువ నాలుగు గేట్ల ద్వారా 2 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. రోజుకు 5,500 క్యూసెక్కుల చొప్పున 9 రోజులపాటు 4.5 టీఎంసీల నీటిని కుడి కాలువకు వదలనున్నారు. పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో తాగునీటి అవసరాలకోసం ఈ నీటిని విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు ఆదేశాల మేరకు కుడి కాలువకు నీటిని వదిలారు

## శ్రీసాయినాధ సన్నిదానంలో తొలిఏకాదశి వేడుకలు

గుంటూరు కల్చరల్,జూలై 17,ప్రభాతవార్త : స్థానిక విద్యానగర్‌లోని శ్రీసాయినాధ సన్నిదానంలో గురుపూర్ణిమ మహోత్సవాల్లో భాగంగా మూడవరోజు తొలిఏకాదశి కావడంతో సాయి సత్యవ్రతముతో వందలాది భక్తులు పాల్గొన్నారు. వ్రత కార్యక్రమాన్ని చంద్రశేఖర శర ్మ నిర్వహించారు.గురువారం ఏకదిన సాయిసచ్చరిత పారాయణం జరుగుతుంది. అఖండసాయి నామసప్తాహ సంకీర్తన మూడవ దినానికి చేరుకొంది.కార్యక్రమాలను ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు యడ్లపాటి అశోక్‌కుమార్, అధ్యక్షులు వడ్లమూడి శివరామకృష్ణయ్య,మొవ్వ సంజీవరావు తదితరులు పర్యవేక్షించారు.

# పిఎంటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం

గుంటూరు నగరపాలక సంస్థ,జూలై 17,ప్రభాతవార్త : మున్సిపల్ టీచర్స్ సమస్యల పరిష్కారానికి ప్రాతినిధ్యం చేయడానికి ఇచ్చాపురం, విజయనగరం, తాడేపల్లి గూడెం,భీమవరం,మచిలీపట్నం,గుంటూరు,తెనాలి,నెల ్లూరుల నుంచి రాష్ట్ర కార్యవర్గం సభ్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గానికి




ఎన్నిక జరిపారు.ఈ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగాయి.మరొకసారి ప్రొగ్రెసివ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సోమరౌతు శ్రీనివాసరావు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.తదుపరి తురిమెళ్ళ సత్యనారాయణ ఉపాధ్యక్షుడుగాను,జొన్నకూటి నీలిమా ప్రశాంతి మహిళా ఉపాధ్యక్షురాలు గాను,పోలిమెట్ల సుమంత్ రాష్ట ్ర ప్రధాన కార్యదర్శిగాను పల్లి మోహన్‌రావు,సహాయ కార్యదర్శి గాను చింతా కామేష్ ఆర ్థిక కార్యదర్శిగాను,రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగాను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సభ్యులు కరతాళ ధ్వనులు చేస్తూ ఆమోదం తెలిపారు.నూతన కార్యవర్గం ఎన్నిక సందర్భంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని నూతన రాష్ట్ర కార్యవర్గం కలిసి మున్సిపల్ టీచర్స్ సమస్యల పరిష్కారానికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.తదుపరి స్కూల్ ఎడ్యుకేషన్ కమీషనర్ విజయ రామరాజు,జేడి శ్రీరామలింగం ను కలిసి ప్రాతినిధ్యం చేయడం జరిగింది. అట్లే జిపిఎఫ్ ఖాతాల విషయమై ప్రిన్సిపాల్ అకౌంటెంట్ జనరల్ ఆఫీసర్ కార్యాలయంలో గౌరవ ఏజీవో ని కలవడం జరిగింది

# నాయకత్వ నైపుణ్యానికి నిండైన నిదర్శనం

## -కెనరా బ్యాంకు ఓఎ జనరల్ సెక్రటరీగా రవికుమార్: సత్కార సభలో ప్రముఖుల అభినందన



అమరావతి, జూలై 17, ప్రభాతవార్త ప్రతినిధి: బ్యాంకింగ్ రంగల్లఓ ఛాంపియన్ ఆఫ్ ఛేంజ్: ఎ రిమారకబుల్ యూనియన్ లీడర్‌గా కె.రవికుమార్ గణనీయమైన ప్రభావాన్ని చూపారు. 2021లో ఆయన సిబిఓఎలో అతిపిన్న వయస్సులోనే జనరల్ సెక్రటరీగా విశేష ఘనత సాధించారు. అదనంగా ఎఐబిఓసి ఇటీవల త్రైవార్షికంలో, ఆయన సీనియర్ వైస్ ప్రెసెడెంట్‌గా



ఎన్నికయ్యారు. పరిశ్రమలో ఆయన వేగంగా ప్రతిభాపాటవాలతో ఎదగటం ఆయన అంకిత భావానికి, నాయకత్వ నైపుణానికి నిదర్శనంగా పలువురు ప్రముఖులు ప్రస్తుతించారు. కాగా బుధవారం సిబిఓఎ విజయవాడ ఆధ్వర్యంలో రవికుమార్ సాధించిన విజయాన్ని పురస్కరించుకుని సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సమావేశానికి సిబిఓఎ ఉపాధ్యక్షుడు పి.రామప్రసాద్ అధ్యక్షత వహించారు. విజయవాడ సర్కిల్ ఆఫీస్ జిఎం పి.రవివర్మ, విజయవాడ ప్రాంతీయ కార్యాలయం ఎజిఎం జిఎన్‌బి ఆనంద్‌కుమార్‌లను సన్మానించారు. జెజిఎస్, సిబిఓఎ జీవన్ సత్య ప్రకాష్ ప్రారంభోత్సవ ఉపన్యాయం చేశారు. రవికుమార్ ఎఐబిఓసి త్రైవార్షిక సదస్సు కార్యక్రమాలను చర్చించారు. అనంతరం సమావేశంలో సిబిఓఎ ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యఅతిథులు జిఎం రవివర్మ, ఎజిఎం ఆనంద్‌కుమార్ తదితరులు సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా పదోన్నతి పొందిన రవికుమార్‌ను ప్రశంసించారు. ఎఐబిఓసిలో సిబిఓఎ పాత్రను అభినందించారు. మేనేజ్‌మెంట్‌కు సిబిఓఎ అందించిన మద్దతు మరియు రవికుమార్ నాయకత్వంలో సాధించిన విజయాలను పేర్కొన్నారు. సిబిఓఎ వైస్ ప్రెసిడెంట్ రామ ప్రసాద్ రవికుమార్ పదోన్నతిపై అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా రవికుమార్ కెనరా బ్యాంకులో తన ప్రయాణం గురించి పలు అంశాలను గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం తనకు లభిస్తున్న గుర్తింపు కేవలం కెనరా బ్యాంకు మద్దతు వల్లనే అని అన్నారు. రోజువారీ కార్యకలాపాల్లో సమగ్రత, అప్రమత్తత ప్రముఖ్యత, వర్తమానంలో జీవిచంటం ప్రాముఖ్యతల గురించి తెలిపారు. తనకు జరిగిన సత్కారం పట్ల అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో 150 మందికి పైగా సభ్యులు పాల్గొన్నారు.

july 18MN 6 PG-GNT.qxd:july 18MN 6 PG-GNT.qxd 01/01/01 7:33 AM Page 1



# పల్నాడు జిల్లా వార్త



## ఏకలవ్యుని జయంతి కార్యక్రమం

చిలకలూరిపేట, జులై17, ప్రభాతవార్త: పట్టణంలో ఏకలవ్యుని జయంతి కార్యక్రమాన్ని నాయకులు ఘనంగా నిర్వహించారు. బుధవారం నరసరావుపేట సెంటర్‌లో గల ఏకలవ్యుని విగ్రహానికి ఎపి గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భారీకేక్‌ను జాతీయ బీసి సంక్షేమ సంఘం ఉమ్మడి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు మద్దుల వెంకట కోటయ్య కట్‌చేసి, మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎపి గిరిజన సంఘాల ఐక్యవేదిన అధ్యక్షులు బి శ్రీను నాయక్ మాట్లాడుతూ విలువిద్యలో ఏకలవ్యునికి సాటిఎవరూ రాలేదని, అంతటి ఔన్నత్యం కలిగిన వ్యక్తి జయంతి కార్యక్రమం జరుపుకోవడం శుభపరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు కుంభ నాగేశ్వరరావు, ఎపి ప్రైవేట్ కాంపౌండర్స్, నర్సుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండ్రముట్ల నాగేశ్వరరావు, విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు తుర్లపాటి వెంకట నగేష్, నాయకులు బి చిన్ననాయక్, పాలపర్తి శ్రీనివాసరావు, దేవర డేవిడ్, బి రాంబాబు నాయక్, ఎమ్మార్పియస్ పట్టణ అధ్యక్షులు సలికినీడి నాగరాజు, మండల నాయకులు మొగిలి నాగార్జున, యం వెంకటేష్, ఆర్ శ్రావణ్‌నాయక్, ఆర్ సిద్దయ్య నాయక్, ఆర్ దుర్గానాయక్, మహేష్ నాయక్, కారుచోల గోపి తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా తొలిఏకాదశి వేడుకలు

యడ్లపాడు, జులై 17, ప్రభాతవార్త : మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని దేవాలయాలలో తొలిఏకాదశమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి దేవాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు భక్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ హరిహరక్షేత్రం అర్చకులు వివరిస్తూ అషాడ శుద్ద ఏకాదశమి రోజు శ్రీమహావిష్ణువు పాలసముద్రంలో శేషపాన్పుపై పవళించి తిరిగి కార్తీక శుద్ద ద్వాదశమి రోజన తిరిగి వస్తారని, దీనిని చాతుర్మాసం అంటారన్నారు. ఈ సమయంలో శ్రీమహావిష్ణువుకు ఏవ్రతం చేసినా ప్రీతికరమైనదేనన్నారు. దేవాలయాలలో ప్రత్యేకంగా స్వామివార్లను పూలతో అలంకరించారు. దేవాలయాలకు భక్తులువిచ్చేసి స్వామివార్లను దర్శించుకొని ప్రత్యేక అభిషేకాలను, పూజలను నిర్వహించారు.



## కొండవీడులో మొహరం ఉత్సవాలు

కొండవీడు(యడ్లపాడు) జులై 17, ప్రభాతవార్త : ఇమామ్ హుసేన్ సంస్మరణార్ధం ముస్లిం సోదరులు 10వ రోజు పవిత్రంగా జరుపుకొనే పెద్దషరగర్(ఊరేగింపు)మరియు అగ్ని గుండంలో నడక వంటి కార్యక్రమాలను ఘనంగా బుధవారం అర్ధ రాత్రి నిర్వహించారు. చారిత్రిక ప్రాధాన్యం కలిగిన కొండవీడులో పూర్వీకులు కాలం నుంచి మొహరంను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని తిలకించుటకు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొ న్నారు. మొహరం పండుగకు అత్యంత ప్రాధాన్యమిచ్చే షియా తెగకు చెందిన వారు ఇక్కడ అధికంగా ఉండటంతో ఇక్కడి ముస్లింలు ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా పూర్వీకుల అచారాలను భక్తి శ్రద్దలతో అచరించుతున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి భక్తులు ఇక్కడికి విచ్చేసి, పీర్లను దర్శించుకొని అగ్ని గుండంచుట్టూ ప్రదక్షిణలు చేసి తమ మొక్కులు తీర్చుకున్నారు. శనివారం సాయంత్రం ప్రారంభమైన కార్యక్రమాలు అసలి ఘట్టం శుక్రవారం తెల్లవారుజాము వరకు నిర్వహించారు. అగ్నిగుండములో పీర్లు పట్టుకొని విశాలంగా పరచిఉన్న నిప్పుల గుండములో ముజావర్లు ఉపవాసాలతో ఉండి హస్సేన్, హుస్సేన్‌లను స్మరిస్తూ పూలపాన్పుపై తిరుగాడినట్లు నడుచు దృశ్యాన్ని తిలకించుటకు అప్రాంతం అంతయు కిక్కిరిసిపోయింది. ముజావర్లతోపాటు మొక్కులు ఉన్న మరో కొంతమంది తిరిగారు. భారీగా ప్రజలు వచ్చి తిలకించినట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు. ఎటు వంటి అవాంచ్ఛనీయ సంఘటనలు జరుగకుండా గట్టి బందోబస్తు నిర్వహించామని ఎస్సై పి శామ్యూల్ రాజీవ్ కుమార్ తెలిపారు.





## భక్తిశ్రద్ధలతో మొహరం పండుగ

యడ్లపాడు, జులై 17, ప్రభాతవార్త : మండలంలోని పలుగ్రామాలలో మొహరం పండుగను ముస్లీం సోదరులు భక్తిశ్రద్దలతో నిర్వహించారు. యడ్లపాడు, వంకాయలపాడు, కారుచోల, తిమ్మాపురం, బోయపాలెం, కొండవీడు గ్రామాలలోని పీర్లచావడులలో పీర్లను ఉంచి రోజువారీ ప్రత్యేకకార్యక్రమాలను ముజావర్లు నిర్వహించారు. 11రోజులపాటు భక్తిశ్రద్దలతో నిర్వహించే పండుగను 10వరోజు అగ్ని గుండమును ఏర్పాటుచేసి పీర్లను చేతబూని తిరిగారు. భక్తులు అధికంగా పాల్గొని ఎవరికివారు తోచినట్లుగా నిప్పుల గుండముకు కట్టెలను సమకూర్చారు. చివరి రోజు గ్రామాలలో భారీ ఊరేగింపులు నిర్వహించారు.



## ప్రజలందరికీ సుఖ సంతోషాలు లభించాలి : మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట, జూలై 17 ప్రభాతవార్త : తొలి ఏకాదశి పర్వదినంతో నియోజకవర్గ ప్రజలందరికి సుఖ సంతోషాలు లభించాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు. బుధవారం ఆయన భగవంతునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మాట్లాడారు. తొలి ఏకాదశి పండుగ హిందువులకు ప్రముఖమైందని తెలిపారు. ఏడాదిలో అన్ని పండుగల కన్నా ముందుగా తొలి ఏకాదశి వస్తుందన్నారు. రాష్ట్ర ప్రజలతో పాటు నియోజకవర్గ ప్రజలందరూ త్రికోటేశ్వరుని చల్లని దీవెనలు అందుకోవాలని, రైతులకు సాగునీరు అందుబాటులోకి వచ్చి పాడి పంటలు లభించాలని భగవంతుణ్ణి వేడుకోవడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు.



## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజలకు మేలు : కొమ్మాలపాటి

నరసరావుపేట, జూలై 17 ప్రభాతవార్త : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, సియం చంద్రబాబు ల్యాండ్ టైటిలింగ్ రద్దు చేసి ప్రజలకు ఎంతో మేలు చేసిందని టిడిపి జిల్లాఅధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వైకాపా నాయకులు చేసిన భూదందాలను ప్రభుత్వంశ్వేత పత్రాంలో వివరాలు తెలిపిందన్నారు. గడిచిన ఐదేళ్ల కాలంలో 1,75000 ఎకరాల భూదందాకు వారు పాల్పడ్డారని ఆరోపించారు. జగనన్న హౌసింగ్ కాలనీలు ఎక్కడ ఏర్పాటు చేసుకోవాలో ముందే నిర్ణయించి అక్కడ భూములను తక్కువ ధరలకు ఆ పార్టీ నాయకులు కొనుగోలు చేసారన్నారు. సహజ వనరులైన ఇసుక, మట్టి ఇష్ణనుసారం దోచుకున్నారని తెలిపారు. గృహ నిర్మాణ శాఖకు సరఫరా పేరుతో 95లక్షల టన్నుల ఇసుకను బొక్కేసారన్నారు. గత ప్రభుత్వం చేసిన అక్రమాలను శ్వేత పత్రం రూపంలో ప్రజల ముందు ఉంచడమే కాకుండా అక్రమాలపై విచారణ సియం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం చేస్తుందని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు.

## ఏకాదశి రోజున ఉత్సాహంగా గిరి ప్రదక్షిణ

### - పాల్గొన్న ఎమ్మెల్యే అరవింద్‌బాబు, టిడిపి నాయకులు

నరసరావుపేట, జూలై 17 ప్రభాతవార్త : తొలి ఏకాదశి పర్వదినం మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండలో బుధవారం వైభవంగా జరిగింది. తెల్లవారుజాము నుండే భక్తులు వందల సంఖ్యలో కోటప్పకొండకు తరలివచ్చారు. గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే విధంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. పంచామృతాలతో త్రికోటేశ్వరస్వామికి నిర్వహించిన తొలి పూజా కార్యక్రమాన్ని భక్తులు తిలకించారు. అదే విధంగా ధ్యానశివుడు, నాగేంద్రస్వామి పుట్ట, గొల్లబామ గుడి, పాత కోటయ్యస్వామి ఆలయం, మెట్ల మార్గంలోనూ భక్తులు సందడి చేశారు. కాళిందిమడుగు, జూ పార్కుల వద్ద ఉత్సాహంగా కుటుంబసభ్యులతో పిల్లలు సంతోషంగా తొలి ఏకాదశి పర్వదిన వేడుకల్లో పాల్గొన్నారు. మెట్ల మార్గంలోనూ పూజాధి కార్యక్రమాలను నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళా భక్తులు పొంగళ్ళు పొంగించి స్వామివారికి నైవేద్యం సమర్పించారు. ప్రత్యేక పూజాధి కార్యక్రమాలను ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, పోలీస్ అధికారులు పర్యవేక్షించారు. గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. కొండపై, క్రింద ప్రభుత్వశాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలతో పాటు స్వచ్ఛంధ సేవా సంస్థలు, హాస్పటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు సేవా కార్యక్రమాలను ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారుల సహకారంతో తొలి ఏకాదశి పర్వదినానికి తరలివచ్చిన వేలాది మంది భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఎక్కడా భక్తులకు ఇబ్బంది లేకుండా త్రాగునీటి వసతిని కల్పించామన్నారు. వాలంటీర్స్ ద్వారా అల్పాహారాన్ని అందించడం జరిగిందన్నారు. త్రికోటేశ్వరస్వామి ఆశీస్సులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనలో రాష్ట్రంతో పాటు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.



## అరవింద్‌బాబును కలిసిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు

నరసరావుపేట, జూలై 17 ప్రభాతవార్త : నరసరావుపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు బుధవారం శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. అధ్యక్షులు వనమా సాంబశివరావు, కార్యదర్శి పచ్చిపులుసు సతీష్‌కుమార్, ట్రెజరర్ దేసు శ్రీనివాసరావు కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వనమా సాంబశివరావు మాట్లాడుతూ శాసనసభ్యులు డాక్టర్ అరవింద్‌బాబు ఆదేశాల మేరకు ఛాంబర్ ఆఫ్ కామర్స్‌ను విజయవంతంగా ముం దుకు తీసుకెళ్తామన్నారు. వ్యాపారుల సమస్యలను ఎప్పటికప్పుడు శాసనసభ్యులు అరవింద్‌బాబు సహకారంతో పరిష్కరించడం జరుగుతుందన్నారు. వ్యాపారులందరూ ఐకమత్యంతో ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించే కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని అధ్యక్షులు వనమా సాంబశివరావు, కొత్త హనుమంతరావులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాపారులు, ఛాంబర్ సభ్యులు పాల్గొన్నారు.



## జమీందర్, త్రికోటేశ్వరుని ఆలయ ధర్మకర్తతో ఎమ్మెల్యే చదలవాడ ఆత్మీయ కలయిక

నరసరావుపేట, జూలై 17 ప్రభాతవార్త : ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు బుధవారం నరసరావుపేట జమీందర్, త్రికోటేశ్వరుని ఆలయ ధర్మకర్త రాజ్‌మాల్‌రాజ్ కొండలరావు బహుదూర్‌ను మర్యాద పూర్వకంగా కలిసారు. పట్టణంలోని వారి స్వగృహనికి వెళ్లిన ఎమ్మెల్యేకు జమీందర్ స్వాగతం పలికి సత్కారించారు. నియోజకవం్గంతో పాటు కోటప్పకొండ ఆలయ అభివృద్ధిపై వారు మాట్లాడారు. టిడిపి ప్రభుత్వ హాయంలో నియోజక అభివృద్ధి పెద్ద ఎత్తున చేసేందుకు సిద్దం చేసిన వివిధ ప్రణాళికలు వారు కొద్దిసేపు చర్చించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు వెంట పట్టణ ప్రముఖులు టిడిపి నాయకులు కపలవాయి విజయకుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తా తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పీర్ల పండుగ - ప్రత్యేక ప్రార్థనలు

నరసరావుపేట, జూలై 17 ప్రభాతవార్త : పట్టణ పరిసర ప్రాంతాలో బుధవారం ఘనంగా పీర్ల పండుగను నిర్వహించారు. ప్రత్యేక ప్రార్ధనలకు హాజరైన ఎమ్మెల్యే డాక్టర్‌చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త మనువళ్ల వీరోచిత త్యాగమే పీర్ల పండుగ అని తెలిపారు. మైనార్టీలు అత్యంత గౌరవప్రదంగా భావించే పండువేడుకలలో తాను పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. కోట సెంటర్‌లో ఎన్నో ఎళ్లుగా పీర్ల పండుగను జరుపుకుంటున్నారని తెలిపారు. మత సామరస్యానికి భారతదేశం నిలయమని ఇదే స్ఫూర్తి ప్రపంచం మొత్తం ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. పట్టణంలోని కోటబజార్‌తో పాటు గాంధీచౌక్‌ల వద్దఅగ్ని గుండాలు ఏర్పాటు చేసారు. ఇతరుల సేవను కొనసాగించటం మంచి జీవితంగా మత పెద్దలు తెలిపారు. గుంటూరు రోడ్డు పెద్ద మసీదు వద్ద ప్రత్యేక ప్రార్ధనల అనంతరం షర్బత్ పంపిణీ చేసారు.



## శ్రీదత్త హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నరసరావుపేట, జూలై 17 ప్రభాతవార్త : శ్రీదత్త సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండ వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. హాస్పటల్ ఎం.డి., ప్రముఖ గుండె వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ప్రారం భించారు. డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ వైద్యసేవలను అభినం దించారు. భక్తుల సౌకర్యం కొరకు ఇటువంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం సంతోషమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. హాస్పటల్ ఎం.డి. డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ మాట్లాడుతూ సమాజ సేవలో శ్రీదత్త హాస్పటల్ ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. డాక్టర్ గార్లపాటి జ్ఞానేశ్వరి, డాక్టర్ చల్లా వెంకటేశ్వరరావు, డాక్టర్ తేజశ్విని, బైరెడ్డి ప్రవీణ కుమార్, షేక్.ఖాశిం, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రం ఆర్థిక కష్టాలనుంచి బయటపడాలి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

### కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామికి ప్రత్యేకపూజలు

చిలకలూరిపేట, జులై17, ప్రభాతవార్త: రాష్ట్రం ఆర్ధిక ఆగాధం నుంచి బయటపడాలని విశిష్ట తొలి ఏకాదశి పూజల సందర్భంగా ఆ విష్ణుమూర్తిని వేడుకున్నట్లు మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి తెలిపారు. రాష్ట్రానికి శాపంగా మారిన వైకాపా పాపాలనుంచి విముక్తిలభించాలని, ప్రజలందరి జీవితాలుసుఖసంతోషాలు, సంపదలతోనిండాలని అదేవిధంగా రాష్ట్రం ఆర్ధిక కష్టాలు తీరి, అభివృద్ధి పధంవైపు పరుగులు తీయాలని, ప్రజలందరికి ఆనందం, ఐశ్యర్వం కలగాలని మనస్ఫూర్తిగా ప్రార్దించినట్లు, ప్రత్తిపాటి తెలిపారు. బుధవారం తొలి ఏకాదశి పర్వదినం సందర్బంగా రాష్ట్రంలోనే ప్రముఖ శైవక్షేత్రం అయిన కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామిని ప్రత్తిపాటి దర్శించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు, తీర్ధప్రసాదాలు అందచేశారు. కొండ దిగువున ఉన్న కాకతీయ సత్రంలో కమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన హోమంలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై, కూటమిప్రభుత్వంపై మెండుగా ఉండాలన్నదే అందరి ఆకాంక్ష అన్నారు. ధర్మం పాటించే, గౌరవించే పాలనలో తప్పకుండా కోరిన కోరికలు తీరుతాయనే నమ్మకంతో ఉన్నామన్నారు. రాష్ట్రపునర్నిర్మాణం, బ్రాండ్ ఎపి బలోపేతం దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టే ప్రతిపని విజయవంతం కావాలని ప్రత్యేకంగా కోరుకున్నట్లు ప్రత్తిపాటి తెలిపారు.





## ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠీని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జులై17, ప్రభాతవార్త: ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠీని మాజీమంత్రి, సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు బుధవారం గుంటూరులోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## 'ఆర్టీసీ కార్మికులను నమ్మించి మోసం చేసిన జగన్'

చిలకలూరిపేట, జులై17, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఆర్టిసి కార్మికులను మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి స్దాయిలో నమ్మించి మోసం చేసినటువంటి వ్యక్తి మరొకరు లేరని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి అన్నారు. అంతకు ముందు వరకు ప్రగతిరధ చక్రాలుగా ఉన్న ఆర్టిసి జగన్ దెబ్బతో రోడ్డున పడే దుస్దితి దాపురించిందని, కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారన్నారు. విలీనం పేరిట కూడా ఆర్టీసి కార్మికుల ప్రయోజనాలను కాలరాసి వారు కోలుకోలేని విధంగా దెబ్బతీసిన దుర్మార్గుడు జగన్ అని ప్రత్తిపాటి మండిపడ్డారు. బుధవారం చిలకలూరిపేట ఆర్టిసి డిపో ఉద్యోగ సంఘాలు బుధవారం ప్రత్తిపాటిని ఆయన నివాసంలో కలిసి గజమాల వేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్బంగా పలు సమస్యలను ఉద్యోగ సంఘాల నాయకులు ప్రత్తిపాటి దృష్టికి తీసుకువెళ్లారు. ప్రత్తిపాటి మాట్లాడుతూ ఆర్టీసిని నూతన జవసత్వాలు కల్పించడంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో ఉందన్నారు. కొత్తబస్సులు, సర్వీసుల పెంపు, కార్మికుల ప్రయోజనాల పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ప్రణాళికతో ఉన్నారని తెలిపారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణంతో ఆర్టీసికి మరింత ఆదరణ, ఆదాయం రెండు పెరుగుతాయన్నారు. 2019 ఎన్నికలలో ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేస్తామని హామీ ఇచ్చిన జగన్ పేరుకి చెప్పినా ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా కార్మికులకు అన్ని ప్రయోజనాలు కల్పించలేదన్నారు. సరికదా ఆర్టిసిలో ఉన్నప్పుడు దక్కిన అనేక సదుపాయాలనూ కోసేశారన్నారు. బకాయిలను చెల్లించలేదని, విలీనం జరిగి ఏళ్లు గడుస్తున్నా వారికి ఏ పింఛను ఇస్తారో చెప్పలేదని ప్రత్తిపాటి విమర్శించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వ హయంలో ఆ సమస్యలన్నీ పరిష్కరించవలసి ఉంటుందని ప్రత్తిపాటి వివరించారు.




## టింబర్ డిపో ప్రారంభం

చిలకలూరిపేట, జులై17, ప్రభాతవార్త: పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు పోట్రు పూర్ణచంద్రరావుకు చెందిన శ్రీ సత్యనారాయణ సామిల్ అండ్ టింబర్ డిపోను మాజీమంత్రి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు బుధవారం ప్రారంభించారు. టిడిపి నాయకులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## మాబుమేస్త్రీకి మర్రి రాజశేఖర్ పరామర్శ

చిలకలూరిపేట, జులై 17, ప్రభాతవార్త: పట్టణానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు పఠాన్ మాబుమేస్త్రీ గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. బుధవారం శాసన మండలి సభ్యుడు మర్రి రాజశేఖర్ పట్టణంలోని మాబు మేస్త్రీ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి త్వరగా కోలుకోవా లని ఆకాంక్షించారు. పార్టీ నాయకులు సోమేపల్లి శ్రీనివాసరావు, బక్షుమేస్త్రీ, ఎవియం సుభాని, అత్తలూరి షరీఫ్, గౌస్ తదితరులు పాల్గొని పఠాన్ మాబు మేస్త్రిని పరామర్శించారు.



## కడప - చిత్తూరు జట్ల మధ్య కొనసాగుతున్న క్రికెట్ పోటీలు

నరసరావుపేట, జూలై 17 ప్రభాతవార్త : కడప - చిత్తూరు జట్ల మధ్య బుధవారం స్ధానిక ఏసిఏ ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ మైదానంలో 16 సంవత్సరాల బాలుర అంతర్‌జిల్లాల క్రికెట్ పోటీలు జరిగాయి. పోటీల వివరాలను ఏసిఏ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు కె.వి.పురుషోత్తమరావు, గ్రౌండ్ ఇన్‌ఛార్జి సీతాపతిరావులు తెలియజేశారు. చిత్తూరు జిల్లా జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. టాస్ ఓడిన కడప జిల్లా జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో పది వికెట్లు కోల్పోయి 255 పరుగులు చేసింది. గాయూబ్ అత్యధికంగా 69 పరుగులు చేశారు. చిత్తూరు జిల్లా జట్టు ఆట ముగిసే సమయానికి తన తొలి ఇన్నింగ్స్‌లో 184 పరుగులను పది వికెట్లు కోల్పోయి సాధించింది. ఆ జట్టులో టి.జి.కృష్ణప్రసాద్ అత్యధికంగా 49 పరుగులు చేశారు. పోటీలను కె.వి.పురుషోత్తమరావు, సీతాపతిరావులు పర్యవేక్షించారు.

july 18MN 7 PG -GNT.qxd:july 18MN 7 PG -GNT.qxd 01/01/01 8:03 AM Page 1



## కొల్లిపర మండలంలో తొలి ఏకాదశి పూజలు

కొల్లిపర,జూలై 17 ప్రభాతవార్త: తొలి ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని మండలంలోని దేవాలయాల్లో పూజలు నిర్వహించారు.శివాలయాల్లో..విష్ణుఆలయాల్లో వివిధ అభిషేకాలు





నిర్వహించటంతో మహిళలు తరలివచ్చారు.పండితులు భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేసారు.మండల కేంద్రం కొల్లిపర శ్రీదేవి భూదేవి సమేత శ్రీజనార్ధనస్వామి ఆలయం,శ్రీగంగా పార్వతీ సమేత శ్రీముక్వేశ్వరస్వామి ఆలయం..శ్రీషిర్డి సాయిబాబా మందిరంలో అర్చకులు పరాశరం జగన్నాధాచార్యులు,కొల్లిపర కుటుంబరావులు దేవతామూర్తులకు వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు.

## ఘనంగా మొహరం వేడుకలు

కొల్లిపర,జూలై 17 ప్రభాతవార్త: మొహరం వేడుకలను మండ గ్రామాల్లో ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు.ముస్లిం సోదరులు సంప్రదాయాలకు అణుగుణంగా పండుగ జరుపుకున్నారు.ట్రాక్టర్‌పై



మొహరం పీర్లను ముస్లిం సోదరులు ఊరేగింపు నిర్వహించారు.కార్యక్రమంలో షేక్ జాన్ పీరా,షేక్ గౌస్,షేక్ పర్వేజ్,షేక్ సుబానీ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: యర్రు వెంకయ్యనాయుడు

కొల్లిపర,జూలై 17 ప్రభాతవార్త: సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనసేన మండల అద్యక్షుడు యర్రు వెంకయ్యనాయుడు అన్నారు.బుధవారం మండల కేంద్రం కొల్లిపర జనసేన పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంపై సమావేశం జరిగింది.ఈ



సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ జూలై 18 నుండి 28 వరకు జరగనున్న 4 వ విడత క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమంలో ప్రతి జనసైనికుడు పాల్గొనాలన్నారు.కార్యక్రమంలో నాయకులు భీమవరపు వేణుగోపాలరెడ్డి,భీమవరపు కిషోర్‌రెడ్డి,కట్టా శ్రీహరిరెడ్డి,కొండా కిషోర్‌రెడ్డి,షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కొల్లూరు, జులై 17, ప్రభాతవార్త : మండలంలోని తురకపాలెం గ్రామానికి చెందిన వాగోలు కోటేశ్వరరావు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ ఉండగా అదుపుతప్పి ప్రక్కకు పడటంతో ముఖానికి తీవ్రమైన గాయాలు తగలడంతో అక్కడిక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు అందించిన సమాచారం మేరకు తురకపాలెం గ్రామానికి చెందిన వాగోలు కోటేశ్వరరావు, మరో వ్యక్తి పాములు ఇద్దరూ వెల్లటూరు గ్రామానికి వెళ్ళి తమ పనులు ముగించుకుని తిరిగి వస్తున్నపుడు వెల్లటూరు శివారులో రోడ్డు ప్రక్కనే ఉన్న సైడ్ కాలవలో పడిపోగా కాలువలో ఉన్న మాడు కోటేశ్వరరావు ముఖానికి



తగలడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. పాములకు స్వల్ప గాయాలతో భయటపడ్డాడు. భట్టిప్రోలు ఎస్సై శ్రీనివాసరావు కోటేశ్వరరావు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలియజేశారు.

## సోషల్ మీడియాపై కూడా సెన్సార్ ఉండాల్సిందే: దిలీప్‌రాజా

తెనాలి, జులై 17, ప్రభాతవార్త : అశ్లీనాన్ని రోజు రోజుకు పెంచి పోషిస్తున్న సోషల్ మీడియాపై సెన్సారు నిబంధనలు పెట్టాల్సిందేనని మా ఎపి వ్యవస్థాపకులు కేంద్ర సెన్సారు మాజీ సభ్యులు దిలీప్‌రాజా డిమాండ్ చేశారు. బుదవారం మా ఎపి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో దిలీప్‌రాజా మాట్లాడుతూ సోషల్ మీడియాపై సెన్సారు కొరడా ఝుళిపించకపోతే అనేక అనర్ధాలను ఇప్పటికే చూస్తున్నామని ఆ స్థాయి మరింత పెరిగి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందన్నారు. తమ డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం అమలు చేయకపోతే ప్రజాస్వామ్య వాదులు, మహిళా సంఘాల నాయకులు అభ్యుదయ భావజాలం గల న్యాయవాదులను కలుపుకుని ఆందోళన చేవడతామన్నారు. సమాజాన్ని పట్టిపీడిస్తున్న సోషల్ మీడియా ప్రజల పతనానికి పరాకాష్ట కానుందని అన్నారు. ఫేస్‌బుక్, యూట్యూబ్, ఇనిస్ట్రాగ్రామ్, ట్విర్ లాంటి వేదికల ద్వారా అధిక శాతం అశ్లీలత, శృంగారం, అసభ్యకర



పోస్టింగ్‌లు దర్శనమిస్తున్నామని, ఇదంతా చూస్తే భారతదేశా సాంప్రదాయ ఆచార వ్యలకు భంగం వాటిల్లుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతుందన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన మా ఎపి న్యాయ సలహాదారు కనపర్తి మధుకర్ మాట్లాడుతూ ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తూ చట్టపరంగా తగిన చర్యలు తీసుకునేలా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. సోషల్ మీడియాపై సెన్సారు విధించమని ముందుగా కేంద్ర సమాచార మంత్రిని స్వయంగా కలసి తమ డిమాండ్‌ను తెలియజేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా పార్లమెంట్‌లోని అన్ని రాజకీయ పార్టీల నేతలతో సంప్రదించేలా కార్యవర్గ సభ్యులు తీర్మానాన్ని ఆమోదించారు. సోషల్ మీడియాలో రెండు అర్థాలు వచ్చే ట్రోల్స్, మీమ్స్ క్రియేట్ చేస్తూ న్యూస్ కోసం చేస్తున్న అత్యుత్సాహాన్ని నియంత్రిస్తూ ఆయా య్యూటబర్‌లపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలని నటులు మిల్టరీ ప్రసాద్ సంబంధిత పోలీసు అధికారులను కోరారు. లక్ష్మణ రేఖవలే గీతదాటిన వారిని శాశ్వతంగా సోషల్ మీడియాల నుండి తొలగించే అధికారాన్ని సమాజ శ్రేయస్సు దృష్ట్యా య్యూటుబ్ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భావవ్యక్తీకరణ స్వేచ్ఛతో ఇతరుల జీవితాలను ఇబ్బంది పెట్టేలా పోస్టింగులు పెట్టడం నేర ప్రవృత్తికి నిదర్శనం అవుతుందని మా ఎపి సదస్సులో పలువురు వక్తలు పేర్కొన్నారు. సమావేశంలో మా ఎపి కార్యవర్గ సభ్యులు ఇంటూరి విజయభాస్కర్, అమీర్‌చౌదరి, మన్నే సత్యనారాయణ తదితరులున్నారు.

## టిడిపి ఫ్లోర్ లీడర్ త్రిమూర్తికి ఆలపాటి అభినందన

తెనాలి, జులై 17, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ 19వ వార్డు కౌన్సిలర్ పసుపులేటి త్రిమూర్తులు జన్మదినోత్సవాన్ని బుధవారం స్థానిక వహబ్‌చౌక్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆత్మీయ అతిధిగా పాల్గొని పసుపులేటి త్రిమూర్తులకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటుగా దగ్గరుండి త్రిమూర్తుల చేత కేక్ కట్ చేయించారు. పలువురు తెలుగుదేశం పార్టీ క్రీయాశీలక నాయకులు త్రిమూర్తులకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అభిమానుల కోలాహాలం నడుమ త్రిమూర్తులు



జన్మదిన వేడుకలు ఓ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ విభాగం నాయకులు ఖుద్దూస్, పాలడుగు సురేంద్ర, దేసు యుగంధర్, పలు వార్డుల తెలుగుదేశం కౌన్సిలర్లు, పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, త్రిమూర్తి అభిమానులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన తుషార్ డూడి

### సముద్ర తీర ప్రాంతాలలో పటిష్ట రక్షణ చర్యలు తీసుకుంటాం

### గంజాయి,ఇతర మాదక ద్రవ్యాల నిరోధం కోసం హెల్ప్‌లైన్ ఏర్పాటు

బాపట్ల,జులై17,ప్రభాతవార్త: జిల్లాలో శాంతి భద్రత పరిక్షణ,మహిళలు చిన్న పిల్లల పట్ల జరిగే నేరాల పైప్రత్యేక దృష్టి పెడతామని బాపట్ల జిల్లా నూతన ఎస్పీ తుషార్ డూడి తెలిపారు.స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం నూతన ఎస్పీగా తుషార్ డూడి వేద మంత్రోచ్చారణల మద్య బాధ్యతలు చేపట్టారు. ఇటివల జరిగి సాధారణ బదీలలో భాగంగా విదులు నిర్వహిస్తున్న వకుల్ జిందాల్ విజయనగరం జిల్లా ఎస్పీగా వెళ్ళగా ,బాపట్ల జిల్లా ఎస్పీగా తుషార్ డూడి ని ఎస్పీగా ఉన్నతాధికారులు ఉత్తర్వులు అందించారు. ఈమేరకు తుషార్ డూడి బాపట్ల జిల్లాగా బాధ్యతలు



చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలకు నిష్పక్షపాతమైన సేవలు అందిస్తూ ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తామన్నారు. మహిళలు చిన్ని పిల్లలకు సంబందించిన నేరాలు మీద ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆయన తెలిపారు.ఐపిఎస్ ట్రైనింగ్ అనంతరం తొలుత కర్నూలు జిల్లాలో ట్రైనింగ్ ఎస్పీగా పనిచేసానన్నారు. అక్కడి నుంచి కమాండర్ గా చింతపల్లి ప్రాంతానికి అడిషనల్ ఎస్పీగా,కడప జిల్లా అడిషనల్ ఎస్పీగా విదులు నిర్వహించి ఎన్నికల సమయంలో 2024 ఫిబ్రవరిలో గుంటూరు ఎస్పీగా బాధ్యతలు చేపట్టి ఎన్నికల ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించామన్నారు. పెడ్డింగ్ కేసుల విచారణలో సాంకేతికను జోడించుకుని వేగంగా దర్యాప్తు చేస్తామన్నారు. సముద్రతీర ప్రాంతంలో భద్రత చర్యల పై ప్రత్యేక దృష్టి పెడతామనాన నరు. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా పోలీస్‌స్టేషన్ కు వచ్చి వారి సమస్యలు చెప్పుకునే విధంగా చూస్తామన్నారు. గంజాయి,ఇతర మాదక ద్రవ్యాల కట్టడి చేయడం పై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో గంజాయి,ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై ,అసాంఘీక కార్యకలాపాలకు సంబందించిన సమాచారం తెలియచేయడానికి హెల్ప్‌లైన్ నెంబర్ ను ప్రారంబిస్తామన్నారు.జిల్లా ప్రజలు చట్ట వ్యతిరేక కార్యకలాపలు గురించి సమాచారం పోలీస్ శాఖకు అందించాలన్నారు.జిల్లా ప్రజలు, మీడియా మిత్రులు పోలీస్ వారికి సహకరించాలని ఆయన కోరారు. అనంతరం అడిషనల్ ఎస్పీ విఠలేశ్వరరావు,రేపల్లే డిఎస్పీ టి.మురళీకృష్ణ,బాపట్ల డిఎస్పీ సిహెచ్ మురళీకృష్ణ,చీరాల ఇంచార్జ్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్,జిల్లాలోని సిఐలు,ఎస్ఐలు తదితరులు మార్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు.

## ఘనంగా గాదె మదుసూధనరెడ్డి జన్మదిన వేడుకలు

పిట్టలవానిపాలెం,,జులై17,ప్రభాతవార్త: బాపట్ల నియోజకవర్గంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదే మధుసూదనరెడ్డి జన్మధినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో బుధవారం వైఎస్ఆర్ ఐలాండ్ సెంటర్‌లో వైసిపి నాయకులు ఘనంగా నిర్వహించారు.గాదే ముదుసూధనరెడ్డి



యువసేన అధ్వర్యంలో బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి మిఠాయిలను పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలోవైసిపి నాయకులు,గాదే యువసేన నాయకులు గోవతోటి విజయ్,డేగల రవిరెడ్డి,అలవల అశోక్‌రెడ్డి,బాలశివకృష్ణారెడ్డి,పులినాగేశ్వరరావు,కుచంల కిరణ్ కుమార్‌రెడ్డి, పులి సాయి శ్రీధర్‌రెడ్డి,దోమ శ్రీనివాసరెడ్డి,పులి దినేష్‌రెడ్డి,గోవతోటి అజయ్య,పులుగు సుబ్బారెడ్డి,మారుబోయిన భరత్‌రెడ్డి,అభిమానులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి కోనా రఘుపతి ఆర్ధికసాయం

కర్లపాలెం,జులై17,ప్రభాతవార్త: కర్లపాలెం మండలం పేరలిపాడు గ్రామంలో గడ్డివామి దగ్గమై పూర్తిగా నష్టపోయిన కుటుంబానికి బాపట్ల వైసిపి ఇన్‌చార్జ్,మాజి శాసన సభ్యులు కో నా రఘుపతి పంపిని ఆర్థిక సహాయాన్ని బుధవారం మం డల పార్టీ కన్వీనర్ ఏడుకొండలు బాదితుడు కాగిత అనందరావుకు అందజేసారు. అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వనజ,ఉపాధ్యక్షుడు



సుబ్బారావు,గ్రామ సర్పంచ్ కరుణకుమారి లతో పాటు కార్యవర్గ సభ్యులు నాగేశ్వరెడ్డి,మరక పెద్బబ్బాయి,చెన్నారెడ్డి,పందరబోయిన శ్రీనివాసరావు,ఇస్సాకు,తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అందుబాటులో బియ్యం,కందిపప్పు

కర్లపాలెం,జులై17,ప్రభాతవార్త: నిత్యావసర వస్తువులు తక్కువ ధరలకు పేదలకు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కౌంటర్‌లను ఏర్పాటు చేస్తుందని జడ్పీటీసి పిట్ల వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. కర్లపాలెం సిద్ధేశ్వర రైస్ మిల్లు ప్రాంగణలో బాపట్ల తాలుకా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన బియ్యం,కందిపప్పు ప్రత్యేక కౌంటర్లను ఆయన ప్రారంబించారు.ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ బహిరంగ మార్కెట్‌లో బియ్యం,కందిపప్పు ధరలు పెరుగుతున్నాయన్నారు. ప్రత్యేక కౌంటర్‌లో మేలైన బియ్యం కేజి రూ.49 కందిపప్పు కేజి రూ.160 రూపాయలకు విక్రయాలు జరుగుతున్నాయన్నారు. వీటిని ప్రజలు వినియోగించుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ విలియమ్స్,సివిల్ సప్లై డిటి ఒంకార్,తహశీల్దార్ నిర్మాలానంద బాబా,మాజి జడ్పీటిసి గుంపుల కన్నయ్య,ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్‌బాష, మాజిఎంపిటీసి కట్టా సుజాత,మంతెన వెంకటరామరాజు,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు పబ్బిశెట్టి వెంకటరంగారావు,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గరుడవాహనంపై ఊరేగిన పాండురంగడు

బాపట్ల, జులై 17, ప్రభాతవార్త: బాపట్ల పట్టణంలో ని చీల్‌రోడ్డులో వేంచేసి యున్న శ్రీ రుక్మిణి సమేత పాండురంగ స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రొపిచర్ల కేశవాచార్యులు మాట్లాడుతూ ఏకాదశి సందర్భంగా స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అనంతరం స్వామివారిని గరుడ వాహనంపై బాపట్ల పురవీదుల్లో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించామని



ఆయన తెలిపారు. స్వామివారికి నిరాజన మంత్రపుష్పం తీర్ధ ప్రసాద వినియోగం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లలితా త్రిపుర సుందరి పీఠం నిర్వాహాకులు నెమలికంఠి హానుమంత రావు,భక్తులు,తదితరలు పాల్గొన్నారు.

## తాడేపల్లిలో ఘనంగా ఏకలవ్య జయంతి వేడుకలు

తాడేపల్లి,జూలై 17,ప్రభాతవార్త : ఏకలవ్య జయంతి సందర్భంగా బుధవారం తాడేపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట టిడిపి తాడేపల్లి పట్టణ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు,నియోజకవర్గ ఎస్టి సెల్ అధ్యక్షులు ఇట్టా భాస్కర్ ఆధ్వర్యంలో ఏకలవ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.తొలుత ఏకలవ్య,డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు టిడిపి నేతలు,కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఏకాగ్రతతో విలువిద్యను అభ్యసించి ఆ విద్యలో రాణించిన గొప్ప వ్యక్తి ఏకలవ్వుడని అన్నారు.విలువిద్యలో ఏకలవ్వునికి మించిన ప్రతిభాశాలి



లేరన్నారు.గురువు విగ్రహాన్ని ఎదురుగా పెట్టుకొని విలువిద్యను నేర్చుకున్న ధీశాలి ఏకలవ్వుడు అన్నారు.అంతగొప్ప విద్య నేర్చుకున్న ఏకలవ్వుడు గురుదక్షిణగా తన బొటనవేలు నరికి ఇచ్చి గురువు ఆజ్ఞను శిరసా వహించిన గొప్పవ్యక్తి ఏకలవ్వుడు అని కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి తాడేపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు,ఇట్టా పెంచలయ్య,అద్దంకి మురళీ, దొంతిరెడ్డి సాంబిరెడ్డి, ఉయ్యాల కోటేశ్వరరావు,అన్నెం కుసుమ,మాలిక,దుర్గారావు,గోలి శౌరీ,గరికే అంకాళరావు,బూదాల రవి,మల్లేశ్వరరావు,చాంద్ భాషా,కృష్ణవేణి,విశాల,ఉయ్యాల శ్రీనివాసరావు,తోకల దినేష్,శ్రీను,చిన్నా, శివశంకరరావు ,సాంబశివరావు,వెంకయ్య,గాజుల శ్రీనివాస్,బాల బొమ్మ అక్షయ్,అడపా నరేష్,జనసేన పార్టీ మోకా శేషుబాబు,తదితరులు పాల్గొన్నారు.

## కారంచేడు అమరవీరులకు దళిత సంఘాల నివాళి

తెనాలి, జులై 17, ప్రభాతవార్త : ప్రకాశం జిల్లా కారంచేడులో 1985లో చోటు చేసుకున్న ఉదంతంలో అమరులైన దళితులకు దళిత సంఘాల నాయకులు ఘనంగా నివాళులర్పించారు.స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలోని బాబుజగజ్జీవన్‌రామ్ విగ్రహం సెంటర్‌లో తెనాలి బిజెఆర్ కమిటీ, ఎంఆర్‌పిఎస్, జైభీమ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలదండలు వేస నాటి దుర్ఘటనను గుర్తు చేసుకుంటూ అమరవీరులకు నివాళి అర్పించారు.



ఇప్పటికైనా పాలకులు కారంచేడు అమరవీరుల కుటుంబాలకు తగు న్యాయం చేయాలన్నారు. అదే విధంగా చేబ్రోలు మండలం కొత్తరెడ్డిపాలెంలో మైనర్ దళిత విద్యార్థినిపై హత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెఆర్ కమిటీ అధ్యక్షులు మేకల సురేష్, జైభీమ్ ఫౌండేషన్ అధ్యక్షులు కఠెవరపు దేవయ , సీనియర్ న్యాయవాది ఇందుపల్లి రాజారావు, యడ్లపల్లి అనీల్‌కుమార్, కిన్నెర నాగరాజు, ఆలపాటి కరుణ, కఠెవరపు కోటేశ్వరరావు, నలకుర్తి సుద్గుణరావు పాల్గొన్నారు.

## రైతుల ఆధ్వర్యంలో పాటికాల్వ పూడిక తీత

తెనాలి, జులై 17, ప్రభాతవార్త : ఐతానగర్ శివారులోని మాగాణి పొలాలకు నీరు అందించే ఇరిగేషన్ కాలువలైన పాటికాలువ, పొలిమేర కాలువలకు పురపాలక సంఘంలోని మురుగునీరును కలపడంతో ఆ కాల్వల్లో నీరు పూర్తిగా కాలుషితమైపోయిందని, ఈ విషయంలో మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా తగు స్పందన లేని చేసేది లేక రైతులమే సొంత డబ్బులతో పాటికాల్వ పూడిక తీత పనులు చేయించుకుంటున్నామని రైతు సంఘం నాయకులు ఈదర పూర్ణచంద్ అధికారుల అలసత్వాన్ని ఎండగట్టారు. బుధవారం ఐతానగర్ చెరువుకు మంచినీరు సరఫరా చేసే పాటికాల్వలో పూడిక తీత పనులను రైతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతు సంఘం



నాయకులు ఈదర పూర్ణచంద్ మాట్లాడుతూ పాటికాల , పొలిమేర కాల్వ పూడిక తీత పనులు ప్రతి సంవత్సరం పురపాలక సంఘం వారే నిర్వహిస్తున్నారని, ఇదే విషయాన్ని కమీషనర్ దృష్టికి తీసుకువెళ్ళినా సానుకూలంగా స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రతి విషయాన్ని మంత్రి మనోహర్ దృష్టికి తీసుకువెళ్ళడం ఇష్టం లేక ఆయనకు ఉన్న ఒత్తిడిని గుర్తించి రైతులమే చందాలు వేసుకుని పాటికాల్వ పూడిక తీత పనులు చేయిస్తున్నట్లు తెలిపారు. రైతు మేకల చిట్టిబాబు మాట్లాడుతూ రెండు నెలల క్రితం మున్సిపల్ కమీషనర్ కార్యాలయానికి రైతులందరమూ వెళ్ళి సమస్యను వివరించామని, పట్టణంలోని పలు వార్డుల మురుకి నీటిని పంట కాల్వలకు కలపడం ద్వారా ఆ వ్యర్థాలతో పాటికాల్వ, పొలిమేర కాల్వ రైతులకు ఉపయోగకరంగా లేవని అన్నారు. పురపాలక సంఘం ద్వారా పూడిక తీత పనులు చేయిస్తామని స్వయంగా పరిశీలించిన కమీషనర్ ఆ విధంగా చర్యలు తీసుకోకపోవడంతో తామే పూడిక తీత పనులు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్నెగంటి శివ, అన్నాబత్తుని శ్రీను, వెలగపూడి హర్ష, వంపుగళ్ళ సుమంత్ తదితరులున్నారు.

## 18నుంచి జనసేన క్రియాశీలక సభ్యత్వాల నమోదు: సోమరౌతు అనురాధ

వేమూరు, జులై 17, ప్రభాతవార్త : జనసేన పార్టీ సిద్దాంతాలు, బావజాలం నచ్చి తన వెంట నడిచే కార్యకర్తలను కన్న బిడ్డల్లా చూసుకునే నాయకుడు పవన్‌కళ్యాణ్ అని జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరౌతు అనురాధ పేర్కొన్నారు. వేమూరులో విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 18నుంచి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రారంభం కానున్న దృష్ట్యా సభ్యత్వ నమోదు వివరాలు గురించి వివరించారు. కష్టం, ధర్మం, తెలిసిన మహోన్నతమైన నాయకుడు పవన్‌కళ్యాణ్ అంటూ కొనియాడారు. జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యత్వం అనేది సామాజిక బాధ్యతతో కూడుకున్నదన్నారు. ఏ రాజకీయ పార్టీలో లేని విధంగా



కార్యకర్తల భద్రమైన భవితవ్యం కోసం జనసేనాని ప్రమాద భీమాతో కూడిన సభ్యత్వాన్ని రూపొందించారని పేర్కొన్నారు. అనుకోని ప్రమాదం జరిగినప్పుడు కార్యకర్తలకు, వారి కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందన్న ధైర్యాన్ని ఇవ్వటమే క్రియాశీలక సభ్యత్వ లక్ష్యమన్నారు. గత సంవత్సరంలో షుమారు ఆరు లక్షలకుపైగా క్రియాశీలక సభ్యత్వాలు నమోదు అయ్యాయని, మొన్న జరిగిన ఎన్నికల్లో కూటమి విజయంలో వీరంతా క్రియాశీలకంగా పని చేశారన్నారు. ఈనెల 18నుంచి 28వ తారీఖు వరకు జరిగే క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమాన్ని రికార్డు స్థాయిలో విజయ వంతం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో ధ్వంసమైన వ్యవస్థలన్నింటినీ పుననిర్మాణం చేసేందుకు అహరహం కృషి చేస్తున్న జనసేనానికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సోమరౌతు అనురాధ అన్నారు.

july 18MN 8 PG-GNT.qxd:july 18MN 8 PG-GNT.qxd 01/01/01 8:14 AM Page 1



## 'జనసేన క్రియాశీలక సభ్యత్వాన్ని విజయవంతం చేయండి'

మాచర్ల, జూలై 17 ప్రభాతవార్తః జనసేన క్రియాశీలక సభ్యత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనసేన నేతలు కోరారు. బుధవారం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. గురువారం నుంచి 28వ తేదీన వరకు సభ్యత్వ నమోదు ఉంటుందన్నారు.



నూతన సభ్యత్వ నమోదుతోపాటు, సభ్యత్వ రెన్యూవల్ జరుగుతుందన్నారు. ప్రతి జనసైనికుని కుటుంబానికి రక్షణ కల్పించాలనే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆలోచనలను అమలు చేయనున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని నేతలు, కార్యకర్తలు, వీరమహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి పులి హరి, నియోజకవర్గ అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాద్, మాచర్ల మండల అధ్యక్షుడు గుండెబోయిన సాంబశివరావు, రుద్రాల రవి, షేక్ అబ్దుల్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా తొలి ఏకాదశి పూజలు

రెంటచింతల, జూలై 17 ప్రభాతవార్తః తొలి ఏకాదశిని బుధవారం శైవభక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మండలంలోని శైవ, వైష్ణవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రముఖ శైవక్షేత్రమైన సత్రశాలలో భక్తులు వేకువ జామునే నది స్నానాలు ఆచరించారు. ఈవో నెమిలిరెడ్డి



ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షించారు. తొలి ఏకాదశి సందర్భంగా భక్తులు ఉపవాస దీక్షలు, జాగరణలు చేసి శివనామస్మరణతో ప్రత్యేక పంచామృతాభిషేకాలు, సామూహిక శ్రీలలిత సహస్రనామ పారాయణం, గీతా పారాయణం, హరహర మహాదేవ నామస్మరణలతో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. సత్రశాలలోని గంగా భ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి ఆలయంలో దాతలు అందించిన 15 నూతన దేవతా ప్రతిమలకు విశేష పూజలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని వేడుకున్నారు.

## హెల్త్ క్లినిక్‌కు కేంద్ర ప్రభుత్వ గుర్తింపు

రెంటచింతల, జూలై 17 ప్రభాతవార్తః రెంటచింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మిట్టగుడిపాడు, గోలి విలేజ్ హెల్త్ క్లినిక్‌కు కేంద్ర ప్రభుత్వం గుర్తింపు లభించినట్లు పీహెచ్‌సీ డాక్టర్లు కృష్ణారెడ్డి, ప్రదీప్‌కుమార్‌రెడ్డిలు చెప్పారు. జాతీయ నాణ్యత సర్టిఫికేషన్ సంస్థ నిర్వహించిన సర్వేలో 85 పాయింట్లతో రాష్ట్రంలోనే మెరుగైన వైద్యశాలల జాబితాలో చోటు దక్కినట్లు పేర్కొన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఈనెల 16న సర్టిఫికెట్లు పంపారన్నారు. జాతీయ



నాణ్యత హామీ ప్రమాణాల నాణ్యత ప్రతినిధి బృందం రెంటచింతలలోని ప్రాథమిక ఆసుపత్రిని పరిశీలించింది. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రి ఈ పథకం పరిధిలోకి వస్తాయి. ఆసుపత్రిలో 80 శాతం వైద్య సేవలు భారత ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉంటేనే జాతీయ నాణ్యత హామీ కోసం ఆరోగ్య కేంద్రం గుర్తించబడుతుంది. ఎన్‌హెచ్ఎస్ఆర్సీ నుంచి అధికారులు




పీహెచ్‌సీని తనిఖీ నిర్వహించి ఆరోగ్య సేవ నాణ్యత పరిశుభ్రత వంటి వివిధ ప్రమాణాల ఆధారంగా సర్టిఫికెట్‌ను అందిస్తారు. పీహెచ్‌సీకి అన్ని ప్రమాణాలలో 80 శాతం కంటే పొందినట్లయితే అది సర్టిఫికెట్ పొందుతుంది. ఈ బృందం ముఖ్యంగా రోగులకు ఆశా కార్యకర్తలు అందిస్తున్న సేవలు, పీహెచ్‌సీ వచ్చే రోగుల వివరాల నమోదు, ప్రతి నెలా గర్భిణీలకు అందిస్తున్న వైద్య సేవలు, రికార్డుల నమోదు, డెలివరీల సంఖ్య పెంచడం, పీహెచ్‌సీలో పరిశుభ్రత, చుట్టూ ఆవరణలో పచ్చదనంతోపాటు అన్ని రకాల వసతులను తనిఖీ చేశారు. దీంతో వైద్యులు, సిబ్బంది అన్ని విభాగాల్లో అందిస్తున్న సేవలను గుర్తించారు. నేషనల్ హెల్త్ సిస్టమ్ రిసోర్స్ సెంటర్ (ఎన్‌హెచ్‌ఎస్‌ఆర్‌సీ) నిర్దేశించిన నాణ్యతా ప్రమాదాలను చేరుకుంటే ఎన్‌క్వాస్ సర్టిఫికెట్ వస్తుంది. దీనికి మూడేళ్ల వ్యాలిడిటీ ఉంటుంది. ఎన్‌క్వాస్ సర్టిఫికెట్ పొందిన సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం సుమారు రూ. 3 లక్షల ఫండ్ ఇవ్వబడుతుంది. ఈ నిధులను కేంద్రం అప్‌గ్రేడ్ చేయడానికి వినియోగిస్తారు.

## 'లక్ష్మీనారాయణ సేవలు మరువలేనివి'

గురజాల, జూలై 17 ప్రభాతవార్తః సీనియర్ పాత్రికేయుడు, కామ్రేడ్ యేచూరి లక్ష్మీనారాయణ సేవలు మరువలేనివని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు షేక్ హుస్సేన్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఆనిగ్రేస్ వృద్ధాశ్రమంలో లక్ష్మీనారాయణ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్తె, అల్లుడు శైలజ, గోపినాథ్‌లు అన్నదానం నిర్వహించారు. ముందుగా లక్ష్మీనారాయణ చిత్రపటానికి



పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ లక్ష్మీనారాయణ మనల్ని విడిచి 13 యేళ్లు గడిచినప్పటికీ ఆయన చేసిన ఉద్యమాలు స్ఫూర్తిదాయకమన్నారు. పార్టీలోనే కాక కమ్యూనిస్టు పార్టీ అనుబంధ పత్రికలైన ప్రజాశక్తి, విశాలాంధ్రలలో 20 యేళ్లు పని చేశారని, విలేకరుల సంఘం నాయకునిగా ముందుండి నడిపించారని గుర్తు చేశారు. గురజాల పట్టణ వైస్ చైర్మన్ బడే జాని మాట్లాడుతూ నేటి పత్రికా రంగంలో విలేకరులు లక్ష్మీనారాయణను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వర్ధంతి సందర్భంగా అన్నదానం చేయడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ బండి వీరభద్రుడు, స్మైల్ ఫౌండేషన్ అధ్యక్షుడు గుండా కాశి, సీనియర్ పాత్రికేయులు సుబ్రహ్మణ్యం, అలరాజు, జక్కా రవి, ఎలక్ట్రానిక్ మీడియా మండల అధ్యక్షుడు గుదే లక్ష్మీనారాయణ, ప్రింట్ మీడియా మండల అధ్యక్షుడు నాగుల్‌మీరా, లక్ష్మీనారాయణ కుమారుడు మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వరస్వామికి బంగారు నామాల బహూకరణ

మాచర్ల, జూలై 17 ప్రభాతవార్తః తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని వడ్డెర బజార్లో వేంచేసియున్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారికి బంగారు నామాలను మండల శ్రీనివాసరావు దేవాలయ కమిటి చైర్మన్ గోవిందరాజులకు అందజేశ్వారు. ఆలయ



ప్రధాన అర్చకుడు భరత్ ఆధ్వర్యాన శ్రీనివాసరావు, ధర్మపత్ని విజయలక్ష్మిలచే ప్రత్యేక పూజలు చేయించారు. దాత శ్రీనివాసరావు మాట్లాడుతూ 34 గ్రాముల బంగారంతో స్వామి వారికి నామాలు మాచర్లలో తయారు చేయించామని నామాల విలువ రూ. 2.50 లక్షలు ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి సభ్యులు ఒరుగంటి చెన్నకేశవరావు, కొమెర శ్రీనివాసరావు, ఉప్పుతోళ్ల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు హర్షణీయం

కారంపూడి, జులై 17 ప్రభాతవార్త: ల్యాండ్ టైటిలింగ్ యాక్టును ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రద్దు చేయడం హర్షణీయమని మండల తెలుగు యువత అధ్యక్షులు తుపాకుల చినరత్తయ్య అన్నారు.



బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వం ప్రజల ఆస్తులను దోచుకునేందుకు రాష్ట్రంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్టు అమలులోకి తెచ్చారని ప్రజల ఆస్తులను కాపాడేందుకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా అధికారం చేపట్టిన వెంటనే యాక్టును రద్దు చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు వల్ల సాధ్యమైందని తెలిపారు. రైతన్నలకు ఊరటనిచ్చేందుకు గత వైసీపీ ప్రభుత్వం 1485 కోట్లు బకాయిలను పెండింగ్‌లో పెట్టడంతో రైతులు ఇబ్బందులు పడ్డారు. బ్యాంకుల చుట్టూ తిరుగుతున్న రైతులను ఆదుకునేందుకు వెయ్యి కోట్ల ధాన్యం బకాయిలను విడుదల చేసిన ఘనత తెలుగు దేశం ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తున్నారని చినరత్తయ్య తెలిపారు.

## కనులపండువగా తొలి ఏకాదశి

కారంపూడి, జులై 17 ప్రభాతవార్త: హిందూ సంప్రదాయాలలో అత్యంత ప్రాముఖ్యత ఉన్న తొలి ఏకాదశి పండుగ మండలంలో కన్నుల పండువగా బుధవారం జరిగింది. తొలి ఏకాదశికి ఓ విశిష్టత ఉందని పలువురు అర్చకులు అన్నారు. మండలంలోని చింతపల్లి గ్రామంలో ఉన్న జనార్ధన స్వామి దేవాలయం, పెద్దకొదమగుండ్ల గ్రామంలోని శ్రీవెంకటేశ్వరస్వామి, పేటసన్నెగండ్ల శివారులోని సింగరుట్ల లక్ష్మినరసింహస్వామి, కారంపూడిలోని శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. తెలుగు సంవత్సరంలో అన్ని పండుగలను వెంట తెచ్చే తొలి ఏకాదశికి ఓ విశిష్టత ఉందని అర్చకులు తెలిపారు. తొలి ఏకాదశి పర్వదినాన్ని ఘనంగా జరపుకున్నారు. దేవాలయాలకు వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



## కులమత వర్గాలకు అతీతంగా మొహరం

కారంపూడి, జులై 17 ప్రభాతవార్త: కులమత వర్గ విభేదాలు లేకుండా మొహరం పండుగ మండలంలో బుధవారం ఘనంగా జరిగింది. కారంపూడి, ఒప్పిచర్ల, పెద్దకొదమగుండ్ల, కాచవరం, వేపకంపల్లి గ్రామాల్లో పీర్లను పీర్ల పండుగను జరుపుకున్నారు. కారంపూడిలోని చినపీర్లసావిడి వద్ద ఉన్న పీర్లు గత రాత్రి పట్టణంలోని వీధులలో డప్పు వాయిద్యాల ఊరేగింపు నిర్వవహించారు. పీర్లసావిడి ఎదురుగా ఉన్న గుండం చుట్టూ పీర్లు తిప్పారు. గత తొమ్మిది రోజులుగా పీర్వసావిడిలో



పీర్లను ఉంచి పండుగను జరుపుకున్నారు. ప్రజలు అధిక సంఖ్యలో ఉత్సవంలో పాల్గొన్నారు. పీర్లసావిడిలను విద్యుత్తు కాంతులతో అలంకరించారు.

## వానరం ప్రాణాన్ని కాపాడిన విద్యుత్తు సిబ్బంది



కారంపూడి, జులై 17 ప్రభాతవార్త: ఆహారం లేక సంచరిస్తున్న కోతులు పట్టణానికి చేరుకున్నారు. ఇళ్లలోనికి వెళ్లి ప్రజలు పెట్టే ఆహారం తిని కాలం గడుపుతున్నాయి. బుధవారం ఓ కోతి ఇళ్లపై నుండి వచ్చి కరెంటు తీగలపై పడింది. కొద్దిసేపు కొట్టుమిట్టాడింది. విద్యుత్తు సరఫరా ఉండటంతో గమనించిన విద్యుత్తు సిబ్బంది వెంటనే విద్యుత్తును నిలిపివేశారు. కోతికి ప్రాణం పోసి మానవత్వాన్ని చాటుకున్నారు. కోతి అక్కడ నుండి కోతులు ఉన్న ప్రాంతానికి వెళ్లిపోయింది.

## కులం పేరుతో దూషించిన వ్యక్తులను శిక్షించాలి

గుంటూరు విద్య,జూలై 17,ప్రభాతవార్త : కులం పేరుతో దూషించిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ జిల్లాఎస్పీని కలసి వినతిపత్రం అందజేశారు.స వ్ర్ణాంధ్ర వ్యవసా ్థపక అధ్యక్షుడు ఏసుబాబును కొందరు వ్యక్తులు కులం పేరుతో దూషిస్తూ,పరుష పదజాలంతో వ్యాఖ్యలు చేసి మానసికంగా ఇబ్బందులకు గురిచేశారు.ఈ సంఘటనపై



పలువురు కార్యకర్తలు గుంటూరు తూర్పు జనసేన పార్టీ ప్రెసిడెంట్ మాచవరపు డేవిడ్,స్వర్ణాంధ్ర ఎమా ్మర్పిఎస్ ఉమ్మడి గుంటూరు జిల్లా ఇన్‌చార్జ్ మక్కెన ప్రభాకర్,గుంటూరు పట్టణ పార్టీ అధ్యక్షులు సుబ ్బయ్య మాదిగ,జిలాని,పూర్ణయ్య తదితరులు జిల్లా ఎస్పీని కలసి పరిస్థితిని వివరించి,బాధ్యులను కఠినంగా శిక్షించాలని కోరారు.

## సెప్టెంబర్ 28,29తేదీల్లో టైప్ రైటింగ్ పరీక్షలు



గుంటూరు కల ్చరల్,జూలై 17,ప్రభాతవార్త : స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్,ఆంధ్రప్రదేశ్ నిర్వహించే మాన్యువల్ టైప్ రైటింగ్ పరీక్షలను స్టేట్ టెక్నికల్ బోర్డు సెప్టెంబర్ 28,29తేదీల్లో టైప్ పరీక్షలను ఇంగ్లీషు,తెలుగు భాషల్లో లోయర్,హైయ్యర్ గ్రేడ్ హైస్పీడ్ పరీక్షలను,ఇంగ్లీష్ జూనియర్ గ్రేడ్ పరీక్షను,హిందీ లోయర్,హైయ్యర్ గ్రేడ్ పరీక్షలను రాష్ట్రవ్యాప్తంగా 35కేంద్రాల్లో,తెలుగు ఇంగ్లీష్ షార్ట్‌హ్యాండ్ పరీక్షలను సెప్టె ంబర్ 21,22తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా 6కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ టైప్ రైటింగ్ అండ్ షార్ట్‌హ్యాండ్ ఇనిస్టిట్యూట్ అసోసియేషన్ గుంటూరు జిల్లా కార్యదర్శి దోనె జయప్రతాప్ తెలిపారు.ఆసక్తిగలవారు జూలై 31వ తేదీ లోపల ఇనిస్టిట్యూట్‌వారిని సంప్రదించి పరీక్ష ఫీజు చెల్లించి,పరీక్షలకు హాజరు కావాలని తెలియజేయుచున్నారు.

## వైసీపీ పాలనలో అక్రమాలపై శ్వేతపత్రం: ఎమ్మెల్యే యరపతినేని

గురజాల, జూలై 17 ప్రభాతవార్తః ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన అక్రమాలు, దోపిడీలపై ప్రజలకు వాస్తవాలు తెలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రాలను విడుదల చేయనున్నట్లు గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో దాదాపు 1.75 లక్షల ఎకరాలు భూ ఆక్రమణలు జరిగాయన్నారు. వీటి విలువ రూ. 35,476 కోట్లుపైనే అన్నారు. ఇళ్ల పట్టాల పేరుతో 10 వేల ఎకరాలు, ఇసుక దందాతో రూ. 9750 కోట్లు దోచుకున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేసినట్లు చెప్పారు. ప్రమాదకరమైన ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాలు సైతం అమలు చేయలేదన్నారు. హౌసింగ్ కాలనీ ఎక్కడ రావాలో ముందుగానే వైసీపీ నేతలు నిర్ణయించే వారన్నారు. ముందే స్థలం కొని ఆ స్థలాన్ని ప్రభుత్వానికి అధిక రేటుకు అమ్మేశారన్నారు. తక్కువ ధరకు రైతుల నుంచి భూములను కొనుగోలు చేసి ఎక్కువ ధరకు ప్రభుత్వానికి ఇళ్ల స్థలాల కోసం అమ్మిన వైసీపీ నేతల బాగోతాలను సాక్ష్యాధారాలతో సహా శ్వేతపత్రంలో పొందుపరిచినట్లు చెప్పారు. వైసీపీ కాజేసిన ప్రతి రూపాయి వసూలు చేసి ప్రజా ఖజానాకు జమకడతాం అన్నారు. విశాఖలో రామానాయుడు స్టూడియో భూములు, వృద్ధాశ్రమానికి ఇచ్చిన హయగ్రీవ భూములు, తిరుపతి, రేణుగుంటలోని మఠం భూములు, పుంగనూరులోని 982 ఎకరాల భూములను వైసీపీ హయాంలో కొట్టేశారన్నారు. దస్పల్లా



భూములు కొట్టేసి ఇళ్లు కట్టారన్నారు. చిత్తూరులో 782 ఎకరాలు, ఒంగోలులో నకిలీ పత్రాలతో రూ. 101 కోట్ల ఆస్థి కాజేందుకు యత్నించారన్నారు. అధికారులను బెదిరించి భూములను పట్టాలు తెచ్చుకున్నారన్నారు. రుషికొండలో రూ. 500 కోట్లతో ప్యాలెస్ కట్టి ప్రజాధనాన్ని వృధా చేశారన్నారు. భూహక్కు పత్రం పేరుతో రూ. 13 కోట్లు ఖర్చు చేశారన్నారు. భూముల రీసర్వే పేరుతో పాస్‌బుక్‌లపై జగన్ చిత్రం ముద్రించుకున్నారన్నారు. వైసీపీ జిల్లా కార్యాలయాల కోసం రెండేసి ఎకరాలను నామమాత్రపు రుసుముతో 33 యేళ్లకు లీజుకు ఇచ్చుకున్నారన్నారు. కొండలను సైతం జగన్‌రెడ్డి ప్రభుత్వం అనకొండలా మింగేశారన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు ఇష్టానుసారంగా అక్రమంగా భూగర్భ వనరులు తవ్వేశారన్నారు. ఇసుకాసురుల అవతారమెత్తి ఇసుకను మింగేశారన్నారు. ఉచిత ఇసుక విధానాన్ని రద్దు చేసి నూతన ఇసుక విధానం పేరుతో భవన నిర్మాణ రంగాన్ని జగన్‌రెడ్డి ప్రభుత్వం కుప్పకూల్చిందన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో ఉన్న నిధులను సైతం వైసీపీ నాయకులు వదిలిపెట్టలేదన్నారు. గృహ నిర్మాణ శాఖలకు సరఫరాల పేరుతో 98 లక్షల టన్నుల ఇసుకను మింగేశారన్నారు. జేపీ వెంచర్స్ చెల్లించాల్సిన మొత్తం నుంచి రూ. 800 కోట్లు మినహాయించారన్నారు. మింగేసిన ఇసుకతో దాదాపు 10 లక్షలకు పైగా ఇళ్లు నిర్మించవచ్చని ఎమ్మెల్యే యరపతినేని అన్నారు.

## ఘనంగా తొలి ఏకాదశి పర్వదినం

వెల్దుర్తి, జులై 17 ప్రభాతవార్త: తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని శైవ క్షేత్రాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో శివపార్వతులకు పూజలు చేశారు. హర హర మహాదేవ నినాదాలతో శివాలయాలు హోరెత్తాయి. ఉప్పలపాడు బుగ్గమల్లేశ్వర దేవస్థానంలో ఆలయ పూజారి



నరసింహమూర్తి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. అలాగే గొట్టిపాళ్ల మార్కండేయ స్వామి, వెల్దుర్తి సింగరాయ సెల దేవాలయాల్లో పూజలు నిర్వహించారు.

## దావుపల్లికి కరెంటు కష్టాలు!

### 30 ఏళ్లయినా మార్చని తీగలు!

వెల్దుర్తి, జులై 17 ప్రభాతవార్త: మండల పరిధిలోని దావుపల్లి గ్రామంలో ప్రజలు తరచుగా విద్యుత్తు అంతరాయాలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నల్లమల అటవీ ప్రాంతంలో ఉన్న ఈ గ్రామానికి 30 సంవత్సరాల క్రితం వేసిన కరెంటు తీగలే అవడంతో అవి చిన్నపాటి గాలులకు కూడా తెగడంతో విద్యుత్తు అంతరాయం ఏర్పడుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఎన్నిసార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం ఏమీ కానరాలేదని వారు వాపోయారు. కొన్నిచోట్ల విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో గ్రామస్థులు కర్రల సహాయంతో విద్యుత్తు లైన్లను వేసుకొని కాలం వెళ్లదీస్తున్నారు. ఎక్కడో మారుమూల అటవీ ప్రాంతంలో నివసించే తమకు తరచుగా విద్యుత్ అంతరాయాలు ఏర్పడం వలన రాత్రివేళల్లో అడవి జంతువుల వలన ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని, ఉన్నతాధికారులు తమ బాధను అర్థం చేసుకొని వెంటనే తమకు విద్యుత్తు స్తంభాలను, కొత్త లైన్లను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



**విద్యుత్తు ఏఈ డేనియేల్:** గ్రామస్థుల ఇబ్బందులపై వెల్దుర్తి విద్యుత్తు శాఖ ఏఈని వివరణ కోరగా సంబంధిత సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని కేంద్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో త్రిఫేస్ విద్యుత్తును మంజూరు చేసిందని, దానికి సంబంధించిన పనులు అతి త్వరలో ప్రారంభం కానున్నాయని, పనులు ప్రారంభం కాగానే మొట్టమొదటగా దావుపల్లి గ్రామంలోని కొత్తలైన్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అటవీ ప్రాంతంలో ఈ గ్రామం ఉండటం వల్ల అటవీ అధికారుల సమస్యతో కొంత ఆలస్యం అయిన మాట వాస్తవమేనని వారి అనుమతులు తీసుకొని పనులు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు.

## భక్తులతో పోటెత్తిన ఆలయాలు

విజయపురిసౌత్, జులై 17 ప్రభాతవార్త: తొలి ఏకాదశి సందర్భంగా పలు శైవ, వైష్ణవ ఆలయాలకు భక్తులు పోటెత్తుతున్నారు. తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుండటంతో పలు ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. పుణ్యస్నానాలు ఆచరించి ఆలయంలో దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి, దైవస్మరణలో నిమగ్నమయ్యారు. అటు ఎత్తిపోతలలో కొలువైన దత్తాత్రేయ దేవస్థానానికి భక్తుల రద్దీ పెరిగింది. వచ్చిన భక్తులకు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి సర్పంచ్ పసుపులేటి బ్రహ్మానాయుడు, ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు దారునాయక్, గ్రామ నాయకులు, భట్టు సత్యనారాయణ, పగడాల నాగేశ్వరరావు, బిట్టు నరసింహారావు, నడిపెద్దిరాజు వెంకటేష్‌నాయక్, ఈవో సాంబయ్య, దేవస్థానం పూజలు, అన్నదాన కార్యక్రమాల్లో చుండూరు నరసింహారావు, ఒరుగంటి జయప్రకాష్ రెడ్డి, పుట్టా బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు. ఆలయాల్లో భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. విజయపురిసౌత్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు.





బుధవారం పిడుగురాళ్ల మాయాబజార్‌లో పీర్ల పండుగ కోలాహలం (పిడుగురాళ్ల-ప్రభాతవార్త)

# ప్రైవేటు రంగంలో 100% రిజర్వేషన్లు!

## వెంటనే పోస్టు కూడా డిలిట్ చేసిన కర్ణాటక సిఎం



**బెంగళూరు, జులై 17:** కర్ణాటకలో అన్ని గ్రూప్ సి, గ్రూప్ డి పోస్టుల్లో ప్రైవేటు కంపెనీలతో సహా రాష్ట్రంలో నూరుశాతం రిజర్వేషనన్లు అమలు చేస్తామని ప్రకటించి సోషల్‌మీడియా ఖాతాలో పోస్టుపెట్టిన ముఖ్యమంత్రి సిద్దరామయ్య వెను వెంటనే ఆ పోస్టును డిలిట్‌చేసారు. అయినా కూడా ఆపోస్టు భారీగా వైరల్ అయిపోయింది. ప్రైవేటు సంస్థల్లో రిజర్వేషన్లు 70శాతానికి పరిమితిచేస్తామని, మేనేజ్‌మెంట్ కాని స్థాయి పదవుల్లో 50శాతం, మేనేజ్‌మెంట్ స్థాయి ఉద్యోగులకు 50శాతం వంటివి అమలుచేస్తామని కార్మిక మంత్రి సంతోష్ లాడ్ వివరణ ఇచ్చారు. మేనేజ్‌మెంట్ స్థాయిలో రిజర్వేషన్లు 50శాతానికి అమలుచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇక ఇతర కోటాలో 70శాతం వరకూ రిజర్వేషన్లు అవసరం అవుతాయని చెపుతున్నారు.

ఈరిజర్వేషన్ పూల్‌లో అర్హులైన అభ్యర్థులు లభించనిపక్షంలో రాష్ట్రం బయటినుంచి తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కన్నడిగుల్లో నిపుణులైన వారు లభించనిపక్షంలో ఔట్‌సోర్సింగ్‌లో నియమించుకోవచ్చన్నారు. స్థానికులకే ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇవ్వాలన్నదే తమ అభిమతమని అన్నారు. నిపుణులైన ఉద్యోగులకోసం ప్రత్యేకచట్టం తీసుకునిరాను న్నట్లు తెలిపారు. కర్ణాటకలో నిపుణులైన ఉద్యోగులు ఉన్నారని, మంచి ప్రతిభ కలిగిన ఉద్యోగులున్నారని, అనేక ఇంజనీరింగ్‌కళాశాలలు కూడా ఉన్నాయని, వైద్యకళాశాలలు, అంతర్జాతీయ స్కూళ్లు ఎన్నో ఉన్నాయన్నారు. అందువల్లనే మేం స్థానికులకు 70శాతం రిజర్వేషన్ అమలుచేయాలనికోరుతున్నట్లు తెలిపారు. ప్రతిభ అందుబాటులో లేనిపక్షంలో వారు బయటినుంచి ఎలాగూ తీసుకుంటారని కార్మిక మంత్రి చెప్పారు. ముందురోజు సిద్దరామయ్య 100శాతం రిజర్వేషన్ ప్రకటిస్తామని ఎక్స్‌లో ప్రకటించారు.

కేబినెట్ సమావేశంలోనే కన్నడిగులకు నూరు శాతం రిజర్వేషన్లు అమలుచేయాలని చట్టం తీసుకువచ్చేందుకు ఆమోదం లభించిందని, కేటగిరీ, సీ, డి గ్రేడ్ పోస్టుల్లో అన్ని ప్రైవేటు పరిశ్రమల్లో ఈ రిజర్వేషన్ అమలుచేయాల్సి ఉంటుందని తెలిపారు. కన్నడిగులు తమ సొంత రాష్ట్రంలో సంతోషకరమైన జీవనం సాగించాలన్నదే తమ అభిమతమని అన్నారు. కన్నడ భూమిలో ఉపాధికోసం వెంపర్లాడాల్సి పరిస్థితి రాకూడదన్నారు. అయితే బిజినెస్ లీడర్లు మాత్రం ఈ విధానంపై తీవ్ర వ్యతిరేకత చూపించారు. ఐటి రంగంపరంగా బెంగళూరు క్యాపిటల్‌గా నడుస్తోంది. అత్యంత నిపుణులైనవారికి మినహాయింపు ఉండాలని పారిశ్రామికవేత్త కిరణ్ మజుందార్‌షా అన్నారు. కిరణ్‌మజుందార్‌షా కంపెనీ రిజిస్టరు కార్యాలయంలో బెంగళూరు ఎలక్ట్రానిక్స్ నగరంలో ఉంది. 800 ఎకరాల విస్తీర్ణంలోని టెక్నాలజీ హబ్‌లో ఉంది. ఇక్కడే విప్రో, ఇన్ఫోసిస్; టెక్‌మహీంద్ర మరికొన్ని సంస్థలున్నాయి. బయోకాన్ పరిశ్రమలో 16,500 మందికిపైగా పనిచేస్తున్నారు. కర్ణాటక అసోచామ్ కోఛైర్మన్ ఈ నిర్ణయం హ్రస్వదృష్టితో కూడుకున్నదని గేలిచేసారు.



భారీ వర్షాలతో గోరక్‌పూర్‌లోని పలు ప్రాంతాలు వరదనీటిలో మునిగిన దృశ్యం

# ఉద్యోగాలకోసం తొక్కిసలాట



**ముంబయి, జులై 17:** ఉద్యోగాలకోసం నిర్వహించిన రిక్రూట్‌మెంట్ డ్రైవ్ తొక్కిసలాటగా మారింది. 2216 ఉద్యోగాలకోసం 25వేల మంది అభ్యర్థులు హాజరుకావడంతో ముంబయిలో ఎయిర్ ఇండియా ఆవరణ మొత్తం తొక్కిసలాటగా మారింది. వీరందరిని నియంత్రించేందుకు ఎయిర్ ఇండియా ఎయిర్‌పోర్టు సర్వీసెస్ లిమిటెడ్ సిబ్బంది ఎంతో సతమతం అయ్యారు. భారత్‌లోని మేజర్ ఎయిర్‌పోర్టుల్లో గ్రౌండ్ హ్యాండ్లింగ్ సేవలు ఈ కంపెనీ అందిస్తున్నది.

అభ్యర్థులు ఒకరినొకరు తోసుకుంటూ ఫారం కౌంటర్లవద్దకు చేరుకోవడం కనిపించింది. అభ్యర్థులు నీరు ఆహారం లేకుండా గంటలకొద్దీ వేచి ఉండేపరిస్థితి ఏర్పడింది. విమానాల్లోకి లగేజి, కార్గో లోడింగ్ అన్‌లోడింగ్ సేవలు అందిస్తుంది. బ్యాగేజి బెల్టులు, ర్యాంప్ ట్రాక్టర్లను కూడా ఈ సిబ్బంది నిర్వహిస్తారు. ప్రతి విమానానికి కనీసం ఐదుగురు లోడర్లు అవసరం అవుతారు. లగేజి, కార్గో, ఆహారసరఫరాకోసం వీరిని నియమిస్తారు. ఎయిర్‌పోర్టు లోడర్లకు 20 వేలనుంచి 25 వేలు ఉంటుంది. ఓవర్‌టైమ్ అలవెన్సులు అన్నీ కలుపుకుంటే 30 వేలవరకూ ఉంటుంది. విద్యార్హతలు కేవలం బేసిక్ అర్హతలుంటే చాలు. అయితే అభ్యర్థుల మంచి శారీరక దారుఢ్యంతో ఉండాలి. అయితే ఈ పోస్టులకు డిగ్రీ హోల్డర్లు, పిజి హోల్డర్లు కూడా హాజరయ్యారు. గతవారంలోనే గుజరాత్ బారుచ్ జిల్లాలోని అంక్లేశ్వర్‌లో ఉద్యోగార్థులకోసం నిర్వహించిన ఇంటర్వ్యూలకు వందలాది మంది తోసుకుని రావడం విడియోలు వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఒకప్రైవేటు సంస్థలో పది ఉద్యోగలకు 1800 మంది అభ్యర్థులు దరఖాస్తుచేసుకున్నారు. అయితే ముంబయి తొక్కిసలాటపై ఎయిర్ ఇండియా ఇప్పటివరకూ స్పందించలేదు. ఇదే అదనుగా దేశంలో నిరుద్యోగ సమస్య ఎంతగా పెరిగిందో అర్థం అవుతోందంటూ విపక్ష ఎంపిలు, విపక్ష మంత్రులు మండిపడుతున్నారు. బిజెపి హయాంలో నిరుద్యోగం ఎంత ప్రబలిపోయిందో తెలుస్తోందని దేశవ్యాప్తంగా ఇదే తీరును మోడీ ప్రభుత్వం అమలుచేయాలని చూస్తున్నదంటూ విమర్శలతో ధ్వజమెత్తారు.



## నా కొడుకు తప్పు చేసి ఉంటే
# ఉరి తీయండి
## కర్ణాటక మాజీ మంత్రి రేవణ్ణ

**బెంగళూరు, జులై 17:** 'నా కొడుకు తప్పు చేసి ఉంటే ఉరి తీయండి' అంటూ శాసనసభలో మాజీ మంత్రి, జెడిఎస్ నేత రేవణ్ణ విరుచుకు పడ్డారు. ప్రతిపక్షనేత అశోక్ వాల్మీకి కార్పొరేషన్‌కు సంబంధించిన అవినీతి కేసును విచారిస్తున్న సిట్ అధికారుల తీరుకు, ప్రజ్వల్ రేవన్న కేసులో సిట్ ప్రవర్తించిన విధానాన్ని పోల్చారు. ఇదే సందర్భంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రిజ్వాన్ అర్షద్, నారాయణస్వామి, నరేంద్రస్వామి తదితరులు అదేం చిన్న కేసా? అంటూ మండిపడ్డారు. ఒకానొక దశలో మహిళ మర్యాద వెనక్కొస్తుందా అంటూ ప్రశ్నించారు. కోట్ల రూపాయలు అవినీతి ఉంటే కట్టించవచ్చు అన్నారు. ఇదే సందర్భంలో రేవన్న జోక్యం చేసుకుని తన పేరు ప్రస్తావించారని, తాను మాట్లాడాలంటూ అభ్యంతరం తెలిపారు. తన కుమారుడు తప్పు చేసి ఉంటే ఉరి తీయనీ, డిజి ఆఫీసులో ఓ మహిళ చేత ఫిర్యాదు రాయించారని ఆరోపించారు. పోలీసు అధికారుల పట్ల అనుచితంగా మాట్లాడారంటూ అధికార పక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో మరోసారి సభ గందరగోళమైంది.

# యుపి సిఎం, డిప్యూటీ సిఎం మధ్య విభేదాలు!



**లక్నో, జులై 17:** సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం ఉత్తరప్రదేశ్‌లోని బిజెపి యూనిట్‌లో లుకలుకలు బయటపడుతున్నాయి. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, డిప్యూటీ సిఎం కేశవ్ ప్రసాద్ మౌర్యకు మధ్య బేదాభిప్రాయాలు ఉన్నాయంటూ కొంతకాలంగా వార్తలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే బిజెపి జాతీయాధ్యక్షుడు జెపి నడ్డాతో కేశవ్‌ప్రసాద్ ఢిల్లీలో ఒంటరిగా భేటీ అయ్యారు. వీరి భేటీ ఈ ఊహాగానాలకు మరింత ఊతమిస్తోంది. అంచనాలకు భిన్నంగా ఇటీవల లోక్‌సభ ఫలితాలు వెలువడ్డాయి. దీంతోపాటు రాష్ట్రంలో త్వరలో ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో నడ్డాతో కేశవ్ ఒంటరిగా ఢిల్లీలో సమావేశం కావడం చర్చకు దారి తీసింది. గంటపాటు జరిగిన ఈ భేటీలో 10 అసెంబ్లీ స్థానాల్లో జరగనున్న ఉప ఎన్నికలపై నేతలు చర్చించినట్లు తెలుస్తోంది. ఈ భేటీలో సిఎం పదవిలో మార్పు గురించి ఎలాంటి చర్చ జరగలేదని సమాచారం. అయితే ఉప ఎన్నికల అనంతరం యోగి ఆదిత్యనాథ్ మంత్రివర్గంలో మార్పులు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి కొన్ని స్థానాల్లో పరాజయం పాలైంది. దీనికి యోగి పనితీరు కూడా ఒక కారణమని పార్టీ నేతలు విమర్శించారు. బిజెపి అతి విశ్వాసమే ఓట్లు కోల్పోయేలా చేసిందని యోగి ఇటీవల చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీశాయి. యుపి బిజెపి చీఫ్ భూపేంద్రచౌదరి కూడా నడ్డాతో విడిగా సమావేశమైనట్లు సమాచారం. పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలను తొలగించేందుకు కృషి చేయాలని నడ్డా సూచించినట్లు వర్గాల పేర్కొన్నాయి. యుపి బిజెపి యూనిట్‌లోని అంతర్గత విభేదాలు బయటకురావడంతో ప్రతిపక్ష సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ విమర్శలు గుప్పించారు. కాషాయ పార్టీ అంతర్గత విభేదాల ఊబిలో చిక్కుకుపోయింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల గురించి ఆలోచించడం మానేసింది అని విమర్శించారు.

## పోలీస్ స్టేషన్‌లోనే తల్లికి
# నిప్పంటించిన తనయుడు



**లక్నో, జులై 17:** ఆస్తి తగాదాల నేపథ్యంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన ఒక వ్యక్తి అక్కడ తన తల్లికి నిప్పంటించాడు. షాకైన పోలీసులు మంటలు ఆర్పి ఆమెను కాపాడేందుకు ప్రయత్నించారు. అయితే తీవ్రంగా కాలిన గాయాలైన ఆ మహిళ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. ఉత్తరప్రదేశ్‌లోని ఆలిగఢ్‌లో ఈ సంఘటన జరిగింది. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో భూమి వివాదం నేపథ్యంలో ఒక కుటుంబం ఖైర్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుంది. ఒక మహిళ, ఆమె కొడుకు ఒక పక్కకువెళ్లారు. ఆమహిళ తన ఒంటిపై పెట్రోలు పోసుకుంది. లైటర్‌తో నిప్పంటించుకుంటానని బెదిరించింది. కాగా పోలీసులు ఆమహిళప్రయత్నాన్ని అడ్డుకునాను. ఆమె చేతిలోని లైటర్‌ను లాక్కోగా కిందపడింది.

అయితే మొబైల్ ఫోన్‌లో విడియో రికార్డుచేస్తున్న మహిళ కుమారుడు వెంటనే కిందపడిన లైటర్‌తీసుకున్నాడు. ఆ లైటర్‌తో తన తల్లికి నిప్పంటించాడు. మంటల్లో ఆమె కాలుతుండటాన్ని మొబైల్‌ఫోన్‌లో రికార్డు చేసాడు. మరోవైపు ఇది చూసి పోలీసులు షాక్ అయ్యారు. మంటల్లో కాలుతున్న ఆమహిళను కాపాడేందుకు ప్రయత్నించారు. గోనెసంచులు కప్పి, మట్టిచల్లి మంటలు ఆర్పి వేసారు.

40శాతం కాలినగాయాలయిన ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఆ మహిళ మరణించింది. మృతురాలిని హేమలతగా పోలీసులు గుర్తించారు. తల్లికి నిప్పంటించిన 22 ఏళ్ల కుమారుడు గౌరవ్‌ను అరెస్టుచేసారు. ఈ సంఘటనపై కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీస్ స్టేషన్‌ప్రాంగణంలోని సిసిటివిల్లో రికార్డయిన విడియో క్లిప్ సోషల్‌మీడియాలోవైరల్ అయింది.

# పూజా ఖేడ్కర్ ఇంటిపైకి బుల్డోజర్
## అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ కార్పొరేషన్ చర్యలు

**ముంబయి, జులై 17:** అధికార దుర్వినియోగం, యూపిఎస్సీకి తప్పుడు అఫిడవిట్ సమర్పించారన్న ఆరోపణలతో మహారాష్ట్రకు చెందిన ట్రెయినీ ఐఎఎస్ పూజా ఖేడ్కర్ వివాదంలో చిక్కుకున్నారు. తాజాగా పుణెలోని ఆమె కుటుంబం నివాసం బయట ఉన్న అక్రమ నిర్మాణాలపై పుణె మున్సిపల్ కార్పొరేషన్ చర్యలు చేపట్టింది. ఆ ఇంటికి ఆనుకుని ఉన్న నిర్మాణాలను బుల్డోజర్‌తో కూల్చివేసింది. ఇందుకు సంబంధించిన పిఎంసి ఇప్పటికే నోటీసులు ఇచ్చినా ఆ కుటుంబంనుంచి ఎలాంటి స్పందనా రాలేదని అధికారులు వెల్లడించారు. పుణెలో బ్యూరోక్రాట్‌గా పదవిని దుర్వినియోగం చేయడం, ఇతర డిమాండ్లతో కొద్దిరోజుల క్రితం ఖేడ్కర్ పేరు వార్తల్లోకి ఎక్కింది. ఆమె తన ప్రైవేట్ ఆడి కారుకు సైరన్, మహారాష్ట్ర ప్రభుత్వ స్టిక్కర్, వివిఐపి నంబర్ ప్లేట్లను అనుమతి లేకుండా వాడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దీంతో ఆమెను మహారాష్ట్ర ప్రభుత్వం వాసిమ్‌కు బదలి చేసింది.

వాస్తవానికి ప్రొబెషన్‌లో ఉండే జూనియర్ అధికారులకు ఈ సౌకర్యాలు లభించవు. ఇక ఆ వివాదం తర్వాత నుంచి ఆమెకు సంబంధించి రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తోంది. తన దివ్యాంగ ధృవీకరణకు చూపిన పత్రాల్లో కూడా అవకతవకలు ఉన్నట్లు సమాచారం. ఆమె చూపిన ఓ పత్రాల్లో ఇంటి చిరునామా కాకుండా ఓ ఫ్యాక్టరీ అడ్రెస్ ఉన్నట్లు తాజాగా బయటకు వచ్చింది.

సదరు ఇంజనీరింగ్ కంపెనీ స్థానిక పురపాలక సంఘానికి రూ.2.7 లక్షల పన్నులు బకాయి ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే పుణె కలెక్టర్ సుహాస్ దివాసె తనను వేధిస్తున్నారని ఖేడ్కర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వాసిమ్‌లోని పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఆమె తండ్రి దిలీప్ ఖేడ్కర్‌పై కూడా ఆరోపణలు వస్తున్నాయి.

ఆయన మహారాష్ట్ర ప్రభుత్వం పనిచేసిన సమయంలో ఆదాయానికి మించిన ఆస్తుల్ని కూడబెట్టారని వాటి సారాంశం. ప్రస్తుతం ఈ వ్యవహారంలో అవినీతి నిరోధక సంస్థ ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించింది.

# యేడాదికి రెండుసార్లు సిబిఎస్ఇ పరీక్షలు!

**న్యూఢిల్లీ, జులై 17:** సిబిఎస్ఇ పది, 12వ తరగతి బోర్డుపరీక్షలను ఏడాదికి రెండుసార్లు నిర్వహించేలా కేంద్ర విద్యాశాఖ కొంతకాలంగా ముమ్మర కసరత్తుచేస్తోంది. 2025-26విద్యాసంవత్సరం నుంచే ఈ సరికొత్త విధానాన్ని అమలుచేసేలా వ్యూహరచన చేయాలని ఇప్పటికే సిబిఎస్ఇని కోరింది. ఈ క్రమంలోనే 12వ తరగతి పరీక్షలపై త్వరలోనే ఒక నిర్ణయానికి రానున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం మార్చిలోఒకసారి, జూన్‌లో రెండోసారి నిర్వహించే అంశాన్ని కేంద్రం పరిగణనలోకి తీసుకున్నట్లు సమాచారం. ఏడాదిలో రెండుసార్లు బోర్డుపరీక్షలనునిర్వహించే అంశంపై పాఠశాలల ప్రిన్సిపాళ్లతో సిబిఎస్ఇ విస్తృత చర్చలు జరిపింది. ఇందులో సెమిస్టర్ విధానంపై చర్చించగా దానిపైఏకాభిప్రాయం కుదరలేదు. ఎప్పటిలాగే ఫిబ్రవరి మార్చిలో 12వ తరగతి విద్యార్థులకు బోర్డుపరీక్ష నిర్వహించి ఆ తర్వాత జూన్‌లో మరోసారి అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది. ఈ సిఫారసులను కేంద్ర విద్యాశాఖ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 12వ తరగతి విద్యార్థులకు ఫిబ్రవరి మార్చిలో బోర్డు పరీక్షలు నిర్వహిస్తూ మేనెలలో ఫలితాలు విడుదలచేస్తున్నారు. ఆ తర్వాత విద్యార్థులు ఏదైన ఒక సబ్జెక్టులో మాత్రమే మార్కులను పెంచుకునేందుకు సప్లిమెంటరీ పరీక్షలు రాయవచ్చు.

పాస్‌కాని కంపార్ట్‌మెంట్ విద్యార్థులకు సప్లిమెంటరీ రాసే విధానం ఉంది. ఇపుడు కొత్త విధానం అమలుకువస్తే మార్చిలో పరీక్షలురాసిన విద్యార్థులు జూన్‌లోమరోసారి అన్ని పరీక్షలు రాసేందుకు వీలుంటుంది. అయితే అదిపూర్తిగా విద్యార్థుల ఐచ్ఛికమే కానీ తప్పనిసరేంకాదట. ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశపరీక్ష జెఇఇ మాదిరిగానే విద్యార్థులు తమ ఉత్తమ స్కోరును ఎంచుకునే అవకాశం కల్పించనున్నట్లు తెలుస్తోంది. రెండోసారి అన్నిపరీక్షలు కాకుండాతమకు మార్కులు తక్కువ వచ్చిన ఒకటో, రెండోపరీక్షలు కూడా రాసుకునే వెసులు బాటు ఇస్తారని అంచనా. సిబిఎస్ఇ బోర్డు పరీక్ష లను సంస్కరించడం ఇదితొలిసారేమీ కాదు. 2009లో పదో తరగతికి సిసిఇవిధానంప్రవేశపెట్టారు. 2017లో దీన్నిఎత్తివేసి మళ్లీ పాతవిధా నమే అమలుచేసారు. కొవిడ్‌సమయంలోనూ 10,12 తరగతుల వార్షిక పరీక్షలను రెండుసార్లు నిర్వహించి తిరిగి పాతపద్ధతినే కొనసాగిస్తున్నారు.

# పూరీలో నేడు తెరుచుకోనున్న రహస్య గది
## తాత్కాలిక స్ట్రాంగ్ రూంకు సంపద తరలింపు

**భువనేశ్వర్, జులై 17:** ఒడిశాలోని పూరీ శ్రీక్షేత్ర రత్న భాండాగారం రహస్య గది తలుపులు గురువారం తెరుచుకోనున్నాయి. ఇందుకు ఉదయం 9.15 నుంచి 12.15 గంటల వరకు శుభముహూర్తంగా నిర్ణయించారు. దీంతో దేశమంతా ఇప్పుడు ఆసక్తిగా చూస్తోంది. శ్రీక్షేత్ర కార్యాలయంలో భాండాగారం అధ్యయన సంఘం అధ్యక్షుడు జస్టిస్ బిశ్వనాథ్ రథ్ నేతృత్వంలో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయించారు. సమావేశం అనంతరం జస్టిస్ రథ్, ఆలయ పాలనాధికారి అరవింద పాడి విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 14న భాండాగారంలోని తొలి రెండు గదుల్లో ఉన్న పురుషోత్తముని సంపద బయటకు తీసి తాత్కాలిక స్ట్రాంగ్‌రూంకు తరలించాం. ఇదంతా వీడియోగ్రఫీ చేయించాం. ఈ నెల 18న రహస్య గదిని తెరిచి, అందులోని సంపదను మరో తాత్కాలిక స్ట్రాంగ్‌రూంలో భద్రపరుస్తాం. అనంతరం ఈ భాండాగారాన్ని పురావస్తు శాఖకు మరమ్మతుల నిమిత్తం అప్పగిస్తాం. పనులు పూర్తయ్యాక సంపదనంతా మళ్లీ రహస్య గదికి తెచ్చి, ఆభరణాల లెక్కింపు చేపడతామని వెల్లడించారు. రహస్య గది తెరుస్తున్న కారణంగా శ్రీక్షేత్రంలోకి గురువారం ఉదయం నుంచి భక్తుల ప్రవేశాన్ని నిలిపివేసినట్లు ఆలయ పాలక మండలి ప్రకటించింది.

# హర్యానాలో అగ్నివీర్‌లకు 10% రిజర్వేషన్
## సిఎం నాయబ్‌సింగ్ సైనీ



**చండీఘడ్, జులై 17:** హర్యానాలోని పోలీస్, మైనింగ్ గార్డు ఉద్యోగాల్లో అగ్నివీర్‌లకోసం పది శాతం ఉద్యోగాలు రిజర్వుచేస్తున్నట్లు ముఖ్యమంత్రి నాయబ్‌సింగ్ సైనీ ప్రకటించారు. అగ్నిపథ్ స్కీంపై కేంద్రం, విపక్షాలమధ్య నడుస్తున్న వివాదం నేపథ్యంలో బిజెపి పాలిత రాష్ట్రాలు అగ్నివీర్‌కు రిజర్వేషన్లప్రకటిస్తున్నాయి. వచ్చే అక్టోబరులోనే రాష్ట్రం ఎన్నికలకు వెళుతున్నందున ప్రభుత్వం ఇప్పటినుంచే ఓటర్లను ఆకర్షించే కార్యక్రమాలు ప్రారంభించింది. 2022లో ప్రారంభించిన అగ్నిపథ్ స్కీంతో స్వల్పకాలింగా సాయుధ బలగాల్లోకి అభ్యర్థులుప్రవేశించే వీలుంటుంది. 17.5 నుంచి 21 ఏళ్ల వయసువారు నాలుగేళ్ల కాలానికి మిలిటరీలో పనిచేసే వీలు కలుగుతుంది. అయితే సైనికాధికారుల విచక్షణమేరకు వీరిలో 25శాతం మందిని 15ఏళ్లపాటు కూడా కొనసాగించుకోవచ్చు. మిగిలినవారికి ఆర్థిక ప్యాకేజిని ప్రకటించి పంపిస్తారు. ఈ పథకం కింద రిక్రూట్ అయినవారిని అగ్నివీర్‌లని పిలుస్తారు. ఇదే విషయమై ముఖ్యమంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఈ పథకంపై అనవసర రాద్ధాంతం చేస్తోందని నిపుణులైన యువతకోసం ప్రధానిమోడీ అన్ని వర్గాలతో చర్చలు జరిపి ఈ పథకం ప్రారంభించారని అన్నారు.

గ్రూప్‌సి, గ్రూప్‌డి పోస్టుల్లో మరో మూడేళ్ల వీరికి వయోపరిమితి సడలింపులు కూడా ఇస్తున్నట్లు తెలిపారు. అయితే మొదటి బ్యాచ్ అగ్నివీర్‌లకు ఐదేళ్లపాటు వయోపరిమితి సడలింపు ఉంటుందనికూడా సైనీచెప్పారు. ఒక అగ్నివీర్‌కు ప్రైవేటు కంపెనీ 30 వేల వరకూ జీతం చెల్లిస్తుంటే ప్రభుత్వం ఆ కంపెనికి 60వేల వరకూ వార్షిక సబ్సిడీ అందిస్తుందని సీఎం తెలిపారు. వివిధ కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు, విభాగాలుకూడా మాజీ అగ్నివీర్‌లను ఎంపికచేసుకునేందుకు ముందుకు వచ్చాయని తెలిపారు.


# అమెరికాలో భారత రాయబారిగా వినయ్‌క్వాత్రా



**న్యూఢిల్లీ, జులై 17:** రిటైర్డ్ దౌత్యవేత్త వినయ్ క్వాత్రాను కేంద్ర ప్రభుత్వం అమెరికా తదుపరి రాయబారిగా నియమించింది. అతిత్వరలోనే అమెరికా అధ్యక్ష ఎన్నికలకు వెళుతున్న తరుణంలో కొత్తరాయబారి నియామకం రెండుదేశాలమధ్య దౌత్యబంధాన్ని మరింత పెంచుతుందని భారత్ విశ్వసిస్తోంది. ఈనెలలోనే వినయ్‌క్వాత్రా భారత విదేశాంగశాఖ కార్యదర్శిగా పదవీ విరమణచేసారు. ఆయన్ను ఇపుడు కొత్త అమెరికా రాయబారిగా నియమించడంవల్ల అమెరికాలో నవంబరు ఎన్నికల తర్వాత నాయకత్వ మార్పు వస్తే రెండుదేశాలమధ్య సంబంధాలను పటిష్టంచేయడంలో క్వాత్రా కీలకంగా వ్యవహరించగలరని కేంద్రం అంచనా వేస్తోంది.

గడచిన రెండు దశాబ్దాలుగా భారత్, అమెరికాలు ఎంతో సన్నిహిత సంబంధాలతో కొనసాగుతున్నాయి. గత ట్రంప్, ప్రస్తుత బైడెన్ హయాంలో కూడా మంచి సంబంధాలే నడిచాయి. అంతేకాకుండా అమెరికాలో 2019లో నిర్వహించిన ర్యాలీలో ఆనాటి అధ్యక్షుడు ట్రంప్‌తోపాటు మోడీ కూడా పాల్గొన్నారు. గతంలో చైనా రాయబారిగా కూడా పనిచేసారు. విదేశాంగశాఖ కార్యదర్శిగా పదవీ విరమణచేసిన తర్వాత ఫ్రాన్స్ రాయబారిగా కూడా పనిచేసారు. ప్రస్తుత అమెరికా రాయబారి తరన్‌జిత్ సింగ్ సంధు తన పదవీకాలం జనవరిలోనే పూర్తిచేసుకోవడంతో ప్రస్తుతం ఖాళీగా ఉంది. అందుకే కేంద్రంతక్షణమే ఈ ఖాళీని భర్తీచేసింది.

## ధోవతి, తలపాగాతో వచ్చిన రైతును
# అడ్డగించిన మెట్రోమాల్ సెక్యూరిటీ
## సోషల్ మీడియాలో వైరల్ కావడంతో దిగివచ్చిన మేనేజ్‌మెంట్



**బెంగళూరు, జులై 17:** మెట్రోపాలిటన్ నగరంలో పంచెచొక్కా కండువాతో వచ్చిన ఒక వృద్ధరైతును మాల్ నిర్వాహకులు సిబ్బంది లోపలికి ప్రవేశించకుండా నిలిపివేసారు. కేవలం పంచకట్టుకుని వచ్చినందుకే ఈ రైతును నిలిపివేసారని నెటిజన్లు తీవ్ర విమర్శలతో ధ్వజమెత్తారు. జిటి మాల్‌కు వచ్చిన ఆ రైతు తన కుమారుడితో కలిసి సినిమా చూడాలని వచ్చాడు. అయితే సెక్యూరిటీ గార్డులు ఆతడి ధోతీ చొక్కాలను చూసి లోనికి అనుమతించలేదు. పంచెలుకట్టుకున్నవారిని అనుమతించవద్దని మేనేజ్‌మెంట్ నిబంధనలు ఉన్నాయని, లోనికి వెళ్లాలంటే ప్యాంట్లు వేసుకుని రావాల్సిందేననిసెక్యూరిటీ గార్డులు స్పష్టంచేయడం మరింత విడ్డూరంగా ఉంది. అయితే ఈ విడియోలు వైరల్ కావడంతో సెక్యూరిటీ సిబ్బంది రైతు ఆతని కుమారుడికి క్షమాపణలు చెప్పారు. సోషల్ మీడియాలోకూడా అనేకమంది మేనేజ్‌మెంట్‌పై ధ్వజమెత్తారు.

ఒక వయోవృద్ధుడిపట్ల ఇదేనా మేనేజ్‌మెంట్ అనుసరించే వైఖరి అంటూ నిప్పులు చెరిగారు. రైతు సంఘాలుకూడా జిటిమాల్ ఎదుట బుధవారం ఉదయం భారీ ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. మాల్ నిర్వాహకులపై పోలీపులు తక్షణమే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో వేలాదిగా రైతులు ఉద్యమిస్తారని రైతునేత కురుబురు శాంతకుమార్ స్పష్టం చేసారు. అలాగే బెంగళూరులోని రాజాజినగర్ స్టేషన్‌లో తలపాగా చుట్టుకుని వచ్చిన ఒక రైతును మెట్రో రైలు సిబ్బంది అడ్డగించారు. అప్పుడు కూడా విడియోలు వైరల్ కావడంతో తర్వాత ఆ రైతును ప్లాట్‌ఫామ్‌పైకి అనుమతించారు.

# పద్మావతి మహిళావర్సిటీలో జాతీయ స్థాయి సెమినార్

**తిరుపతి విద్య, జులై 17, ప్రభాతవార్త** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తిరుపతిలో మహిళా



జాతీయస్థాయి సెమినార్‌లో పాల్గొన్న ప్రొఫెసర్లు

అధ్యయన కేంద్రం, ఎస్వీ యూనివర్సిటీ విద్యా విభాగం, ఇండియన్ అడల్ట్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ న్యూఢిల్లీ వారి సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ స్థాయి సెమినార్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 ఫాత్ వే ఫర్ ద ట్రాన్స్ఫర్మేషన్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ స్టేటస్, చాలెంజ్స్, స్టాటజీస్ 17,18వ తేదీలలో నిర్వహిస్తున్నారు. నేడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్ డి. ఉమాదేవి సెమినార్ యొక్క థీమ్‌ని వివరించారు. ముఖ్యంగా భారతదేశంలో నైపుణ్యాలతో కూడిన విద్య చాలా అవసరమని ఎన్ఈపి 2020లో సామాజిక అవసరాలతో కూడిన విద్య పాలసీలు తీసుకురావల్సిన ఆవశ్య కత. ఈ సెమినార్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు. ప్రొఫె సర్ ఎల్. రాజా ఫార్మల్ డీన్, జీఆర్ఐ, ప్రెసిడెంట్ ఐఏఈఏ ఈ కార్యక్రమానికి ప్రెసిడెంట్‌గా వ్యవ హరించారు. ఆయన నైపుణ్యాలు, సాధికారత, ట్రాన్స్ఫర్మేషన్ గురించి తెలిపారు. డాక్టర్ పార్థసారథి, అసిస్టెంట్ డైరెక్టర్ భారతి దాసన్ విశ్వవిద్యాలయం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉన్నారు. ప్రాథమిక స్థాయి వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించారు. విద్యకి బడ్జెట్ ఎక్కువ కేటాయించాలని అప్పుడే దేశం అభ్యున్నతి స్థాయిలో ఉంటుందన్నారు. తదుపరి కేసి చైదరి, అడ్వైజర్ ఐఏఈఏ, న్యూఢిల్లీ మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో విద్య నేర్చుకోవడానికి వయస్సుతో సంబంధం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సావనీరు రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమానికి జాతీయ స్థాయిలో భారతదేశంలోని మహారాష్ట్ర, గుజరాత్, వెస్ట్ బెంగాల్, కేరళ, ఢిల్లీ నుంచి వివిధ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న ఆచార్యులు, విద్యార్థులు, మహిళా విశ్వవిద్యాలయం వెంకటేశ్వరా విశ్వవిద్యాలయం తదితరులు పాల్గొన్నారు.

# భూసారం పెంపునకు ప్రాధాన్యత

## - వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీరావు



వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీరావుకు అభినందనలు తెలుపుతున్న సిబ్బంది

**విజయవాడ,జూలై17,ప్రభాతవార్తప్రతినిధి:** శతాబ్దాల కాలం నుంచి అన్నపూర్ణగా పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులు ఆదాయం పెంపే లక్ష్యమని నూతనంగా వ్యవసాయ శాఖ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్. ఢిల్లీరావు అన్నారు. వ్యవసాయ శాఖ ప్రధాన కార్యాలయంలో వేద పండితుల పూర్ణకుంభ స్వాగతంతో కార్యాలయంలోకి కార్యాలయ ఉద్యోగులు ఆహ్వానించారు. అనంతరం కార్యాలయంలో విధులకు సంబంధించిన దస్త్రంపై సంతకం చేసి బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియా ప్రతినిధుల తో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లకు వ్యవసాయశాఖ మంత్రి కె. అచ్చంనాయుడు అధికారులకు ధన్యవాదాలను కమీషనర్ ఎస్. ఢిల్లీరావు తెలి పారు. రైతు ప్రయో జనాల కోసం వ్యవ సాయ శాఖ తీసుకో నున్న చర్య లను వివరిం చారు. విస్తరిస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయడానికి ఉన్న అవకాశాలను పరిశీలించి ఎక్కడెక్కడ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించే పరిస్థితులు ఉన్నాయో లాభ నష్టాలను బేరీజు వేసుకొని రైతులకు ప్రయోజనకరంగా ఉండేలా అమలు చేస్తా మన్నారు. ముఖ్యంగా పెట్టుబడి వ్యయం తగ్గించేందుకు సాంకేతిక పరిజ్ఞానం విని యోగాన్ని పెంచేందుకు అవసరమైన కార్యాచరణను అమలు చేస్తామన్నారు. ఇటీవల ప్రకృతి వ్యవసాయంలో మన రాష్ట్రానికి లభించిన అంతర్జాతీయ పురస్కారం "గుల్బెంకియన్ ప్రైజ్ ఫర్ హ్యూమానిటీ' స్ఫూర్తితో ప్రకృతి వ్యవసాయానికి మరింత ప్రోత్సాహం లభించేలా రైతులను సిద్ధం చేస్తా మన్నారు. రాష్ట్రంలోని రైతుల జీవితాలలో మరింత మార్పు తెచ్చేలా శాఖ పనితీరు ఉంటుందన్నారు. దేశానికి రైతే వెన్నెముక అనే సూత్రానికి త్రికరణ శుద్ధిగా తాను నమ్ముతానన్నారు.

అనంతరం చిర్రావూరు గ్రామానికి చెందిన పోకల పాములు, వీరిశెట్టి శివయ్య, శ్రీనివాసరావు, చిన్న వడ్లపూడి గ్రామానికి చెందిన గూడూరు గోపాలరావు, రాయంకుల వెంకటేశ్వరరావు, వలివేటి జగన్మోహన్ రావులను కమీషనర్ ఢిల్లీరావు సన్మానించారు. కార్యక్రమంలో శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆర్ వి వి స్వర్ణ జయలక్ష్మి, రాష్ట్ర వ్యవసాయ విస్తరణ మరియు శిక్షణ కేంద్రం డైరెక్టర్ బి.ప్రసాద్,

ఆత్మ డైరెక్టర్ వివి విజయలక్ష్మి, జాయింట్ డైరెక్టర్ వి.శ్రీధర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ జి.బాలసుబ్రమణ్యం, జె.జగ్గారావు, జిల్లా వ్యవసాయ అధికారులు ఎస్.నాగమణెమ్మ వెంకటేశ్వర్లు విజయ భారతి బాల భాస్కర్ ఎటిఎ సంఘం కార్యదర్శి ప్రవీణ్ పలువురు అధికారులు సిబ్బంది కమీషనర్ ఢిల్లీరావు కు శుభాకాంక్షలు తెలిపారు.

# పొదల్లో బాలిక మృతదేహం

## అత్యాచారమా, హత్యా?

## ఒకరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**దొరవారిసత్రం, జూలై 17 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా, దొరవారిసత్రం మండల పరిధిలోని నెలబల్లి గ్రామ సరిహద్దులో వున్న రైస్‌మిల్ అడవి పొదల్లో 8 సంవత్సరాల బాలిక కామాంధుడి చెరలో అత్యాచారానికి గురై మృతి చెంది వున్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాలిలా వున్నాయి. చెన్నై-కలకత్తా జాతీయ రహదారి పక్కనే వున్న రైస్‌మిల్‌లో పనిచేసేందుకు బీహార్ రాష్ట్రానికి చెందిన పలువురిని కూలీల నిమిత్తం తీసుకు వచ్చారు. వారికి వంట వార్పు చేసేందుకు లాలూక్ (32) అను అతన్ని వంటమాస్టర్‌గా నియమించుకున్నారు. ఇతనికి 8 ఏళ్ల వయసు గల కుమార్తె అనిక కుమారి ఉంది. చిన్నారి కనిపించకపోవడం, పరిసర ప్రాంతాల్లో వెతకడంతో చెట్ల పొదల్లో మృతిచెందిన పాపను కనుగొన్నారు. చనిపోవడానికి కారణాలేమని ఊహించిన వారికి అంతుపట్టలేదు. పోలీసులు రంగ ప్రవేశం చేసి వారి నుండి వివరాలు సేకరించారు. సిసి పుటేజీ పరిశీలించడంతో కూలీ పనికి వచ్చిన బీహార్ యువకుడు దిలీప్(21) ఉదయం 10 గంటల సమ యంలో చేయి పట్టుకుని శవమై పడివున్న ప్రాంతం వైపు తీసుకెళ్లినట్లు గుర్తించారు. అతడు గంజాయి మత్తులో ఉన్నట్లు కూలీలే ఆరోపిస్తున్నారు. అక్కడ పరిస్థితులు చూసి చిన్నారిపై అత్యాయత్నానికి పాల్పడి ప్రాణం తీసి ఉంటాడని పలు అనుమానాలకు తావిస్తోంది. దిలీప్ పలుమార్లు మత్తులో ఉంటున్నట్లు కూడా బీహార్ కూలీలు వాదనగా ఉంది. అభం శుభం ఎరుగని ఎనిమిదేళ్ల బాలికపై అఘాయిత్యానికి పాల్పడి చంపేసే ఉంటాడని ఆ గ్రామస్తులు కూడా పలు అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. ఈ సంఘటనపై నాయుడుపేట డిఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జగన్మోహన్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక ఎస్.ఐ తిరుమలరావులు బాలిక మృతి చెందిన పలుకోణాల్లో పరిశీలించి విచారణ చేపట్టారు. సిసి కెమెరా ద్వారా దిలీప్ దీనికి బాధ్యుడై ఉండాడని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బాలిక మృతదేహాన్ని నాయుడుపేట సామాజిక వైద్యశాలకు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

# ప్రయాణికుడి ప్రాణాలను కాపాడిన నారా భువనేశ్వరి



అస్వస్థతకు గురైన శశిధర్

**రేణిగుంట, జూలై 17 ప్రభాతవార్త:** హైదరాబాద్ నుంచి తిరుపతి వస్తున్న విమానంలో ఓ ప్రయాణికుడు తీవ్ర అస్వస్థతకు గురికాగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరి తక్షణం స్పందించి ఆయన ప్రాణాలను కాపాడి పలువురు మన్ననలను పొందిన సంఘటన బుధవారం జరిగింది. వివరాలు ఇలా... హైదరాబాద్ నుంచి తిరుపతి వస్తున్న విమానంలో శశిధర్ అనే ప్రయాణికుడు శ్వాస పీల్చుకోవడానికి ఇబ్బంది పడుతూ తీవ్రమైన అస్వస్థతకు గురయ్యారు. విమానంలో ప్రయాణిస్తున్న నారా భువనేశ్వరి పరిస్థితులను గమనించి సమాచారాన్ని సీఎం పేషికి తెలియజేశారు. సీఎంవో కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు విమానాశ్రయం అధికారులు వెంటనే విమానం వద్దకి వైద్యులతో అంబులెన్స్ తీసుకెళ్లారు. విమానం ల్యాండ్ కాగానే అస్వస్తతకు గురైన శశిధర్‌ను యుద్ధ ప్రాతిపదికన విమానం నుంచి నేరుగా అంబులెన్స్‌లోకి దింపారు. అందులోని వైద్యులు ప్రాథమిక చికిత్స చేసి విమానాశ్రయంలో ఉన్న అమర ఆస్పత్రి అవుట్ పేషెంట్ సెంటర్‌లో చికిత్స అందించడంతో శశిధర్ కోలుకున్నాడు. ఆయన నారా భువనేశ్వరికి ధన్యవాదాలు తెలిపారు.

# ఎడారిలో కష్టాలు పడ్డ శివకు విముక్తి

## రాష్ట్ర మంత్రి చొరవతో సొంతూరుకు చేరుకున్న శివ, కుటుంబంలో వెల్లువిరుస్తున్న ఆనందం, ఆదుకున్న అందరికి పాదాభివందనం



కుటుంబ సభ్యులతో కువైట్ బాధితుడు శివ

**పీలేరు, జూలై 17 ప్రభాతవార్త:** గత వారం రోజులుగా తెలుగురాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం వాల్మీకిపురం మండలం చింతపర్తి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలి శివ గత ఏడాది క్రితం భార్య పిల్లలను పోషించుకోవాలని భావించి అధిక వడ్డీలకు అప్పుచేసి జీవనోపాధికోసం గల్ఫ్ దేశాలకు వెళ్లిన విషయం విధితమే. అయితే నమ్మిన ఏజెంటే నట్టేట ముంచి శివ కు మాయమాటలు చెప్పడమే కాకుండా మోసగించి ఇరాన్ సరిహద్దులలో మేకల కాపరిగా ఏడారిలో ఉద్యోగం వేయించాడు. అయితే కుటుంబ పోషణ కోసం గత కొన్ని నెలలుగా అష్టకష్టాలు పడి ఉద్యోగం చేస్తున్నా అక్కడి కువైట్ యజమాని శివను మరింత దుర్భర జీవితంలోకి నెట్టివేయడంతో ఆకలికి అలమటిస్తూ నిరుపేదను ఆదుకోవాలని తమ కష్టాలను సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి సోషియల్ మీడియాలో ప్రచారం చేశారు. ఇది చూసిన, విన్న రాష్ట్ర మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌లు స్పందించి ఇండియా ఎంబసీతో మాట్లాడి శివను ఇండియాకు రప్పించి ప్రాణాలను కాపాడారు. కుటుంబ స్థితి గతులను తెలుసుకుని గల్ఫ్ దేశాలలో ఉన్న ఎన్ఆర్ఐ తెలుగుదేశం అనుబంధ సంఘాల నాయకులతో చర్చించి ఎట్టికేలకు శివకు విముక్తి కల్పించారు. వివిద పార్టీల నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయంతో పాటు సరుకులు అందజేసి మానవత్వం చాటుకున్నారు. జనసేన పార్టీ బాధిత కుటుంబాన్ని ఆదుకోవడంలో కీలకపాత్ర పోషించింది. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బెజవాడ దినేష్, నవీన్, చిరంజీవి బాధిత కుటుంబానికి అండగా నిలిచి భరోసా కల్పించారు.

# మొహరం పండుగ వేళ.. కనిగిరిలో తీవ్ర ఉద్రిక్తత

## - పీర్ల ఊరేగింపులో ఇరు సామాజిక వర్గాల మధ్య గొడవ - పీర్లతో రోడ్డుపై బైఠాయించిన ముస్లిం సోదరులు - పోలీసులతో ఇరు వర్గాల తీవ్ర వాగ్వాదం - ఎమ్మెల్యే ఉగ్ర రాకతో తప్పెట్లతోనే పీర్ల ఊరేగింపు



**కనిగిరి, జులై17, ప్రభాతవార్త** కుల మతాలకు అతీతంగా జరుపుకునే మొహరం పండుగ.. కనిగిరిలో తీవ్ర ఉద్రిక్తకు దారి తీసింది. పీర్ల ఊరేగింపులో ఇరు సామాజిక వర్గాల మధ్య జరిగిన వాదన చిలికి చిలికిగాలి వానలా మారింది. ముస్లిం సోదరులు ఒక అడుగు ముందుకేసి ఒంగోలు బస్టాండ్ ప్రధాన రహదారిపై రెండు దఫాలుగా బైటాయించడంతో ట్రాఫిక్ భారీ స్థాయిలో నిలిచింది. పోలీసులు వరు సామాజిక వర్గాల వారితో సంప్రదింపులు జరిపి సర్ధిచెప్పిన వినకపోవడంతో పోలీసులకు తలనొప్పిగా మారింది. దీంతో గంటల తరబడి కనిగిరి బొడ్డు చావిడి వద్ద పీర్ల ఊరేగింపు.. సలాం తీసుకునే పక్రియ గంటల తరబడి ఆలస్యమైంది. బొడ్డు చావిడి వద్ద బుధవారం కనిగిరిలో జరిగిన మొహరం పండుగ వేడుకలు ముస్లిం, ఆర్యవైశ్యల సామాజిక వర్గాల మధ్య జరిగిన వాధన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. కనిగిరి శంఖవరం పీర్ల బొడ్డు చావిడి వద్ద సలాం అందుకొనే సాంప్రదాయం ఉంది. ఈ క్రమంలో ఆర్యవైశ్యులు బొడ్డుచావిడి వద్ద తప్పెట్లు కొట్టకుండా సలాం అందుకోవాలని కోరారు. దీంతో పాటుగా తొలిఏకాదశి పండుగ సందర్భంగా దేవాలయాల వద్ద తప్పెట్లు కొట్టుకుండా వెళ్లాలని పట్టు పట్టారు. పీర్లను ఊరేగించే ముస్లిం సోదరులు మాత్రం ఆనవాయితీగా తప్పెట్లు కొడుతూ సలాం అందుకునే సాంప్రదాయం ఉంది. కాబట్టి తప్పెట్లతోనే వెళ్తామని భీష్మించుకుని కూర్చున్నారు. తొలుత రెండు సార్లు ముస్లిం సోదరులు పీర్లతో పాటు తప్పెట్లు మోగించుకొని రావడంతో ఆర్యవైశ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఇరు వర్గాల మధ్య వాదనలు పోలీసులు ఇరు సామాజిక వర్గాల పెద్దలను సంప్రదించి సర్ది చెప్పిన వినకపోవడంతో పోలీసులు పలు ఇబ్బందులు పడ్డారు. దీంతో పాటుగా పీర్ల ఊరేగింపులో కొంత మంది ఆకతాయిలు చేసిన చేష్టాలు, హవ [illegible] నియంత్రించడంలో పోలీసులు అవస్థలు పడ్డారు. బొడ్డుచావిడి వద్ద ముస్లిం యువకులు పచ్చ జెండాను ప్రదర్శిస్తూ నృత్యాలు చేస్తుండగా, ఆర్యవైశ్యులు తప్పెట్ల మోత ఆపలేదని కోపోద్రిక్తులై .. జై శ్రీరామ్ అంటూ కాషాయ జెండాలను ప్రదర్శించారు. దీంతో పోలీసులు తీవ్ర స్థాయిలో ఇరు సామాజిక వర్గాలను నియంత్రించిన శాంతించలేదు. అనంతరం ముస్లిం సోదరులు ఒంగోలు బస్టాండ్ ప్రధాన రహదారిపై రెండు దఫాలుగా బైటాయించడంతో వాహనాల రాకపోకలు భారీ స్థాయిలో నిలిచాయి. పోలీసులు ఇరు వర్గాల పెద్దలతో చర్చలు జరిపినా ఫలించలేదు. తర్వాత సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని ఇరు సామాజిక వర్గాలు సమన్వయం పాటించాలని, ఇరు వర్గాలు గొడవలు పడరాదని, ముస్లిం సోదరులతో మాట్లాడి పీర్లతో సహా తప్పెట్లు మోతతో బొడ్డుచావిడి వద్దకు చేరుకున్నారు. అనంతరం ఉగ్ర ఆర్యవైశ్యులతో మాట్లాడారు. ఎప్పటి లాగానే పీర్లు తప్పెట్ల మోతలతో ముస్లిం సోదరులు కోలాహల మధ్య సలాం అందుకుని రామాలయం మీదుగా వెళ్ళటం జరిగింది. ఈ క్రమంలో ఆర్యవైశ్యులు వారి మనోభావాలు దెబ్బతిన్నాయని పలువురు చర్చించుకోవడం కనిపించింది. దేవాలయాల వద్ద తప్పెట్లను మోగించడం భావ్యం కాదని,

అభ్యంతరం వ్యక్తం చేస్తున్న ముస్లిం సోదరులు వినలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఉగ్ర దగ్గరుండి తప్పెట్లతోనే పీర్లను తీసుకుని రావడం బాధాకరమని ఆర్యవైశ్యులు చర్చించుకుంటున్నారు. ఉగ్ర గెలుపులో అత్యధిక మెజార్టీ తెచ్చిన రామాలయం వార్డులో ఇలా జరగడం పలువురు ఆర్యవైశ్యులు జీర్ణించుకోలేక పోతున్నారు. తొలి ఏకాదశి పండుగ రోజున మానసిక వేదనకు గురవుతున్నామని చర్చించుకోవడం కొసమెరుపు.

# ఫ్యాక్టరీల్లో ప్రమాద ఘటనలు విషాదకరం

## - వైఎస్సార్సీ నేతలు, అధికారుల అవినీతితోనే నేడు ప్రమాదాలు - అన్ని ఫ్యాక్టరీలు, బాయిలర్స్‌ను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించాం:కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



**అమరావతి, జూలై 17, ప్రభాతవార్త ప్రతినిధి:** గత ఐదేళ్లలో వైఎస్సార్సీపాలనలో అనుభవం లేని అధికారులను నియమించి, థర్డ్‌పార్టీ చేతిలో సేఫ్టీ ఆడిట్‌ను పెట్టి లంచాలు కొల్లగొట్టటంతోనే నేడు రాష్ట్రంలో ఫ్యాక్టరీల్లో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, రాష్ట్ర కార్మిక, కర్మాగార, బాయిలర్స్, వైద్య బీమా సేవల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. బుధవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఉచిత ఇసుకపై వైఎస్సారీనస నేతల మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉన్నాయని అన్నారు. ఇసుక గురించి జగన్‌రెడ్డి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందన్నారు. గత ఐదేళ్ల ఇసుక మాఫియాను గుప్పిట్లో పెట్టుకుని కోట్లు కొల్లగొట్టిన వ్యక్తి జగన్‌రెడ్డి అని అన్నారు. ఇసుకను గుప్పిట్లో పెట్టుకుని భవన నిర్మాణ కార్మికుల పొట్టకొట్టారన్నారు. సుమారు 30 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు వైఎస్సార్సీ అరాచక పాలనలో రోడ్డునపడ్డారన్నారు. వైఎస్సార్సీ పాలనలో ఇసుకలో రూ.9,750 కోట్లు కొట్టేశారన్నారు. రైతుల గురించి మాట్లాడే హక్కు వైఎస్సార్సీ కి లేదన్నారు. ఆ పార్టీ అరాచక పాలనలో రైతుల ఆత్మహత్యల్లో ఎపి దేశంలో మూడోస్థానంలో ఉందన్నారు. ఖజానాను ఖాళీ చేసి ధాన్యం డబ్బులు కూడా చెల్లించుకుండా రైతులను ఇబ్బంది పెట్టారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.వెయ్యి కోట్లు చెల్లించి రైతులను ఆదుకున్నామని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం 1వ తేదీన రూ.7వేల పింఛన్ ఇచ్చామని మంత్రి తెలిపారు. ఓటమిని జీర్ణించుకోలేని వైఎస్సార్సీ నేతలు ఉలిక్కిపడుతున్నారని అన్నారు. అబద్ధాలతో అవగాహనలేని ప్రెస్‌మీట్‌లు పెడుతున్నారని వ్యాఖ్యానించారు. నిరుద్యోగుల సమస్యలపై జగన్‌రెడ్డి మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. వికాస సంస్థతో ద్వారంపూడి దోపిడి గురించి అందారికీ తెలిసిందే అన్నారు. సూపర్ సిక్స్‌లో భాగంగా నిరుద్యోగ భృతి, మెగా డిఎస్సీ విడుదల చేస్తామని చెప్పామని, అన్నట్టుగానే మెగా డిఎస్సీకి ఏర్పాట్లు జరుగుతున్నామని మంత్రి పేర్కొన్నారు. దానిపై సిఎం చంద్రబాబునాయుడు అధికారం చేపట్టిన వెంటనే సంతకం చేశారని గుర్తుచేశారు. నిరుద్యోగ భృతికి మేం కట్టుబడి ఉన్నామని, స్కిల్ సెన్సెస్‌తో ఉపాధి కల్పనకు కృషిచేస్తామని తెలిపారు. చంద్రబాబు పాలనలో కచ్చితంగా ఐదు లక్షల ఉద్యోగాలు ఇస్తామని, మీ అవినీతి, అరాచక పాలనకు ఫలితమే. మీకు వచ్చిన 11 సీట్లు అని అన్నారు.



ఏకలవ్య జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

# చంద్రబాబు పాలనలో గిరిజనుల అభివృద్ధి

**విజయవాడ, జూలై 17, ప్రభాత'వార్త' :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో గిరిజనులు ఎంతో అభివృద్ధి సాధించారని ఎస్‌సి, ఎస్‌టి కమీషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరి వరప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం విజయవాడ సింగ్‌నగర్‌లో జరిగిన ఏకలవ్య జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈరోజు రాష్ట్రంలో 108 నియోజకవర్గాల్లో ఏకలవ్యుని విగ్రహాలకు జయంతి వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. పట్టుదల, గురుభక్తి కలిగిన మహనీయుడు, గిరిజనులకు మూలపురుషుడు అయిన ఏకలవ్యుడుని స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళుతున్న గిరిజన సోదరులందరికి శుభాకాంక్షలు తెలిపారు. గత ఐదు సంవత్సరాల కాలంలో వైసిపి ప్రభుత్వ హాయంలో జగన్ మోహన్‌రెడ్డి అనుచరులు, ప్రజాప్రతినిధులు గిరిజనులపై దాడులు చేసి ట్రాక్టర్లతో గిరిజన మహిళలను తొక్కించి వారి భూములను ఆక్రమించుకున్నారని, ఉన్నత విద్యనభ్యసించి ఉద్యోగాల్లో వున్న వారి కుటుంభాలను ప్రలోభాలకు గురిచేసి వారి కాపురాలు చిన్నాభిన్నం చేస్తున్నారని, గిరిజన మహిళలను ఆటబొమ్మలుగా చూస్తున్నారన్నారు.

# నాయకత్వ నైపుణ్యానికి నిండైన నిదర్శనం

## - కెనరా బ్యాంకు ఒఎ జనరల్ సెక్రటరీగా రవికుమార్ సత్కార సభలో ప్రముఖుల అభినందన



రవికుమార్‌ను సత్కరిస్తున్న అసోసియేషన్ నేతలు

**అమరావతి, జూలై 17, ప్రభాతవార్త ప్రతినిధి:** బ్యాంకింగ్ రంగంలో ఛాంపియన్ ఆఫ్ ఛేంజ్: ఎ రిమారకబుల్ యూనియన్ లీడర్‌గా కె.రవికుమార్ గణనీయమైన ప్రభావాన్ని చూపారు. 2021లో ఆయన సిబిఓఏలో అతిపిన్న వయస్సులోనే జనరల్ సెక్రటరీగా విశేష ఘనత సాధించారు. అదనంగా ఎఐబిఓసి ఇటీవల త్రైవార్షికంలో, ఆయన సీనియర్ వైస్ ప్రెసెడెంట్‌గా ఎన్నికయ్యారు. పరిశ్రమలో ఆయన వేగంగా ప్రతిభాపాటవాలతో ఎదగటం ఆయన అంకిత భావానికి, నాయకత్వ నైపుణానికి నిదర్శనంగా పలువురు ప్రముఖులు ప్రస్తుతించారు. కాగా బుధవారం సిబిఓఎ విజయవాడ ఆధ్వర్యంలో రవికుమార్ సాధించిన విజయాన్ని పురస్కరించుకుని సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సమావేశానికి సిబిఓఎ ఉపాధ్యక్షుడు పి.రామప్రసాద్ అధ్యక్షత వహించారు. విజయవాడ సర్కిల్ ఆఫీస్ జిఎం పి.రవివర్మ, విజయవాడ ప్రాంతీయ కార్యాలయం ఎజిఎం జిఎన్‌బి ఆనంద్‌కుమార్‌లను సన్మానించారు. జెజిఎస్, సిబిఓఎ జీవన్ సత్య ప్రకాష్ ప్రారంభోత్సవ ఉపన్యాయం చేశారు. రవికుమార్ ఎఐబిఓసి త్రైవార్షిక సదస్సు కార్యక్రమాలను చర్చించారు. అనంతరం సమావేశంలో సిబిఓఎ ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యఅతిథులు జిఎం రవివర్మ, ఎజిఎం ఆనంద్‌కుమార్ తదితరులు సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా పదోన్నతి పొందిన రవికుమార్‌ను ప్రశంసించారు. ఎఐబిఓసిలో సిబిఓఎ పాత్రను అభినందించారు. మేనేజ్‌మెంట్‌కు సిబిఓఎ అందించిన మద్దతు మరియు రవికుమార్ నాయకత్వంలో సాధించిన విజయాలను పేర్కొన్నారు. సిబిఓఎ వైస్ ప్రెసిడెంట్ రామ ప్రసాద్ రవికుమార్ పదోన్నతిపై అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా రవికుమార్ కెనరా బ్యాంకులో తన ప్రయాణం గురించి పలు అంశాలను గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం తనకు లభిస్తున్న గుర్తింపు కేవలం కెనరా బ్యాంకు మద్దతు వల్లనే అని అన్నారు. రోజువారీ కార్యకలాపాల్లో సమగ్రత, అప్రమత్తత ప్రముఖ్యత, వర్తమానంలో జీవిచంటం ప్రాముఖ్యతల గురించి తెలిపారు. తనకు జరిగిన సత్కారం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

# టిడిపి ఎంపవర్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో

## ముగ్గురు ఐటిఐ విద్యార్థులకు గల్ఫ్‌లో ఉద్యోగాలు



జాబ్ ఆఫర్స్ లెటర్లు అందజేస్తున్న మంత్రి సవిత

అమరావతి, జూలై 17, ప్రభాతవార్త ప్రతినిధి: టిడిపి ఎంపవర్మెంట్ సెంటర్‌లో శిక్షణ పొందిన ముగ్గురు విద్యార్థులు గల్ఫ్‌లో ఉద్యోగాలు సాధించారు. ఉద్యోగాలు పొందిన వారిలో ఈపూరి హరీష్‌బాబు (గుంటూరు), షేక్ వలీ (బాపట్ల), చింతా హరినాథ్ (యలమంచిలి) ఉన్నారు. వీరు ఎలక్ట్రీషియన్ కోర్సులో ఉచితంగా శిక్షణ పొందటంతోపాటు టిడిపి ఎంపవర్మెంట్ సహకారంతో ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రి సవిత బుధవారం ఇక్కడి టిడిపి కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమం వీరికి జాబ్ ఆఫర్ లెటర్స్ అందజేశారు.

విద్యార్థులను మంత్రి అభినందిస్తూ సిఎం చంద్రబాబునాయుడు పేరు నిలబెట్టేలా పనిచేయాలని అన్నారు. కార్యనరకమంలో టిడిపి బ్రాహ్మణ సాధికారిత విభాగం రాష్ట్ర కో-ఆర్డినేటర్ కె.బుచ్చిరామ్ ప్రసాద్, బిసి వెల్ఫేర్ విభాగం కో-ఆర్డినేటర్ వి.గురుమూర్తి, టిడిపి ఎంపవర్మెంట్ సెంటర్ ట్రైనింగ్ కో-ఆర్డినేటర్ యామిని, ట్రైనర్లు వి.భాను, అధికారి ఉమామహేశ్వరి ప్రతినిధులు డివి రావు, డొమ్నిక్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ మార్షల్ లుధియారావు హఠాన్మరణం

## - నేడు బాపట్ల జిల్లా అల్లూరులో అంత్యక్రియలు



**బాపట్ల, జూలై 17, ప్రభాతవార్త:** బాపట్ల జిల్లా పిట్టలవానిపాఎలం మండలం అల్లూరుకు చెందిన అసెంబ్లీ మార్షల్ కె.లుధియారావు (39) విధి నిర్వహణలో బుధవారం గుండెపోటుతో మృతిచెందారు. విధుల్లో ఉన్న ఆయన అకస్మాత్తుగా గుండెపోటు రావటంతో మంగళగిరి ఎన్నారై ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందినట్టు పోలీసువర్గాలు తెలిపాయి. ఎపిఎస్పీ విభాగంలో చేరిన లూధియారావు గ్రేహౌండ్స్ ఏఆర్‌లో పనిచేఇస్తూ, అసెంబ్లీలో మార్షల్‌గా విదులు నిర్వహిస్తున్నారు. మృతుడికి భార్య మెస్సీ గ్రేస్, ఇద్దరు పిల్లలు ఉన్నారు. లూధియారావు అంత్యక్రియలు గురువారం పోలీసు అధికార లాంఛనాలతో పిట్లలవానిపాలెం మండలం, అల్లూరులో నిర్వహించటానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

# భక్తిప్రపత్తులతో వైభవంగా తొలి ఏకాదశి వేడుకలు

**జగ్గయ్యపేట, జూలై 17, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో తొలి ఏకాదశి వేడుకలు, డాక్టర్ ఏపిజె అబ్దుల్‌కలాం అంతర్జాతీయ పురస్కార గ్రహీత, ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ జన్మదిన వేడుకలు శోభాయమానంగా జరిగాయి. సద్గుణ సంపదను సాధించుకోవటం ద్వారా శాంతి లభిస్తుందని, అహంకారంతో కూడిన వ్యక్తిత్వమే సర్వ అనర్థాలకు మూలమని తత్వోపదేశం చేసిన శ్రీగెంటేల వెంకటరమణ ప్రస్తుతం లండన్ ఆధ్యాత్మిక ధర్మప్రచార యాత్రలో ఉన్నారు. బుధవారం ఉదయం జగ్గయ్యపేట. మండలంలోని బలుసుపాడు శ్రీగురుధామ్‌లో సద్గురు శ్రీశివానందస్వామి సన్నిధానంలో ప్రత్యేక గుర్వారాధన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తాత్వికులు వెంకటరమణ-వసంతలక్ష్మీ గురుదంపతులు లండన్ నుండి భక్తులకు ఆన్‌లైన్‌లో శుభాశీస్సులు అందజేశారు. శ్రీశివానందగురు ఎడ్యుకేషనల్, కల్చరల్ ట్రస్టు ప్రతినిధి గెంటేల రాజానారాయణరావు దంపతులు సద్గురు శ్రీశివానంద భగవాన్ల ఆరాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. సద్గురు మూర్తికి రుద్రాభిషేకం, రుద్రహోమం, పూర్ణాహుతి, నక్షత్ర హారతి కార్యక్రమాలను దివ్యంగా నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదగోష్టి కొనసాగింది. జగ్గయ్యపేట పట్టణంలోని పాలేటి ఒడ్డున వేంచేసివున్న పంచాయతన క్షేత్రం (మఠం శివాలయం) పునర్నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి.

18-7P□g7exHMNWJQE.qxd:18-7P□g7exHMNWJQE.qxd 01/01/01 7:20 AM Page 1





## నీతి అయోగ్ ప్రత్యేక ఆహ్వానితుడిగా కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన్‌నాయుడు

**విజయవాడ.జూలై17, ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు నీతి అయోగ్ ప్రత్యేక ఆహ్వానితులుగా నియమితులయ్యారు. కేంద్రంలో కొత్త మంత్రివర్గం ఏర్పడిన నేపథ్యంలో నీతి అయోగ్ కూర్పును సవరించారు. ఎక్స్ అఫ షియా సభ్యుల జాబితాలో కొత్త వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను చేర్చారు. ప్రత్యేక ఆహ్వానితుల జాబితాలో కొత్త మంత్రులు జేపీ నడ్డా (వైద్య ఆరోగ్యం), కింజరాపు రామ్మోహన్‌నాయుడు (పౌరవిమాన యానం), హెచ్‌డీ కుమారస్వామి (ఉక్కు, భారీ పరిశ్రమలు), జితన్ రాం మాంఝీ (ఎంఎస్ ఎంఈ), రాజీవ్ రంజన్ సింగ్ (పంచాయతీ రాజ్, పశుస ంవర్ధకం), జూయెల్ ఓరం (గిరిజన వ్యవహారాలు), అన్నపూర్ణాదేవి (మహిళా, శిశు సంక్షేమం)ను చేర్చారు.

# ప్రభుత్వ ఉద్యోగుల జిపిఎస్ జిఓ,గెజిట్ విడుదల్లో కుట్రకోణం!

### -ఇద్దరు అధికారులను అనుమానిస్తున్న అధికార యంత్రాంగం, పలు శాఖల పేషీల్లో కోవర్టులున్నారనే దిశలో విచారణ

**విజయవాడ,జూలై17,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ అనుమతి లేకుండా ఇటీవల జీపీఎస్ జీవో, గెజిట్ విడుదలపై చంద్రబాబు తీవ్ర అసహనం చేసారు. ఈ గెజిట్ జీవోలను తాత్కాలిక రద్దు చేసారు. ఈ వ్యవహారంపై విచారణ జరపాలని సీఎం చంద్రబాబు చేస్తూ ఆదేశాలు ఇచ్చారు, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలరోజులైన రోజునే జీపీఎస్ జీవో విడుదలయిందంటే అందులో కుట్రకోణం ఉందని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో సీఎంవో అధికార యంత్రాంగం విచారణ నిర్వహిస్తుంది. ఆర్థికశాఖ, న్యాయశాఖల్లో పనిచేసే వాళ్ళలో ఎవరు దీనికి కారకులనే దిశలో విచారణ జరుపుతున్నారు. ఆర్థిక శాఖ డిప్యూటీ సెక్రటరీ శాంతి కుమారి, న్యాయశాఖలో సెక్షన్ ఆఫీసర్ హరిప్రసాద్‌రెడ్డి పాత్రపై వివరాలు సేకరిస్తున్నారు. ఇద్దరు అధికారుల గత చరిత్రపైన ఉన్నతాధికారులు వివరాలు తెలుసుకుంటున్నారు. అనుమానిత అధికారులు బిజినెస్ రూల్స్ పాటించారా, లదా అనే అంశంపై విచారించగా, బిజినెస్ రూల్స్ ఉల్లంఘన జరిగినట్లు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. పాత ప్రభుత్వంలో చివరి ఆరునెలల కాలంలో అమలు కాని నిర్ణయాలను అధికారులు కచ్చితంగా కొత్త ప్రభుత్వంలో ఉంచాలని నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. అమలులో లేని పాత ప్రభుత్వ నిర్ణయాలకు కొత్త ప్రభుత్వ అనుమతి తప్పని సరి నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. జీపీఎస్ జీవో జారీ చేయడం, గెజిట్ అప్‌లోడ్ చేయడం వెనుక ప్రభుత్వాన్ని అబాసు పాలు చేసే కుట్రకోణం ఉన్నట్లు ప్రాథమిక విచారణ అనంతరం అధికార యంత్రాంగం అనుమానిస్తోంది. వివిధ శాఖల్లో మంత్రులు, అధికారుల పేషీల్లో ఇంకా ఎవ్వరైనా కోవర్డులు న్నారా ప్రభుత్వం విచారిస్తోంది.

# పూజారులను బదలీ చేయొద్దు

### బ్రాహ్మణ పరిషత్‌కు నిధులను కేటాయించండి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, జూలై 17 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని దేవాలయాల్లో పూజారులను బదిలీ చేయవద్దని బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బదిలీ చర్యలను ప్రభుత్వం మానుకోవాలని సూచించారు. ఇంత వరకు బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు ప్రభుత్వం నిధులు కేటా యించలేదన్నారు. స్వయంభూదే వాల యాలతో పాటు ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన దేవాలయాల్లో పూజారులను బదిలీ చేయడం తగదన్నారు. దేవాలయాల్లో పూజారులను మార్చే విషయంలో ప్రభుత్వానికి కోర్టు మెట్టి కాయ వేసిందన్నారు.



హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాసరెడ్డి ఆయన కుటుంబసభ్యులకి దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఇఓ

# తొలి ఏకాదశి దుర్గమ్మ దర్శనానికి వెల్లువెత్తిన భక్తజనం

### - జయజయ నాదాలతో దుర్గమ్మకు ఆషాడం సారె
### - శాకంబరి ఉత్సవాలకు విరాళాలు



దుర్గమ్మకు ఆషాడం సారె తెచ్చిన భక్తబృందాలు

**ఇంద్రకీలాద్రి, జూలై 17, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మ ను పవిత్ర తొలి ఏకాదశి సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దర్శించుకున్నారు. వారికి త్వరితంగా దర్శనమయ్యేలా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు చర్యలు తీసుకునా న్నరు.

– దుర్గమ్మ సేవలో ఏపి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాసరెడ్డి:

దుర్గమ్మ ను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాసరెడ్డి కుటుంబసభ్యులతోకలిసి బుధవారం దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో లను శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలు పలికారు.

– నిత్యాన్నదానికి విరాళం:

చెన్నైకు చెందిన ఎఎం వైద్యనాదన్ దంపతులు రు.1,08,000ల విరాళాని న్న బుధవారం దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి విరాళంగా అందించారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు, దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

– వేడుకగా ఆషాడం సారె:

ఆషాడ మాసం సందర్భం గా దుర్గమ్మకు ఆషాడం సారె సమర్పించడానికి వస్తున్న భక్తజనం బుధవారం వేడుక నిర్వహిస్తూ సారెను స మ ర్పిం చా రు. ఆషాడం సారె తెచ్చిన భక్తబృందాలకు ఇఒ కెఎస్ రామారావు మంగళ వాయిద్యాలు, మేళతాళాలు, వేదమంత్ర పఠనాలతో స్వాగతాలు పలికారు. భక్తబృందాలవారు దుర్గమ్మ దర్శనాన్ని చేసుకున్నారు. అనంతరం 6వ అంతస్తులోని దుర్గమ్మ వారివద్ద ఆషాడం సారెనుండి పూజలు నిర్వహించారు. బుధవారం సాయంత్రం 6 గంటల వరకు విజయవాడకు చెందిన బి సుభాషితా బృందం 200 మంది, దాసరి శివనాగమణి బృందం 200 మంది, కోయన్న మాధవరావు బృందం 100 మంది, శివకుమారి బృందం 50 మంది, గణపవరం బాపట్ల నుండి పులుగు ధనలక్ష్మి 75 మంది బృందం, పలు ప్రాంతాలనుండి మొత్తం 43 బృందాలవారు 1300 మంది సభ్యులు దుర్గమ్మకు ఆషాడం సమర్పించుకున్నారు

ఈనెల 19నుండి 21 వరకు మూడు రోజుల పాటు దుర్గమ్మవారు శాకంబరిగా దర్శనమిస్తారని ఇఒ కెఎస్ రామారావు వెల్లడించారు. ఈ సందర్భంగా పలువురు దుర్గమ్మ ఆలయ అలంకరణ నిమిత్తం కూరలు, పండ్లు విరాళాలుగా సమర్పించుకున్నారు.

**హైదరాబాద్, జూలై 17 ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మెచ్చుకున్నారు. రైతులకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులను స్వచ్ఛమైన తెలుగులో జారీ చేయడంపై వెంకయ్యనాయకుడు హర్షం వ్యక్తం చేస్తూ ఎక్స్ వేదికగా అభినందించారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పోస్టుపై స్పందించిన రేవంత్‌రెడ్డి వెంకయ్యనాయుడికి హృదయపూర్వకగా ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం ఉత్తర్వులు తొలి సారి తెలుగులో జారీ చేయడం చాలా సంతోషకరం. తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉత్వర్వులు సహా పరిపాలనకు సంబంధించిన అంశాలు తెలుగులో జారీ చేయాలని నేను ఎప్పటి నుంచో సూచిస్తూనే ఉన్నానన్నారు. తెలంగాణ ప్రభుత్వం తొలిసారిగా తెలుగులో, అందులోనూ రైతులకు సంబంధించిన రుణమాఫీ మార్గదర్శకాలపై తెలుగులో ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయం అన్నారు. ప్రజల కోసమే పరిపాలన అయినప్పుడు వారికి సులువుగా అర్థమయ్యే భాషలోనే ప్రభుత్వం ఉత్తర్వులు, పరిపాలనకు సంబంధించి ఇతర సమాచారం ఉండాలని నేను ఎప్పటి నుంచో చెబుతున్నానన్నారు. ప్రజల సౌలభ్యానికి ప్రాధాన్యతమిస్తూ తెలుగులో ఉత్తర్వులు జారీ చేసినందుకు తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావుకు ఈ ఉత్తర్వుల రూపకల్పనలో పాలుపంచుకున్న ఇతర అధికారులు, సిబ్బందికి అభినందనలు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఇక నుంచి అన్ని ఉత్తర్వులను, సమాచారాన్ని పూర్తిగా తెలుగులోనే అందించాలని ఆకాంక్షిస్తున్నానని ఎక్స్‌లో పేర్కొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే సిఎం రేవంత్‌రెడ్డి ధ్యేయం

### 100 శాతం అక్షరాస్యత సాధిద్దాం
### మంత్రులు శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు



నూతన పాఠశాలను ఎమ్మెల్యేలతో కలిసి ప్రారంభించిన మంత్రులు శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు

**కడ్తాల్, జులై 17 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి సారించిందని, పోటీ పరీక్షలను వాయిదా వేస్తే నిరుద్యోగులకే నష్టమని ఐటి శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో రూ 3.5 కోట్లతో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని రాష్ట్ర మంత్రుల శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, ఎంపి మల్లురవి, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ కస్తూర్బా గంధీ విద్యాలయాలను ప్రారంభించింది కాంగ్రెస్ హయాంలోనే అని గుర్తు చేసుకున్నారు. పది సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో గ్రూప్-1ను ప్రశాంతంగా నిర్వహించిన ప్రభుత్వం కాంగ్రెస్‌దేనని, నిరుద్యోగులు ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని, ప్రణాళిక బద్ధంగా చదివి పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి నియోజక వర్గాన్ని విద్య, వైద్యరంగంలో అభివృద్ధి పరుస్తానని హామీ ఇచ్చారు. కడ్తాల్ మండల పరిధిలో ఉన్న జమ్ములబావి తండాలో మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులతో కలసి చెంచు రైతులకు 26 మందికి బోరు మోటార్ పంపిణీ చేశారు. రుణమాఫీ ప్రక్రియను ఆగస్టు 15 వరకు పూర్తి చేస్తామని మంత్రులు శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 31 వేలకోట్ల రైతుబంధు రుణాన్ని పూర్తి చేస్తామని అన్నారు. అంతకు ముందు వన మహోత్సవంలో భాగంగా మంత్రులు, ఎమ్మెల్యేలు కలిసి మొక్కలను నాటారు. మంత్రుల పర్యటన నేపథ్యంలో కడ్తాల్ పట్టణ కేంద్రంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పొల్యూషన్ కమిటి సభ్యులు బాలాజీసింగ్, సింగిల్‌విండో ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, జిల్లా కలెక్టర్ శశాంక్, అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్, ఆర్డీఓ సూరజ్‌కుమార్, విద్యాధికారి సుశిందర్‌రావు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రామేశ్వరిదేవి, ఎంఈఓ సర్దార్ నాయక్, తహసిల్దార్ ముంతాజ్‌బేగం పాఠశాల ప్రిన్సిపల్ అనిత, ఏటీడిఓ వెంకటయ్య, పిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాట నరసింహ, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ఆగస్టు 6న రవీంధ్ర భారతిలో గద్దర్ ప్రధమ వర్ధంతి సభ

**హైదరాబాద్,జూలై 17,ప్రభాతవార్త:** ఆగస్టు 6న రవీంధ్రభారతిలో గద్దర్ మొదటి వర్ధంతి సభను నిర్వహించనున్నట్లు ఆయన కుమారుడు గద్దర్ ఫౌండేషన్ చైర్మన్ సూర్యకిరణ్ తెలిపారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు 6న రవీంధ్రభ్భారతిలో జరిగే ఈకార్యక్రమానికి సిఎం రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మంత్రులు, వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు, ప్రజాకవులు, సంఘాల నాయకులతో పాటు యావత్ భారత దేశంలో గద్దర్‌తో కలిసి పనిచేసిన ప్రతి ఒక్కరినీ అహ్వానిస్తున్నామన్నారు. కావున గద్దర్ వర్ధంతికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ బెల్లయ్యనాయక్, గాదె ఇన్నయ్య, ఏపూరి సోమన్న, పాశం యాదగిరి, పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.



బుధవారం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని పరామర్శిస్తున్న కేటీఆర్

# సుధీర్‌రెడ్డికి అస్వస్థత: పరామర్శించిన కెటిఆర్

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్', జూలై 17 ప్రభాతవార్త:** ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అస్వస్థకు గురయ్యారు. చికెన్ గున్యాతో బాధపడుతున్న సుధీర్‌రెడ్డి హైదరాబాద్‌లోని ఏఐజి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్నాడనే సమాచారం తెలిసి టిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం ఆస్పత్రికి వెళ్లి సుధీర్‌రెడ్డిని పరామర్శించారు. సుధీర్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితి గురించి కేటీఆర్ వైద్యులను అడిగి తెలుసు కున్నారు. చికిత్స పొందుతున్న సుధీర్‌రెడ్డిని ధైర్యంగా ఉండాలని కేటీఆర్ సూచించారు. అదేవిధంగా సుధీర్‌రెడ్డి సతీమణి కమలతో ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. కేటీఆర్‌తో పాటు ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ భూక్యా జాన్సన్‌నాయక్ ఆసుపత్రికి వచ్చారు.

### వీధి కుక్కల దాడిలో గాయపడ్డ బాలుడు

# గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి

### మున్సిపల్ కార్యాలయం ముందు కుటుంబ సభ్యుల ఆందోళన
### బాలుడి కుటుంబాన్ని ఆదుకోవాలంటూ అఖిలపక్ష నాయకుల ధర్నా







మృతి చెందిన బాలుడు విహాన్ (ఫైల్), జవహర్‌నగర్ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న అఖిలపక్ష నాయకులు

**జవహర్‌నగర్, జూలై17, ప్రభాతవార్త:** జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడని విహాన్ (18) నెలల బాలుడు గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటనపై బాలుడి కుటుంబ సభ్యులు, అఖిలపక్ష నాయకులు తీవ్రంగా మండిపడుతున్నారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి ప్రాంతానికి చెందిన భరత్, లక్ష్మిలకు విహాన్ (18నెలలు) తో పాటు ఇద్దరు కుమార్తె లతో కలసి బ్రతుకు దెరువుకు నిమిత్తం జవహా ర్‌నగర్‌కు వచ్చి జీవనం సాగిస్తున్నారు. మంగళవారం రాత్రి తండ్రి పని నిమిత్తం బటకు వెళ్ళగా, తల్లి మందుల షాపుకు వెళ్ళింది. అదే సమయంలో బాలుడు ఇంటి గేట్ దాటి బయటకు రాగా వీధి కుక్కలు బాలుడిపైకి దాడికి దిగి సమీపంలోని చెట్ల పొదలకు ఈడ్చుకుంటూ వెళ్ళాయి. స్థానికులు ఎవ్వరు గుర్తించకపోవడంతో జుట్టు ఊడిపోయి, ఉలుకు పలుకు లేకుండా పడిపోయాడు. అనంతరం బాలుడిని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తీసుకువెళ్ళగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పేర్కొన్నారు.

**మున్సిపల్ కార్యాలయం వద్ద అఖిలపక్షం నాయకుల ఆందోళన:** అఖిలపక్ష నాయకులు బుధ వారం జవహర్‌నగర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేసి బాలుడి కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉందని కొద్ది రోజుల క్రితమే కమీషనర్ తాజ్ మోహన్ రెడ్డికి వినతి పత్రం అందించినప్పటికి ఎటువంటి స్పందన లేకపోవడంతో స్థానికులు మండిపడ్డారు. కాలనీలో విద్యుత్ కొరత తీవ్రంగా ఉందని దానిని వెంటనే పరిష్కరించాలని వారుడిమాండ్ చేసారు.

**సిఎం రేవంత్ రెడ్డి విచారం**

వీధికుక్కల దాడిలో బాలుడు మృతి చెందిన విషాధ ఘటన తనని కలచివేస్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం వ్యక్తంచేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకో వాలని, జీహెచ్‌ఎంసీ పరిధిలోని అన్ని అర్బన్ హెల్త్ సెంటర్లు, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో కుక్కల దాడ్డులకు తక్షణమే అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని వైద్యఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.

### బడా కంపెనీల్లో పెట్టుబడుల పేరిట అమాయకులకు టోకరా

# సిసిఎస్‌కు చిక్కిన బడా కేటుగాడు

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** బడా కంపెనీల్లో పెట్టుబడులు పెడితే మంచి లాభాలు వచ్చేలా చేస్తామని చెబుతూ అమాయకులను టోకరా వేస్తూ కోట్లాది రూపాయలను దండుకుంటున్న ఓ చీటింగ్ ముఠాలో బడా కేటుగాడిని సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఇతని వద్ద నుంచి చెక్‌బుక్కులతో పాటు సె ల్‌ఫోన్లు, డెబిట్ కార్డులను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సైబర్ క్రైం డిసిపి కవిత మీడియాకు వెల్లడించారు. రాజస్తాన్‌లోని జైపూర్‌కు చెందిన యష్ దుడి (22), మోహిత్ గేట్, ఆదిత్య దయాల్‌లు ఒక ముఠాగా ఏర్పడి దేశ వ్యాప్తంగా అమాయకులను ఒక పథకం ప్రకారం ఎంచుకుని వారిని బడా కంపెనీల్లో వ్యాపా రాల కోసం పెట్టుబడులు పెట్టాలని నమ్మిస్తారు. తాము సూచించిన కంపెనీల్లో పెట్టుబడులు పెడితే మంచి లాభాలు వచ్చేలా చూస్తామని నమ్మిసారు. ఇందుకోసం ఈ ముగ్గురు నేరగాళ్లు ఒక వాట్సాప్ గ్రూప్‌ను ప్రారంభించి తమ మాయమాటలకు నమ్మిన వారిని అందులో వుండేలా చూస్తారు. అనంతరం వారి నుంచి మొదట ఐదు లక్షల రూపాయల వరకు పెట్టుబడులు తీసుకుని కొంతమేర లాభాలు అందిస్తారు. ఆ తరువాత 10 లక్షల వరకు తీసుకుని ఇంకొంత లాభాలు అందిస్తారు.

దీని తరువాత 50 లక్షల రూపాయల నుంచి కోటి రూపాయల వరకు తీసుకుని బిచాణా ఎత్తేస్తారు. ఇలా వీరిని నమ్మి హైదరాబాద్‌కు చెందిన వికాస్ అగర్వాల్ (43) మోసపో యాడు. ఇతగాడు కోటీ 23 లక్షల 14 వేల 500 రూపాయలను ఈ మోసగాళ్ల ముఠా సూచించినట్లు వారు చెప్పిన కంపెనీల బ్యాంకు ఖాతాలలో పెట్టుబడులుగా పెట్టి నిండా మునిగాడు. వాస్తవానికి ఈ మోసగాళ్లకు ఎలాంటి కంపెనీలు తెలియవు. ఈ ముగ్గురితో వారికి తెలిసిన కొందరి బ్యాంకు ఖాతాలను అమాయకులకు వీరు ఇస్తుంటారు.

ఈ ఖాతాలన్నీ కంపెనీల పేరిట కరెంట్ ఖాతాలుగా వుంటాయి. కాగా హైదరాబాద్ వ్యాపారి వికాస్‌అ అగర్వాల్ తాను మోసపోయిన వైనంపై సైబర్ క్రైం పోలీసు లకు ఫిర్యాదు చేయగా దీనిపై విచారించిన పోలీ సులు లోతుగా విచారించగా రాజస్తాన్‌కు చెందిన మోసగాళ్ల భాగోతం రట్టయ్యింది. ఈ కేసులో యష్ దుడి అరెస్టవగా అతని వద్ద నుంచి మూడు బ్యాంకుల చెక్ బుక్కులు, నాలుగు డెబిట్ కార్డు లు, మూడు సెల్‌ఫోన్లు జప్తు చేశారు. మిగతా నిందితులు పారిపోగా వారి కోసం గాలిస్తున్నారు.

# ఐడీఎఫ్‌సితో ఎల్ఐసీ టైఅప్

**హైదరాబాద్, జూలై17, ప్రభాతవార్త:** ప్రైవేటు రంగంలోని ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ (ఐడిఎఫ్‌సి) ఫస్ట్ బ్యాంక్‌తో ఎల్ఐసీ టైఅప్ చేసుకుంది. 2047 నాటికి అందరికీ జీవిత బీమా కవరేజిని అందించేందుకుగాను ఐడిఎఫ్‌సితో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. తద్వారా కోటి రూపాయల కంటే ఎక్కువ మంది పాలసీదారుల సేవలను సులభతరం కానుంది. ఈ బ్యాంకు ద్వారా ఎల్ఐసీ పాలసీలను కొనుగోలు చేయడం, డిజిటల్ ఆన్ బోర్డింగ్ ప్రయాణం ఇప్పటికే ప్రారంభమైంది. వినియోగదారులు ఎల్ఐసీ పాలసీలను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసే వీలుంటుంది. బ్యాంక్ వెబ్‌సైట్‌ను సందర్శించడం ద్వారా 95 శాతం కంటే ఎక్కువ లావాదేవీలు నిర్వహించే వీలుంటుంది. అలాగే సాంకేతిక పరిజ్ఞానం కలిగిన బ్యాంక్ ద్వారా పాలసీదారులకు ఎండ్ టు ఎండ్ కలిగిన సేవలను అందించనుంది. ఎల్ఐసీ యొక్క 3,600 కంటే ఎక్కువ శాఖలు, శాటిలైట్ కార్యాలయల విస్తారమైన నెట్ వర్క్‌తో పాటు, తాజాగా ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్‌కు ఉన్న 1,000కి పైగా బ్రాంచ్‌ల ద్వారా దేశ వ్యాప్తంగా జీవిత బీమా వ్యాప్తిని సుభతరం చేయబడు తుందని ఎల్ఐసీ విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది.

# మళ్లీ పెరిగిన టమాట ధర

**హైదరాబాద్, జూలై 17, ప్రభాతవార్త:** టమా టా ధరలు మార్కెట్‌లో మళ్లీ పెరుగుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో టమాటా ధర మళ్లీ పరుగులు పెడుతోంది. తగ్గినట్లే తగ్గి తిరిగి పుంజుకున్న టమాట రేటు హైదరాబాద్ రైతు బజార్లలోనే కిలో 50 రూపాయలు దాటింది. ఇక బయట మార్కెట్‌లో 60 రూపాయలకు పైగా అమ్ముతున్నారు వారం క్రితం కిలో 9 రూపాయల నుండి 10 రూపాయలకు విక్రయించిన ధరలు ఇప్పుడు దాదాపు ఐదు రెట్లు దాటిపోయింది. ఇక ఢిల్లీ, ముంబై తదితర నగరాల్లో అయితే కిలో టమాట 90రూపాయల మేర రేటుపలుకుతోంది. పంట సమయంలో వర్షాలు లేక, పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాలు ఇలా పంట దిగుబడి చేతికందడం లేదని రైతులు చెబుతున్నారు. దీని ఫలితమే టమాటా ధరలు పెరగడానికి కారణమైందని అధికారులు అంటున్నారు.

# కొనసాగుతున్న రాధాకిషన్ రావు కస్టడీ విచారణ

### క్రియా హెల్త్ కేర్ షేర్ల బదలాయింపు కేసు

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడుగా వున్న హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావును క్రియా హెల్త్ కేర్ కం పెనీ షేర్ల బదలాయింపు కేసులో జూబ్లీహిల్స్ పోలీసులు విచారిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు వెలుగులోకి వచ్చిన తరువాత రాధాకిషన్ రావు అరెస్టవడం తెలిసిందే. దీని తరువాత క్రియా హెల్త్ కేర్ కంపెనీ ఎండి చెన్నుపాటి వేణుమాధవ్ పోలీసులను ఆశ్రయంచి రాధాకిషన్ రావు టాస్క్‌ఫోర్స్ డిసిపిగా వున్న సమయంలో తన కం పెనీకి చెందిన కోటి రూపాయల షేర్లను తన కంపెనీ మాజీ డైరక్టర్లు చంద్రశేఖర్, కృష్ణ, గోపాల్, రాజ్, రవి, బాలా జీలపై బలవంతంగా బదలాయించారని ఫిర్యాదు చేయడం విదితమే. రాధాకిషన్ రావు టాస్క్‌ఫోర్స్ డిసిపిగా వున్న సమయంలో తనను టాస్క్‌ఫోర్స్ కార్యాలయానికి పిలిపించి షేర్ల బదలాయింపును బలవంతంగా చే యించారని వేణుమాధవ్ తన ఫిర్యాదులో తెలిపారు. ఈ సమయలో నాటి టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ గట్టు మల్లు, ఎస్ఐ మల్లిఖార్జున్ కూడా వున్నారని బాధితుడు తెలిపాడు. దీనిపై జూబ్లీహిల్స్ పోలీసులు రాధాకిషన్ రావు సహా గట్టు మల్లు, మల్లిఖార్జున్‌తో పాటు కంపెనీ మాజీ డైరక్టర్లు చంద్రశేఖర్, కృష్ణ, గోపాల్, రాజ్, రవి, బాలా జీలపై కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసు నమోదు కాకముందే కంపెనీ మాజీ డైరక్టర్లు చంద్రశేఖర్, కృష్ణ, గోపాల్, రాజ్, రవి, బాలాజీలు విదేశాలకు పారిపోగా వారి కోసం లుకవుట్ నోటీసులు జారీ చేశారు. అయితే ఈ కేసు నమోదైన సమయంలో రాధాకిషన్ రావు ఫోన్ ట్యాపింగ్ కేసులో చంచల్‌గూడ జైల్లో రిమాండులో వున్నారు. అయినప్పటికీ ఆయనను ఈ కేసులో జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. కాగా ఈ కేసులో మరిన్ని వివరాలను సేకరించేందుకుగా నూ రాధాకిషన్ రావును ఐదు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని జూబ్లీహిల్స్ పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా కోర్టు మాత్రం రెండున్నర రోజులు మాత్రమే అనుమతిచ్చింది. కోర్టు ఆదేశాల మేరకు మంగళవారం మధ్యాహ్నం రాధాకిషన్ రావును జూబ్లీహిల్స్ పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. బుధవారం నాడు కూడా ఈ విచారణ సాగింది. గురువారం సాయంత్రం వరకు రాధాకిషన్ రావును క్రియా హెల్త్ కంపెనీ షేర్ల బదలాయింపు కేసుపై విచారించనున్నారు. అనంతరం ఆయనను తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించనున్నారు.



# బాధ్యతలు స్వీకరించిన నేరెళ్ల శారద శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు

**హైదరాబాద్ (బేగంపేట), జులై 17,ప్రభాతవార్త:** రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్ పర్సన్‌గా నేరెళ్ల శారద బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు హైదరాబాద్ బుద్ధ భవన్ లోని మహిలా కమీషన్ ప్రధాన కార్యాలయంలో ఆమె ప్రత్యేక పూజలు చేసిన అనంతరం బాధ్యతలను చేప ట్టారు. ఈ కార్యక్రమానికి పలువురు మంత్రులు ముఖ్య అతిధులుగా హాజరై నేరెళ్ల శారదను శాలు వాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలి యజేసారు. ఆమెకు శుభాకాంక్షలు తెలియ జేసిన వారిలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, సీతక్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే దానం నాగేం దర్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సం క్షేమ పథకాలు ప్రజల్లోకి విస్త్రుతంగా తీసికెళ్లాలకోరారు. కార్యక్రమంలోమంత్రులు, అభి మానులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

18-7pg10.qxd:18-7pg10.qxd 01/01/01 6:37 AM Page 1



# అలాంటి వారే నాకు కావాలి



## మంచి టీమ్ నిర్మాణమే లక్ష్యం: గంభీర్

ఢిల్లీ: క్రికెట్‌లో మారుతున్న కొత్త విధానాలకు అనుగుణంగా ఆటగాళ్లలో మార్పు రావాలని టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ స్పష్టం చేశాడు. గౌతమ్ త్వరలో జరగబోయే భారత్, శ్రీలంక వన్డే, టీ 20 సిరీస్‌లకు ప్రధాన కోచ్‌గా కనిపించనున్నాడు. భారత్ క్రికెట్ భవిష్యత్ ఎలా ఉండబోతుందో ఈ సిరీస్ స్పష్టం చేయనుంది. దీనికి సంబంధించి హెడ్ కోచ్‌గా నియామకం అయిన తదుపరి తొలిసారి గౌతమ్ గంభీర్ ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించాడు. ఇందులో అతను పరిమిత ఓవర్ల క్రికెట్ కోసం సమతుల్య జట్టును తయారు చేయడం గురించి ప్రధానంగా ఇందులో తన అభిప్రాయాలను సూటిగా చెప్పాడు. మంచి టీమ్‌ను ఎలా నిర్మించాలో వివరించాడు. అతడి మాటల్లోనే.. ఈ ఏడాది భారత్ మరిన్ని టెస్టులు ఆడాల్సి ఉంది. కాబట్టి వన్డే, టీ 20 ఫార్మాట్‌ల పరంగా శ్రీలంక పర్యటన కీలకం కానుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్ప్రిత్ బుమ్రా వంటి అన్ని ఫార్మాట్ ఆటగాళ్లు ఈ పర్యటనలో ఆడరు. ఇక ఆధునిక క్రికెట్‌కు అనుగుణంగా ఆడాలండే సహజ పద్ధతిలో ఆడగల ఆటగాళ్లు అవసరం. ఇందు కోసం ఆటగాళ్లపై ఒత్తిడి తేవడం సరికాదు. కొత్త విధానం చోటు చేసుకుంటున్న నేపథ్యంలో దాని ప్రకారం ఆటగాళ్లను కనుగొనడం ముఖ్యం. అందుకు తగినట్లుగా హాయిగా ఆడగల ఇలాంటి ఆటగాళ్లు కావాలి. కొందరు ఆటగాళ్లు ఏ ఒక్క విధంగా ఆడలేకపోతున్నారు. అలా ఎందుకు ఆడాలని పట్టుబట్టారు. ఆ పద్ధతి వారికి సహజంగా రాదు. కాబట్టి నాకు ఒకే రకమైన 15 మంది ఆటగాళ్లను ఎంపిక చేసి నిర్థిష్ట పద్ధతిలో ఆడడం కంటే ఆటగాళ్లను గుర్తించడం, సరైన మిశ్రమాన్ని సృష్టించడం చాలా ముఖ్యం. అని అభిప్రాయం వ్యక్తం చేశాడు.

## స్క్వాష్ ఛాంపియన్స్‌లో శౌర్యకు పతకం

**ఢిల్లీ:** ప్రపంచ జూనియర్ స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ కుర్రాడు శౌర్య బావా సంచలనం సృష్టించాడు. అమెరికాలోని హ్యూస్టన్ వేదికగా జరిగిన ఈ మెగా టోర్నీలో బాలుర సింగిల్స్ సెమీ ఫైనల్లోకి దూసుకెళ్లి కాంస్య పతకాన్ని ఖాయం చేసుకున్నాడు. 2014లో కుష్ కుమార్ తర్వాత ఈ టోర్నీలో భారత్‌కు పతకం రావడం ఇదే ప్రథమం. ఢిల్లీకి చెందిన 18 ఏళ్ల శౌర్య క్వార్టర్ ఫైనల్లో 2-11, 11-4, 10-12, 11-8, 12-10తో మలేసియాకు చెందిన లో వా సెర్న్‌పై గెలపొందాడు. 80 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో శౌర్య మూడు మ్యాచ్‌లో 5 పాయింట్లను కాపాడుకోవడం విశేషం. నిర్ణాయక ఐదో గేమ్‌లో శౌర్య 7-10తో ఓటమి అంచుల్లో నిలిచాడు. అయితే శౌర్య ఎక్కడా ఎటువంటి ఆందోళనలకు గురి కాకుండా నిబ్బరంగా సంయమనంతో ఆడి వరుసగా ఐదు పాయింట్లు గెలిచి గేమ్‌తో పాటు, మ్యాచ్‌ను కూడా సొంతం చేసుకున్నాడు. ఇక బాలికల సింగిల్స్ విభాగంలో జాతీయ ఛాంపియన్ అనాహత్ షింగ్ పోరాటం ముగిసింది. క్వార్టర్ ఫైనల్లో 16 ఏళ్ల అనాహత్ 8-11, 9-11, 11-5, 12-10, 11-13తో ఈజిప్ట్‌కు చెందిన నదీన్ ఎల్‌హామీ చేతిలో పోరాడి ఓడిపోయింది.

## విశ్వ క్రీడలకు భారత్ నుండి 117 మంది




**ఢిల్లీ:** పారిస్‌ఒలింపిక్స్-2024లో పాల్గొననున్న భారత క్రీడాకారుల సంఖ్య ఖరారైంది. దేశం నుండి 117 మంది అథ్లెట్లు ఈ విశ్వ క్రీడల్లో భాగం కానున్నారని భారత్ క్రీడాశాఖాధికారికంగా వెల్లడించింది. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో క్రీడాకారులతో పాటు 140 మంది సహాయక సిబ్బంది కూడా ప్యారిస్‌కు వెళ్లనున్నట్లు తెలిపింది. పారిస్ క్రీడల్లో పాల్గొననున్న భారత్ అథ్లెటిక్స్ బృందంలో 29 మంది ఉండగా, ఇందులో 11మంది మహిళలు, 18మంది పురుష క్రీడాకారులు ఉన్నారు. షూటింగ్‌టీమ్‌లో 21 మంది ఉండగా, హాకీ జట్టులో 19 మంది పేర్లు ఉన్నాయి. ఇక టేబుల్ టెన్నిస్ విభాగంలో 8 మంది, బాడ్మింటన్‌లో 7 గురు, రెజ్లింగ్, అర్చరీ, బాక్సింగ్ విభాగాల్లో ఒక్కో విభాగంలో 6 గురు చొప్పున, గోల్ఫ్ క్రీడాకారులు 4గురు, టెన్నిస్‌ప్లేయర్లు 3 గురు, సెయిలింగ్, స్విమ్మింగ్ నుండి ఒక్కో విభాగం నుండి 2 చొప్పున పారిస్ ఒలింపిక్స్ పోటీలో పాల్గొనే వారు ఉన్నారు. అదే విధంగా ఈక్వెస్ట్రియన్, జూడో, రోయింగ్, వెయిట్‌లిఫ్టింగ్ విభాగం నుండి ఒక్కొక్కరు భారత్ తరపున విశ్వ క్రీడల్లో పాల్గొనున్నారు. కాగా టోక్యోలో జరిగిన ఒలింపిక్స్-2020లో భారత్ నుండి వివిధ విభాగాల్లో 119 మంది క్రీడాకారులు ప్రాతినిధ్యం వహించారు. అత్యధికంగా 7 పతకాలతో తిరిగి వచ్చారు. ఇందులో జావెలిన్ త్రో స్టార్ నీరజ్ చోప్రా పసిడి పతకం అత్యంత గొప్ప జ్ఞాపకం కావడం విశేషం.

# శ్రీలంక టూర్‌కు ఖరారు కాని భారత్ టీమ్

## హార్థిక్ ప్లేస్‌లో ఛాన్స్ ఎవరికి?

## జాబితాలో ముగ్గురు మొనగాళ్లు



**ఢిల్లీ:** ఐసీసీ టీ20 వరల్డ్ కప్-2024 తర్వాత భారత్ జట్టు జింబాబ్వేలో టీ 20 అంతర్జాతీయ సిరీస్ ఆడింది. యువ ఆటగాళ్లు అద్భుతమైన ప్రదర్శన కారణంగా 41తో సిరీస్ కైవసం చేసుకున్నారు. అయితే ఇప్పుడు తదుపరి సవాల్ ఈ నెల 27 నుండి ప్రారంభం కానున్న శ్రీలంక పర్యటన నుండి రానుంది. ఈ పర్యటనలో 3టీ 20లు, 3 వన్డేలు ఆడాల్సి ఉంది. దీని కోసం భారత్ జట్టును ఇంకాప్రకటించలేదు. శ్రీలంకతో ఆడే టీమిండియాలో ఎవరిని ఎంపిక చేయాలనేదానిపై ఇంకా సందిగ్ధత నెలకొంది. ఇక ఆల్ రౌండర్ హార్థిక్ పాండ్యా టీ 20 సిరీస్‌కు అందుబాటులోకి వచ్చాడు. కానీ అతడు వన్డే మ్యాచ్‌లలో కనిపించడు. తాను వన్డే సిరీస్‌కు అందుబాటులో లేనని హార్థిక్ ఇప్పటికే ప్రకటించాడు. వ్యక్తిగత కారణాలతో తప్పుకుంటుననట్లు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డుకు సైతం తెలపడం, అందుకు అంగీకరించడం జరిగిపోయింది. అయితే ఇప్పుడు హార్థిక్ స్థానంలో ఎవరిని ఎంపిక చేయాలనే దానిపై సెలక్టర్లకు పెద్ద సవాలు అయింది. ఈ నేపథ్యంలో సెలక్టర్లు ప్రధానంగా ముగ్గురిపై దృష్టి సారించినట్లు సమాచారం. వీరిలో శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్, వెంకటేశ్ అయ్యర్ పేర్లు పరిశీలనలో ఉన్నాయి. 32 టీ 20 మ్యాచ్‌లు ఆడిన శివమ్ దూబే ఇప్పటి వరకూ కేవలం 1 వన్డే మ్యాచ్ మాత్రమే ఆడాడు. అదే అతని అరంగేట్రం. అతడు 2019 సంవత్సరంలో వెస్టిండీస్‌తో తన వన్డ కెరేర్‌ను ప్రారంభించాడు. కానీ ఆ తర్వాత జట్టు నుండి తొగించబడ్డాడు. అయితే శివమ్ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో వరుసగా రెండు సీజన్లలో అద్భుత ప్రదర్శన చేసిన తర్వాత భారత్ టీ 20 జట్టులోకి తిరిగి తీసుకున్నారు. టీ 20 ప్రపంచ కప్, జింబాబ్వే సిరీస్‌లను కూడా ఆడడంతో బౌలింగ్‌తో పాటు, లోయర్ ఆర్డర్‌లో భారీ హిట్‌లు కొట్టే సత్తా దూబేకి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో అవకాశం వస్తే వన్డేలోనూ ప్రతిభ చూపగలడని భావిస్తున్నారు. ఇక వాషింగ్టన్ సుందర్ ఇటీవల జింబాబ్వే పర్యటనలో అద్భుత ప్రదర్శన చేశాడు. సుందర్ వన్డే సిరీస్‌లో హార్థిక్ పాండ్యా స్థానంలో కూడా మంచి ఎంపిక కావచ్చనే దిశగా సెలక్టర్లు ఆలోచన చేస్తున్నారు. స్పిన్ బౌలింగ్‌తో పాటు, లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేసే సత్తా కూడా తనకు ఉందని సుందర్ చాలాసార్లు నిరూపించుకున్నాడు. సుందర్ టీమ్ ఇండియా తరపున మూడు ఫార్మాట్లలో ఆడాడే. కాబట్టి అతనికి పెద్ద జట్లపై కూడా ఆడిన అనుభవం ఉంది. ఈ ఆటగాడికి వన్డేలెకల 19 మ్యాచ్‌ల అనుభవం ఉంది. అందులో అతడు 18 వికెట్లు, 265 పరుగులు చేశాడు. ఇక వెంకటేశ్ అయ్యర్ విషయానికి వస్తే గత కొంత కాలంగా టీమిండియా తరపున ఆడిన అతడి ఆటతీరు సంతృప్తికరంగానే ఉంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ టోర్నీలోనూ తన సత్తా చాటాడు. అదే సమయంలో దేశవాళీ క్రికెట్‌లోనూ రాణిస్తున్నాడు. హార్థిక్‌లా మీడియం పేస్ బౌలింగ్ చేయగలిగిన సత్తా వెంకటేశ్‌కు ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో వెంకటేశ్ శ్రీలంకలో వన్డే సిరీస్‌కు ఆదర్శవంతమైన ఎంపికగా మారే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటి వరకూ టీమిండియా తరపున 2 వన్డేలు, 9 టీ 20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడాడు. మరి ఈ ముగ్గురిలో ఎవరితో హార్థిక్ పాండ్యా ప్లేస్‌ను భర్తీ చేస్తారనేది ఆసక్తికరంగా మారింది.




# రేపు మహిళల హై ఓల్టేజ్ మ్యాచ్

## భారత్, పాక్ మధ్య తొలి సమరం

### 19 నుండి 28 వరకూ టోర్నీ

### ఇందులో 8 దేశాలు, 15 మ్యాచ్‌లు

### శ్రీలంక వేదికగా టి 20 ఆసియా కప్

**ఢిల్లీ:** క్రికెట్ అభిమానులను అలరించేందుకు మరో టోర్నీ సిద్ధమైంది. మహిళల టీ 20 ఆసియా కప్-2024 ఈ నెల 19వ తేదీ నుండి ప్రారంభమై 28వ తేదీతో ముగియనుంది. క్రికెట్ అభిమానులంతా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న టీమిండియా- పాకిస్థాన్ మధ్య హై ఓల్టేజ్ మ్యాచ్‌తో ఈ టోర్నీ మొదలవుతోంది. ఇందు కోసం హర్మన్ ప్రీత్ కౌర్ కెప్టెన్సీలో టీమిండియా ఇప్పటికే శ్రీలంక బయలుదేరి వెళ్లింది. టీ 20 ఆసియా కప్‌కు శ్రీలంక ఆతిథ్యం ఇస్తోంది. కాగా గ్రూప్ దశ ఈ నెల 19 నుండి 24 వరకూ జరగనుంది. ఈ నెల 26న సెమీ ఫైనల్స్, 28న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఈ టోర్నీలో 8 దేశాలకు చెందిన మహిళా జట్లు పాల్గొంటుండగా, మొత్తం 15 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇందులో రెండు సెమీ ఫైనల్, ఓ ఫైనల్ కూడా ఉంది. 8 జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ ఎలో టీమిండియా, పాకిస్థాన్, యునైట్ అరబిక్ ఎమిరేట్స్, నేపాల్ ఉండగా, గ్రూప్ బిలో శ్రీలంక, బంగ్లాదేశ్, మలేషియా, థాయ్‌లాండ్‌లు ఉన్నాయి. గ్రూపులోని ఒక్కో జట్టు మిగిలిన జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడనుంది. ఈ గ్రూప్ స్టేజ్‌లో టీమిండియా ఈ నెల 19న పాకిస్థాన్‌తోను, 21న యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌తోను, 23న నేపాల్‌తోను ఆడనుంది. అనంతరం గ్రూప్‌లో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీ ఫైనల్‌లో తలపడనున్నాయి. టీమిండియా ఈ టోర్నీలోని అన్ని మ్యాచ్‌లు కూడా దంబుల్లా వేదికగానే జరుగనున్నాయి. మ్యాచ్‌లు అన్నీ భారత కాలమానం ప్రకారం రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతాయి. అయితే మహిళల క్రికెట్‌కు ఆదరణ పెంచే ఉద్దేశ్యంతో ప్రేక్షకులకు స్టేడియాల్లోకి ఫ్రీ ఎంట్రీ ఇస్తున్నట్లు శ్రీలంక క్రికెట్ బోర్డు ప్రకటించింది. దీంతో ఎలాంటి నగదు చెల్లించకుండానే అభిమానులు స్టేడియంలో కూర్చుని మ్యాచ్‌లను ప్రత్యక్షంగా చూసే అవశం ఉంటుంది. ఆసియా కప్‌కు భారత్ మహిళల జట్టులో హన్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), ఉమా ఛైత్రీ (వికెట్ కీపర్), పూజా వస్త్రాకర్, అరుంధతి రెడ్డి, రేనుకా సింగ్ ఠాకూర్, దయాళన్ హేమలత, ఆశా శోభన, రాధ యాదవ్, శ్రేయాంక పాటిల్, సజన సజీవన్ ఉన్నారు.

# వాణిజ్యం

# వృద్ధిరేటుపై ఎడిబి అంచనా..

**న్యూఢిల్లీ, జులై 17:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారత జిడిపి వృద్ధిరేటు అంచనాలను ఏసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు ఏడు శాతం వద్ద స్థిరంగా ఉంచింది. సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదువుతుందన్న అంచనాల మధ్య వ్యవసాయ రంగం పుంజుకుంటుందని తెలిపింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ వృద్ధి రేటు అంచనాలను 6.8శాతం నుంచి 7 శాతానికి పెంచిన విషయం విదితమే. గత నెల రిజర్వ్ బ్యాంకు సైతం 7 నుంచి 7.2శాతానికి సవరించింది. 2024 మార్చితో ముగిసిన త్రైమాసికంలో భారత ఆర్థిక వ్యవస్థలో 8.2శాతం వృద్ధి రేటు నమోదైంది. అంతకుముందు యేడాది ఇది 7శాతంగా ఉంది. 2023-24 నాలుగో త్రైమాసికంలో సేవారంగం గణనీయంగా వృద్ధి చెందినట్లు ఎడిబి తెలిపింది. ఈ యేడాది కూడా అది కొనసాగుతుందని అంచనా వేసింది. తయారీ, నిర్మాణ రంగాల కార్యకలాపాలు చురుగ్గా సాగుతున్నట్లు పేర్కొంది. 2023లో నెమ్మదించిన సాగు రంగం ఈ యేడాది సాధారణం కంటే అధిక వర్షపాతం నేపథ్యంలో పుంజుకుంటుందని తెలిపింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఇది దన్నుగా నిలుస్తుందని పేర్కొంది. ప్రభుత్వ రంగ సాయంతో పెట్టుబడులకు డిమాండ్ ఊపందుకుందని ఎడిబి తెలిపింది. బ్యాంకురుణాల మంజూరు వల్ల హౌసింగ్ రంగం పుంజుకొని ప్రైవేట్ పెట్టుబడులు కూడా మెరుగ్గా ఉన్నాయని వివరించింది. ఎగుమతుల్లో వృద్ధికి మాత్రం సేవల రంగమే దన్నుగా నిలు స్తోందని తెలిపింది. సరకుల ఎగుమతుల్లో తక్కువ వృద్ధి కనిపిస్తోందని తెలిపింది. కేంద్ర ప్రభుత్వ ఆర్థికస్థితి బలంగా ఉందని, ఇది వృద్ధికి మరింత ఊతమిస్తుందని వివరించింది. అయితే వాతావరణం, భూగోళికరాజకీయాల అంశాలనుంచి ముప్పుపొంచి ఉందని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిద్రవ్యోల్బణం 4.6శాతం వద్ద ఉంటుందని, వచ్చే యేడాది 4.5 శాతానికి తగ్గుతుందని తెలిపింది.




## ఐటిఆర్ ఫైలింగ్‌లో సమస్యలు..

**న్యూఢిల్లీ, జులై 17:** ఆదాయపు పన్ను రిటర్నులు సమర్పించడానికి జులై 31తో గడువు ముగియనుంది. ఇంకా మరికొన్ని రోజులే మిగిలి ఉన్నాయి. ఐటి వెబ్‌సైట్ ప్రకారం జులై 14 నాటికి 2.7 కోట్ల రిటర్నులు దాఖలయ్యాయి. క్రితం యేడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది 13శాతం అధికం. ఐటిఆర్ ఫైలింగ్‌లో ఇప్పటికీ అనేక మంది సాంకేతిక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇ-ఫైలింగ్ సైట్‌లోకి లాగిన ఇబ్బందులు, పాస్‌వర్డ్ రీసెట్ నుంచి ఐటిఆర్ ఫారాల్లో ముందే నింపి ఉన్న సమాచారంలో తప్పుల వరకు అనేక సమస్యలు ఉంటున్నాయి. ఇ-వెరిఫికేషన్‌లోనూ సమస్యలు ఎదురవుతున్నాయి. చార్టర్డ్ అకౌంటెంట్లు సహా ఆర్థిక రంగంలోని నిపుణులు ఈ విషయాన్ని ఆదాయపు పన్ను విభాగం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో కర్ణాటక చార్టెర్డ్ అకౌంటెంట్ల సమాఖ్య ఐటి ఫైలింగ్‌లో తలెత్తుతున్న కొన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. ఇన్‌కమ్ టాక్స్ పోర్టల్‌లోకి లాగిన్ అవ్వడంలో సమస్య, కీలక ఫారాలను డౌన్‌లోడ్ చేసుకోలేకపోవడం, పోర్టల్‌లోని సమాచారం, ఫారం 26ఎఎస్/ఎఐఎస్‌లోని వివరాల మధ్య వ్యత్యాసం, ఎఐఎస్, టిఐఎస్




రెస్పాన్స్‌లను సమర్పించేటప్పుడు ఆలస్యం లేదా ఫెయిల్యూర్, పాస్‌వర్డ్ రీసెట్టింగ్‌లో ఇబ్బందులు, పన్ను చెల్లింపు చలాన్ జనరేషన్‌లో సమస్య, ఫైలింగ్ సమర్పించే సమయంలో ఎర్రర్ మెసేజ్‌లు, దాఖలు చేసిన పన్ను రిటర్నులను ఇ-వెరిఫై చేయడంలో ఇబ్బందులు బహుళ ఒటిపిల జనరేషన్, ఐటిఆర్ రిసీట్ డౌన్‌లోడ్‌లో సమస్యలు వంటి ఇబ్బందులు ఉన్నాయి.

## టారిఫ్‌ల పెంపుతో పెరిగిన సగటు ఆదాయం

**ముంబై, జులై 17:** టారిఫ్‌ల పెంపు టెలికం కంపెనీలకు మరింత ఆదాయాన్ని తెచ్చిపెట్టనుంది. ప్రతి యూజర్ నుంచి వచ్చే సగటు ఆదాయం (ఎఆర్‌పియు) 2025-26లో దశాబ్ద గరిష్ట స్థాయి రూ.225-230కి చేరుకుంటుందని రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ అంచనా వేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఎఆర్‌పియు రూ.182తో పోలిస్తే 25శాతం వృద్ధి చెందుతుందని తెలిపింది. అధిక లాభాలు, తక్కువ మూలధన వ్యయాలతో టెలికం కంపెనీల పరపతి కూడా మెరుగుపడుతుందని పేర్కొంది. రిలయన్స్ జియో, భారతీఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా టెలికం ఛార్జీలను 20 శాతం మేర పెంచడం తెలిసిందే. ఈ రేట్లు ఈ నెల 3 నుంచి అమల్లోకి వచ్చిన విషయం విదితమే. అయితే తదుపరి రీఛార్జ్‌ల నుంచే పెంచిన ఛార్జీలు చెల్లించాల్సి వస్తుంది కనుక, దీని అసలు ప్రతిఫలం వచ్చే ఆర్థిక సంవత్సరంలోనే కనిపిస్తుందని వివరించింది. 5జి సేవలతో డేటా వినియోగం పెరుగుతుందని, ఇది కూడా ఎఆర్‌పియు



పెరిగేందుకు మద్దతుగా నిలుస్తుందని క్రిసిల్ రేటింగ్స్ చీఫ్ రేటింగ్ ఆఫీసర్ మనీష్ గుప్తా తెలిపారు. విడియో స్ట్రీమింగ్ సేవల కోసం కస్టమర్లు అధిక డేటా ప్లాన్లకు మారుతున్నట్లు క్రిసిల్ తన నివేదికలో తెలిపింది. తాజా ఛార్జీల పెంపుతో టెలికం పరిశ్రమ రిటర్న్ ఆన్ కేపిటల్ ఎంప్లాయిడ్ 2023-24లో ఉన్న 7.5 శాతం నుంచి 2025-26లో 11 శాతానికి పెరుగుతుందని క్రిసిల్ అంచనా వేసింది. ఆదాయంలో మూలధన వ్యయాల శాతం 2023-24లో 28శాతంగా ఉంటే, 2025-26లో 19శాతానికి దిగొస్తుందని తెలిపింది. చాలా వరకు టెలికం సంస్థలు 5జి సేవలను అమల్లోకి తెచ్చాయని, అలాగే స్పెక్ట్రమ్‌పై అధిక వ్యయాలు 2022-23లోనే చేసినట్లు గుర్తుచేసింది. దీంతో కంపెనీల రుణ భాగం 6.4లక్షల కోట్ల నుంచి రూ.5.6 లక్షల కోట్లకు దిగొస్తుందని వివరించింది. కంపెనీలు మరో విడత రేట్లను పెంచితే, తమ తాజా అంచనాలకు ఇంకా మెరుగుపడతాయని తెలిపింది.

## బంగారం, వెండి ధరల పరుగు

**ముంబై, జులై 17:** దేశంలో పసిడి, వెండి ధరలు ఆకాశమే హద్దుగా పెరిగిపోతున్నాయి. దేశవ్యాప్తంగా బంగారం ధరలు బుధవారం భారీగా పెరిగాయి. మేలిమి బంగారం 10 గ్రాముల ధర రూ.75వేల మార్కుకు చేరింది. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ సహా తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో 24 క్యారెట్ల మేలిమి బంగారం తులం ధర ఏకంగా రూ.900 పెరిగింది. దీంతో రూ.75వేలకు చేరింది. అలాగే 22 క్యారెట్ల ఆర్నమెంట్ బంగారం ధర రూ.980 పెరిగి రూ.68,750 వద్దకు చేరింది. బెంగళూరు, ముంబైలలోనూ ఇలాగే బంగారం ధరలు పెరిగాయి. దేశ రాధాని ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారం 10గ్రాముల ధర రూ.900 పెరిగి రూ.68,900 వద్దకు చేరగా, 24క్యారెట్ల బంగారంధర రూ.980 పెరిగి రూ.75,150 వద్దకు చేరింది. ఇక చెన్నైలో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.900 పెరిగి రూ.69,200 లకు, 24 క్యారెట్ల బంగారం ధర రూ.980 పెరిగి రూ.75,490 లకు చేరింది. దేశవ్యాప్తంగా వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. హైదరాబాద్‌లో వెండి కేజీకి రూ.1000చొప్పున పెరిగింది. దీంతో ప్రస్తుతం ఇక్కడ కేజీ వెండి ధర రూ.1,00,500 వద్దకు చేరింది.



## బడ్జెట్లో కస్టమ్స్ డ్యూటీని హేతుబద్ధం చేయాలి: ఐసిసి

**ముంబై, జులై 17:** మరికొద్ది రోజుల్లో కేంద్ర బడ్జెట్ 2024ను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో పరిశ్రమ వర్గాల నుంచి పలు ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసిసి) కొన్ని కీలక అంశాల గురించి ప్రభుత్వానికి సూచనలు అందిం చింది. దేశీయ తయారీని పెంచే ప్రయత్నంలో భాగంగా స్టీల్,సోలార్ బ్యాటరీ, అల్యూమినియం, లిథియం సెల్‌లతో సహా వివిధ రంగాలలో కస్టమ్స్ డ్యూటీలను హేతు బద్ధం చేయాలని కోరింది. భారత్‌ను గ్లోబల్ హబ్‌గా మార్చడానికి చాలా అవకాశాలు ఉన్నాయి. వీటిని ప్రభుత్వం ఉపయోగించుకోవాలి. ముడి పదార్థాలపై విధించే సుం కాలు దేశీయ తయారీదారులపై ప్రత్యేకించి దిగువ సంస్థలపై ప్రభావం చూపుతున్నాయని, పరిశ్రమల వృద్ధికి రక్షణ చర్యలు అవసరమని ఐసిసి ప్రెసిడెంట్ అమేయ ప్రభు అన్నారు. మిక్స్‌డ్ పెట్రోలియం గ్యాస్‌పై సుంకాన్ని 5శాతం నుంచి 2.5 శాతానికి తగ్గించడం ద్వారా ఇన్‌వర్టెడ్ డ్యూటీ స్ట్రక్చర్‌ను సరిదిద్దాలని ఆయన కోరారు. పాలీ వినైల్ క్లోరైడ్, పాలిథిలిన్ టెరెఫ్తాలేట్, పాలీ ప్రొఫైలిన్, పాలిస్టర్లపై సుంకాన్ని 10 శాతానికి పెంచాల్సిన అవసరం ఉంది. ఇది దిగుమతిపై ఆధారపడడాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. దీంతో దేశీయంగా ఉత్పత్తి పెరిగి, పెట్రోకెమికల్ తయారీ విభాగంలో భారత దేశాన్ని స్వయం సమృద్ధి వైపు నడిపిస్తుందని అమేయ ప్రభు చెప్పారు. పన్నుల విషయంలో ఆదాయపు పన్ను చట్టం 1961ని పూర్తిగా సమీక్షించడానికి,



నిబంధనలను సరళీకృతం చేయడానికి ఒక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ఐసిసి ఛాంబర్ సూచించింది. అలాగే డివిడెండ్లపై పన్ను విధించవద్దని ప్రభుత్వానికి ఐసిసి సిఫార్సు చేసింది.

## ఫిన్‌టెక్ కంపెనీలకు ఆర్‌బిఐ ఆదేశాలు

**న్యూఢిల్లీ, జులై 17:** ఫిన్‌టెక్ స్టార్టప్‌లు కస్టమర్ వెరిఫికేషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆదేశించింది. ఇటీవల కెవైసి నిబంధనలకు సంబంధించి ఆర్‌బిఐ అధికారులు ఫిన్‌టెక్ కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. చర్చల అనంతరం ఆర్‌బిఐ గతంలో వెల్లడించిన నిబంధనల్లో ఎలాంటి మార్పులు లేవని స్పష్టం చేశారు. ఆఫ్‌లైన్ ఆధార్ ధ్రువీకరణ, సెంట్రైజ్డ్ కెవైసి, డిజిలాకర్ వంటి అన్ని డాక్యుమెంట్ సేకరణ ప్రక్రియలతో పాటు ఫిన్‌టెక్ కంపెనీలు డిజిటల్ కస్టమర్ ఆన్‌బోర్డింగ్‌లో భాగంగా విడియో కెవైసిని పాటించాలని ఆర్‌బిఐ తెలిపింది. గతంలో విడియో కెవైసి తప్పనిసరనే నిబంధనేదీ లేదు. కానీ ఇటీవల ఆర్‌బిఐ ఫిన్‌టెక్ కంపెనీల కస్టమర్ కెవైసి విధానంలో మార్పులు తీసుకొచ్చింది. అందులో భాగంగా కస్టమర్ ఆన్‌బోర్డింగ్‌లో తప్పకుండా విడియో కెవైసి నమోదు చేయాల్సి ఉంటుంది. అయితే దీన్ని సడలించాలని కంపెనీ ప్రతినిధులు ఆర్‌బిఐతో చర్చలు జరిపారు. కానీ నిబంధనల్లో ఎలాంటి మార్పులు లేవని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. కచ్చితంగా అన్ని ఫిన్‌టెక్ కంపెనీలు, స్టార్టప్‌లు నిబంధనలు పాటించాల్సిందేనని ఆదేశాలు జారీ చేసింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14